fmpb


# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15
Issue 7
జూలై 2025

*ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తి కొని నన్ను వెంబడింపవలెను. మత్తయి 16:24*

# త్యాగం

## మన త్యాగపూరిత జీవితంలో మరింతగా






# ప్రథమ పంక్తి



## నేను ఇనుము కోసం బంగారమిచ్చాను

## 1813

రష్యాని పరిపాలించిన ఫ్రెడ్రిక్ విలియం-3 గారి రాజ్య పరిపాలన కాలంలో జరిగిన యుద్ధాల కారణంగా రాజ్యం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. తన దేశానికి సహాయ సహకారాలు అందించడం కోసం ఆయన, తన రాజ్య మహిళల ను తమ వద్దనున్న బంగారం, వెండి నగలను సమర్పించమని కోరాడు. అందుకు ప్రతిగా ఆయన, నేను ఇనుము కోసం బంగారాన్ని ఇచ్చాను అనే మాటలు కలిగిన ఇత్తడి లేక ఇనప ఆభరణాలను ఇస్తానన్నాడు. రాజ్యం కోసం, మరిముఖ్యంగా రాజు గారి చేతుల మీదుగా పొందే ఆ ఇనుప ఆభరణాల కోసం ప్రజల నుండి అనూహ్య గొప్ప స్పందన వచ్చింది. ఆ తర్వాత కాలంలో జర్మనీ సామ్రాజ్యంలో యుద్ధ సమయాల్లో ధైర్య సాహసాలు చూపిన వారికి “ఆర్డర్ ఆఫ్ ఐరన్ క్రాస్” ను ఇచ్చి గౌరవించేవారు. మన ఎఫ్ఎంపిబికి చెందిన ప్రధాన సూత్రం త్యాగం (మన వ్యక్తిగత జీవితాల కంటే దేవుడినే ముందు ఉంచుకోవడం, దేవుని రాజ్య విస్తరణ కొరకు భారతదేశంలోని ఏ ప్రాంతానికైనా వెళ్లడానికి సిద్ధపడటం. మత్తయి 16:24). మన సంస్థకు ఉన్న త్యాగమనే ఈ పునాది రాయి కారణంగానే మనం ఇంతవరకు ఎదుగుతూ వచ్చాం. వివిధ ధార్మిక - ఆధ్యాత్మిక సంస్థలలోని వ్యక్తులు ఆయా పరిస్థితుల నేపథ్యంలో - ధనాన్ని, విద్యను లేక జీవన శైలిని త్యాగంగా సమర్పించడాన్ని మనం సర్వసాధారణంగా చూస్తూ ఉంటాం. లౌకిక విషయాల కంటే ఆధ్యాత్మిక విష-యాలకు ప్రాముఖ్యతను ఇస్తూ, ఆ ఉన్నతమైన పిలుపుపట్ల నిబద్ధత కలిగి ఉండటాన్నికైన ఈ త్యాగం ప్రాముఖ్యతను సంతరించుకుంది. త్యాగం, ఎఫ్ఎంపిబికి కొత్తేమీ కాదు. మన మొట్టమొదటి మిషనరీ శ్రీమతి పద్మ హిల్టన్ గారు మిషనరీల అవసరాలను తీర్చడం కోసం తన అమూల్యమైన వివాహ బంగారు గొలుసును త్యాగపూరితంగా సమర్పించారు. అలాగే, ప్రార్థనా బృంద సభ్యులెందరో తమ సమయాన్ని, తలాంతులను, ధన, వస్తు నిధులను ఇస్తూ ఆత్మ నడిపింపుతో ఈ త్యాగాన్ని కొనసాగించారు. నేటి దినాన, జార్ఖండ్ రాష్ట్ర, అమర్‌పాడలోని జోబు సంఘానికి చెందిన ధోనిరాం అనే విశ్వాసి సైతం అందుకు మాదిరిగా నిలిచాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతో కాలంగా ప్రార్ధన చేసిన అతను, పోలీసు విభాగంలో ఉద్యోగం పొందాడు. దేవునితో నిబంధన చేసుకున్న ప్రకారంగా తన మొట్టమొదటి జీతంతో తన ప్రాంత ప్రజలకు సువార్త పరిచర్య చేస్తున్న సువార్తికునికి ఒక మోటారు బైకును ఇచ్చి, తన ప్రాంత ప్రజలకు సువార్త పరిచర్య మరింత విస్తారంగా జరగాలని కాక్షించాడు.

సిలువ కోసం, ఎంతోమంది తమ విద్యను, ఉద్యోగాన్ని, కుటుంబాన్ని, ఇంటిని, చివరికి తమ జీవితాన్ని సైతం త్యాగం చేశారు. అయితే క్రీస్తు కొరకు ఎంతో చేసిన ఎమి కార్మైకెల్- “సిలువ పై జరిగిన త్యాగాన్ని చూసినప్పుడు, నేను చేసిందేమీ త్యాగమనిపించుకోదు” అని అన్నారు. ఏవిధంగానైతే రష్యా మహిళలు తమ రాజు ఇచ్చే ఇనప బహుమానం పొందడం కోసం తమ విలువైన బంగారు ఆభరణాలను సమర్పించారో, యేసుక్రీస్తు సిలువ త్యాగం ద్వారా, యేసుక్రీస్తు పిల్లలమని పిలిపించుకోవడం కోసం ఆయన నుండి పాపక్షమాపణ, రక్షణ, నిత్యజీవమును పొందడం కోసం మనం ఇచ్చేది ఏదీ కనీస పరిగణలోకి కూడా రాదు అని మనం తెలుసుకోవాలి. “క్రీస్తు కొరకు సమస్తాన్నీ సమర్పించుకున్న వాళ్ళెవ్వరూ దరి ద్రులుగా మిగిలిపోరు, ఆయన కొరకు శ్రమల పాలైన వారెవ్వరూ ఎన్నడూ నష్టపోరు” అనే డాక్టర్ ఎమిల్ జెబసింగ్ గారి కీర్తనని మనం ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలి. పౌలు సైతం –“నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానం నిమిత్తం – క్రీస్తును సంపాదించుకోవడం కోసం – సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. నా మట్టుకైతే బ్రతుకుట, నాకు ఉన్నదంతా క్రీస్తు కొరకు, సువార్త కొరకే” అని అన్నాడు.

**– మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

నీవు నీ తలిదండ్రులను
నీ జన్మభూమిని విడిచి.
యింతకుముందు నీవు
ఎరుగని జనము నొద్దకు
వచ్చితివి. రూతు 2:11

నేటి నీ త్యాగం. నీవు చేసిన
అతి గొప్ప మదుపు అని
తరువాత రుజువుగా
తెలుసుకుంటావు.
– గోర్డన్ బి హిన్క్లే

మీరు ఖైదులో
ఉన్నవారిని కరుణించి.
మీకు మరి శ్రేష్ఠమైనదియు
స్థిరమైనదియునైన
స్వాస్థ్యమున్నదని యెరిగి.
మీ ఆస్తి కోలుపోవుటకు
సంతోషముగా ఒప్పుకొంటిరి.
హెబ్రీ 10:34

నీకు సమర్పించుకోవడానికై
నా వద్ద రక్తం. పరిశ్రమ.
కన్నీళ్లు. చెమట తప్ప
మరింకేమీ లేవు.
– విన్స్టన్ చర్చిల్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సావార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



## కొండ నుండి కోట్ల మంది యొద్దకు - విస్తరించుటకైన పిలుపు

*కన్నీళ్లు విడుచుచు విత్తు వారు సంతోషగానముతో పంట కోసెదరు (కీర్తన 126:5)*

### భక్తిదాయక పరిచయం: బలిపీఠం, సకల వంశావళుల ప్రవేశ ద్వారమార్గం

సంఘ జీవితంలో దేవుడు తన ప్రజలను ఒక క్షణం ఆగి, తమని తాము పరిచర్యలో సరిచేసుకుంటూ, సమీక్షించుకుంటూ, సరైన మార్గంలో వెళ్లేందుకు సరిదిద్దుకోమని సంజ్ఞలు చేస్తున్న క్షణాలివి. జులై నెల, అటువంటి దైవిక ఆహ్వానాన్ని అందిస్తుంది. ఇది అర్థ సంవత్సర స్వపరీక్షా కాలాని కంటే మిన్నగా - సంఘం తన పునరంకిత నిబద్ధతతో ఆధ్యాత్మిక ద్వారాలను దేవుని హృదయ స్పందన వైపుకు తెరవాలి. ఆ స్పందన మిషన్‌యే. ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకూ దేవునిది ఎల్లప్పుడూ మిషన్ భరిత గాథయే అయ్యున్నది. ఏదేను వనం ప్రారంభమైనప్పటికీ, సకల దేశాలూ ఆయన నిరంతర లక్ష్యమై ఉన్నవి. దేవుడు, అబ్రహాంను పిలిచినప్పుడు "నీ ద్వారా సకల వంశావళులు ఆశీర్వదించబడతాయి" (ఆది 12:3) అని అన్నారు. యేసు, పునరుత్థాన శరీర మహిమతో తన శిష్యుల యెదుట నిలబడినప్పుడు, ఆయన వారికి, "మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" (మత్తయి 28:19) అనే చాలా స్పష్టమైన ఆజ్ఞ ఇచ్చారు. ఎల్లప్పుడూ, విధేయతా బలిపీఠమే కోతకు ద్వారమై ఉంటుంది.

మిషన్ పరిచర్యలు కొంతమందికే ప్రత్యేకపరచబడినవి కావు - అది విశ్వసులందరి బాధ్యత. దేవుడు, అర్హులను పిలవడు. ఆయన, తాను పిలిచిన వారిని అర్హులుగా చేస్తాడు. మన విశ్వాససారం, కేవలం నమ్ముటకు మాత్రమే కాదు, అది - వెళ్లడం, పంపడం, ప్రార్థించడం మరియు ఇవ్వడాలకు కూడా సంబంధించినది. దేవుడిచ్చిన గొప్ప ఆజ్ఞలో ప్రతీ విశ్వాసికీ ఒక పాత్ర ఉంది.

కాబట్టి జూలై నెల కేవలం పరిశీలించుకునే నెల మాత్రమే కాదు, అది విధేయతా నెల కూడా. దేవుని విమోచనా కార్యంలో మనల్ని మనం తిరిగి ప్రేరేపించుకునే పవిత్ర అవకాశ నెల. మనం - ప్రార్థనా గదులలోనో, నాయకత్వ బల్లలు లేక లివింగ్ రూమ్‌లలోనో ఎక్కడ ఉన్నప్పటికీ, దేవుడు మనల్ని "కన్నులెత్తి కోతను చూడమని పిలస్తున్నారు" (యోహాను 4:35) . ఆయన మన సానుకూల సమయాన్ని అడగడం లేదు, ఆయన మనలోని పరిశుద్ధ సమర్పణను కోరుతున్నారు.

మన ముందు నడిచిన వారి జ్ఞాపకాలు, మన ముందు ఉన్న మిషన్ అనే కూడలిలో మనం నిలబడి ఉన్నాం. మన జ్ఞాపక చిహ్న పెరియామలై కొండ మరియు దర్శన సంబంధిత త్రినగర సదస్సు రెండూ, రెండు వేరువేరు విభిన్న అంశాలు కావు. అవి, మనం ముందుకు వెళ్తూ, మన శక్తి సామర్థ్యాల పరిధులను దాటి సువార్తతో ముందు కొనసాగడానికైన దైవిక సరళరేఖలు.

కాబట్టి మనం, ఈ నెలలో మన హృదయాలను దేవుని బలిపీఠం ముందు పెట్టి, దాన్ని నవీనీకరించుకుందాం. ఈ జూలై నెల, కేవలం 31 రోజులకు మాత్రమే కాక- క్రీస్తు నామం ఏమాత్రం తెలియని వారికి ఆయనను తెలియజేయడానికైన జీవితకాల తీర్మాన నెలయై ఉండాలి.

## పెరియామలై దినోత్సవం: మన ఘన వారసత్వాన్ని గౌరవించుకుంటూ, మన ప్రయాణాన్ని కొనసాగిద్దాం.

జూన్ 9వ తారీఖున పెరియామలై దినోత్సవంగా మనం జరుపుకుంటూ ఉన్నాం. ఈ పవిత్ర నేలపైనే, విశ్వాసం అగ్నిల మేలు కలయిక జరిగింది. ఇక్కడే మన పూర్వ మిషనరీలు తమ జీవితాలను పాణార్పణంగా పోశారు, వారి త్యాగం వృథా అవ్వలేదు. వారి అడుగుజాడలు స్థిరమైన పునాదులవ్వగా, వాటిపైనే నేడు మన మిషన్ బలంగా నిలబడియుంది.

ఈ సంవత్సర పెరియామలై వేడుకలు కేవలం ఒక జ్ఞాపకంగా కాక- పునరంకితానికి వేదిక అయ్యాయి. అరణ్యాల్లో పరిశ్రమిస్తూ, రాత్రి వేళల్లో కన్నీరు కారుస్తూ, తుఫాను సమయంలో ప్రార్థించిన వారి నిబద్ధతా దీపాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం మనం పునరంకితులం అయ్యాం. ఆ పెద్దల విశ్వాసాన్ని ప్రతిబింబించడం కోసం- ముందు తరం వారు మనల్ని ఏవిధంగా గుర్తుంచుకుంటారు? అనే సవాలుభరిత ప్రశ్న మనకు ఎదురవుతూ ఉంది.

విశ్వాసం- పైకెక్కిస్తుందని, ప్రార్థిస్తుందని, రక్తం కారుస్తుందని ఎన్నడూ వెను తిరుగుదని పెరియామలై మనకు జ్ఞాపకం చేస్తూ ఉంది. మన పెద్దల కన్నీరు, భవిష్యత్ విత్తనాలకు నీరగును గాక!

## క్రొత్త తరుణానికి క్రొత్త తరం

ఈ సరికొత్త తరుణంలో 32 మంది క్రొత్త మిషనరీలను ఎంపిక చేయడాన్ని బట్టి సంతోషిస్తూ, కోత యజమానియైన దేవునికి ఘన కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఈ యవ్వన జీవితాలు కేవలం గణాంకాలు కావు. అవి -గాథలు కాబోతున్నాయి, దేవునిచేత పిలవబడ్డాయి, కృపతో సన్నద్ధం చేబడ్డాయి, సంఘాల ద్వారా పంపబడ్డాయి.

వీరిలోని ప్రతి ఒక్కరూ- మన ప్రార్థనలకు సమాధాన సాక్ష్యాలు, ఆత్మీయ మేలుకొలుపుకు చిహ్నాలు, మిషన్ నిరంతరం కొనసాగుతున్నది అనుటకు సజీవ సాక్ష్యాలు. వీరందరి కోసం ప్రార్థించమని మిమ్మల్ని బ్రతిమాలికొనుచున్నాము. వారి సిద్ధపాటు కేవలం పాఠ్యాంశ సహితమైనది కాక- ఆత్మీయ యుద్ధం, భావావేశాల సందిగ్ధత, తెలియపరచబడని దానికి లోబడుటలతో ముడిపడి ఉంది.

ఎఫ్ఎంపిబి కుటుంబంగా మనమందరం వారి వెనుక నిలబడదాం - కేవలం పంపడం మాత్రమే కాక, వారితో కలిసి నడుద్దాం.

## త్రి-నగర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం- ఐఎంఏ ప్రాంగణం, సికింద్రాబాద్

సికింద్రాబాద్‌లోని ఐఎంఏ ప్రాంగణంలో నిర్వహించబడిన త్రి-నగర కుటుంబ ఆత్మీయ సమ్మేళనం, దేవుని కృపా దర్శనాలకు సరికొత్త ఆశా వీచికలూదింది. ఈ ప్రాదేశిక క్షేత్రం నలుమూలల నుండి విచ్చేసిన ఆహుతులు- చేరి వచ్చి, ప్రార్థించి, ఏక స్వరంతో ప్రణాళీకరించారు: ఈ ప్రదేశంలోని ప్రతీ ప్రాంతం, ప్రతీ భాషలోనూ, ప్రతీ ఒక్కరి జీవితంలోనూ సువార్త ఉప్పొంగాలన్నదే వారి ప్రణాళిక.

2027 వ సంవత్సరం కొరకు ప్రార్థనా బృందాలు ప్రారంభించాలని, మిషనరీలను లేపాలని, ఆత్మీయంగా కృంగిపోయిన వారిని లేవనెత్తి నాయకులుగా తీర్చిదిద్ది ఆత్మతో ప్రజ్వలింప చేయాలన్న వారిరందరి సామూహిక దర్శనాన్ని బట్టి మేమెంతగానో హర్షిస్తున్నాం. చిరు అంతియోకల వలె, వారి ఇళ్లు తయారవ్వాలని, తద్వారా అవి ప్రార్థనలు, మిషన్‌లతో పొంగి ప్రవహించాలనే సరికొత్త ఉద్దేశ్య లక్ష్యాలతో ఆ కుటుంబాలు వెనుతిరిగాయి.

## స్మృత్యంజలి: సహో. ప్యాట్రిక్ జాషువా గారి 5వ వర్ధంతి (17 జూన్)

మన మాజీ ప్రధాన కార్యదర్శి , వెనుతిరుగని ధైర్యంతో, దైవిక జ్ఞానంతో, అవిశ్రాంతికర ఉత్సాహంతో మన మిషన్‌కు రూపురేఖలందించిన మన ప్రియతమ సహో. జాషువా గారి 5వ సాంవత్సరీకాన్ని జూన్ 17వ తారీఖున కలిగి ఉన్నాం. ఆయన్ను ఒక నాయకునిగా మాత్రమే కాక సువార్తను చేరని ప్రాంతాలకు సువార్తను అందించేందుకై క్రీస్తును అనుసరిస్తూ, సిలువను మోసుకుంటూ వెళ్లాలని, వేలాది మందికి ప్రేరణనిచ్చిన ఆత్మీయ తండ్రిగానూ జ్ఞాపకం చేసుకున్నాం.

దేవుని పిలుపుకు త్యాగభరిత విధేయత చూపించిన ఆయన జీవితం, వారసత్వ సంపదయై సజీవసాక్ష్యంగా నిల

ఎస్తూ, రానున్న తరాల వారికి ఇంకా మిగిలి ఉన్న కార్యాల ను చేపట్టాలనే హృదయవాంఛను రగిలిస్తూ ఉంది. ఆయన జ్ఞాపకాలతో ఆయన్ను గౌరవిస్తూ ఆగిన ఈ క్షణంలో, ఆయన వదిలి వెళ్ళిన ఆ దండాన్ని చేబూని మన కొరకు సిద్ధపరిచిన పరుగు పందెంలో ఓపికతో పరిగెడదాం. "అందరూ వినే వరకూ పరిశ్రమించండి" అనే ఆయన స్వరం ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉంది.

ఆయన జ్ఞాపకాల నీడలా జీవించక, మిషన్‌కైన దీపంగా నిబద్ధత కలిగి జీవిద్దాం.

## జూలై: మిషన్ మొబిలైజేషన్ల నెల

ఈ నెలలో ఉద్దేశపూర్వకంగా మిషన్ మొబిలైజేషన్‌లపై దృష్టి సారిద్దాం. జూలై నిష్క్రియాపూర్వక నెల కాదు, అది ప్రవచనపూర్వక నెల. అది మనకిస్తున్న పిలుపు

- ప్రతి మిషనరీ కొరకు పేరుపేరునా ప్రార్థించాలి.
- మీ ఇంటిలోనో చర్చిలోనో లేక మీ ప్రాంతంలోనో
- ఒక క్రొత్త చిరు ప్రార్థనా బృందాన్ని ఏర్పాటుచేందుకు కృషి చేయాలి.
- త్యాగభరిత సహాయం -ఒక మిషనరీ కుటుంబానికి దాతృత్వం వహించేందుకు సిద్ధపడాలి.
- సంపూర్ణకాల మిషన్ పరిచర్యకు వెళ్లేందుకై ముందుతరం వారిని ఆహ్వానించి, ప్రేరేపించాలి.
- ఇంకా పూర్తి చేయని క్రియల గురించి మీ సంఘాలలో తెలియజేయండి, బోధించండి.

దేవుని మిషన్‌కు ప్రేక్షకులుగా కాక, సహశ్రామికులు అవ్వడానికి ప్రయత్నించండి. "నేనున్నాను, నన్ను పంపు "అని యెషయా బదిలిచ్చాడు కదా! మనం, ఆ పిలుపుని ప్రతిధ్వనించే వారం మాత్రమే కాక, ఆ ప్రకారం నడిచే వారిగా కూడా ఉందాం.

## పరిశుద్ధ జ్ఞాపకం నుండి మిషన్ ఉద్యమం వరకు

దేవుడు మన మధ్య చలిస్తున్న దాన్నిబట్టి మేమెంతగానో కదిలిపోతున్నాం. పెరియామలైలో మన పెద్దలు కార్చిన కన్నీరు వృధాగా ఎండిపోలేదు, వారు చేసిన ప్రార్థనలు గాలిలో సుధీర ప్రాంతాలకు విస్తరించి, కోతను వెనక్కు తీసుకువచ్చాయి. కొత్తగా చేరిన 32 మంది మిషనరీలు, మన పరిచర్యలో కేవలం "చేరడం లేదు" - వారు క్రీస్తు యేసు యొక్క సజీవ పత్రికలై యున్నారు, వారు సిరాతో కాక సజీవ దేవుని ఆత్మ ద్వారా లిఖించబడిన పత్రికలై ఉన్నారు (2 కొరింథీ 3:3).

త్రినగరాల సదస్సు, కేవలం కుటుంబాలకు ఆతిథ్యమివ్వలేదు. అది దర్శన గ్రహీతలు, ప్రార్థనా యోధులకు మిషన్ ఉత్ప్రేరకులకు జన్మనిచ్చింది. ఇక ఇప్పుడు, జూలై నెల సామూహిక మలుపుకు కేంద్ర బిందువు కాబోతోంది. మనం మనుకున్న సౌఖ్యాలతో సుఖంగా ఉందామా లేక గొప్ప ఆజ్ఞను చేబూని బయటకు అడుగు పెడదామా?

మన హృదయాల్లో ఉన్న పరిశుద్ధ జ్ఞాపకాన్ని మిషన్‌గా మార్చుకుందాం. మన కృతజ్ఞత- మనల్ని బయటకు పంపేదిగా చేసుకుందాం, మన ప్రార్థనలు మనల్ని చైతన్యపరచేవిగా చేసుకుందాం, సువార్తకై మనం ఇచ్చేవి మదుపులుగా మార్చుకుందాం.

సంఘాలు- నిష్క్రియాపూర్వక ప్రేక్షకులుగా కాక, ఉత్తేజిత సహభాగస్తులుగా మారవలసిన సమయమిదే. కుటుంబాలు ప్రార్థనా బృందాలవ్వాలి, యువ్వనస్తులు మిషనరీలుగా నిలబడాలి, నాయకులు దర్శన నిర్దేశకులు కాక ఆ ప్రకారం జీవించాలి. మనందరం కలిసికట్టుగా: "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి... రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది" (రోమా1:16:) అని నినదిద్దాం.

*పెరియామలై కొండ: "మరలా వెళ్ళు"*
*అని ఎలుగెత్తి ప్రతిధ్వనిస్తోంది*
*జులై బలిపీఠం: "సరికొత్తగా లోబడు"*
*అనే సంజ్ఞ చేస్తూ ఉంది*
*ప్రభు యేసుని స్వరం: "నేనెవరిని పంపుదును"?*
*అని అంటూ ఉంది*
*నేడు, ఎల్లప్పుడూ మనమందరం: '*
*'ఇదిగో ప్రభువా, నన్ను పంపు" అని బదిలిద్దాం*

ప్రభు సేవలో మీ



**రెవ. విజయ ప్రసన్న ఐజక్**
ప్రధాన కార్యదర్శి



# వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?

**యోహాను 21:15**

ఈ శీర్షికను మనం అర్థం చేసుకోవాలంటే మనం యోహాను 21వఅధ్యాయం మొత్తాన్ని తప్పక చదవవలసి ఉంటుంది. పై ప్రశ్నను మన ప్రభువైన యేసు అడిగారు. ఈ ప్రశ్నకు ప్రభావవంతంగా బదులివ్వకపోయినట్లయితే, మనం ఎవ్వరికీ ఏమీ బోధించలేము, ఏమీ వ్రాయలేము, ఏమీ చెప్పలేము. ఎందుకంటే, ఈ ప్రశ్న ఎంతో ప్రాముఖ్యమైంది. ఒకసారి నేను బైబిల్ అంతటిలో దేవుడు అడిగిన ప్రశ్నలు ఒకవైపు, బైబిల్‌లోని వ్యక్తులు అడిగిన ప్రశ్నలు ఒకవైపు ఉన్న పుస్తకాన్ని చదవడం జరిగింది. ఇప్పుడైతే మనం ఈ ఒక్క ప్రశ్న గురించే ధ్యానిస్తూ, దాన్ని మన జీవితాల్లో అన్వయించుకుందాం.

ఆదికాండం 3:9 లో దేవుడు, ఆదాము నీవు ఎక్కడ? అని ప్రశ్నించాడు. 1 రాజులు 19:9 లో దేవుడు ఏలియాతో , ఇక్కడ నీవు ఏం చేస్తున్నావు? అని ప్రశ్నించారు. యోనా 1:8 లో ఓడలోని వ్యక్తులు యోనాతో, నీ వృత్తి ఏమిటి? నువ్వు ఎక్కడి నుంచి వస్తున్నావు? నీది ఏ దేశం? నీ ప్రజలు ఎవరు? అని ప్రశ్నించారు. బైబిల్ అంతటిలో ఇలాంటి ఎన్నో ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి.

యోహాను 21 అధ్యాయం ఎంతో ప్రాముఖ్యమైనది. దానికి గనుక ఒక పేరు పెట్టదలిస్తే అది బహుశా, పునరేకీకరణ అధ్యాయంగా పిలవబడి ఉండవచ్చు.యోహాను 21:1-14 వచనాల్లో యేసు తన శిష్యులతో భోజనం చేసే సన్నివేశం కనబడుతుంది. క్రీస్తు పునరుత్థానం గురించి తెలిసిన తర్వాత కూడా శిష్యులు చేపల వేటకు ఎందుకు తిరిగి వెళ్లారన్నదానికి అనేకమంది అనేక ఉపోద్ఘాతాలు తెలియజేస్తారు. కొంతమంది, శిష్యులు విశ్వాసంలో జారిపోయారు అంటారు. నేనైతే శిష్యులు యేసుప్రభు చెప్పిన మాటకు విధేయత చూపించారు అని అంటాను. ఎందుకంటే ఆయన "మీరు గలిలయకు వెళ్ళుడి, నేను మిమ్మల్ని అక్కడ కలుస్తాను" అని అన్నారు కాబట్టే, వారు ఆ మాటకు విధేయులై అక్కడకి వెళ్లారు అని నేను నమ్ముతాను.

జాలరులు ఏ విషయాన్నీ అంత త్వరగా వదిలిపెట్టరు - వారు ఎంతో ధైర్యస్థులు, నిరంతర శ్రామికులు. సరదా కోసం చేపల వేట చేసేవారు పగటివేళ చేపల్ని పట్టడానికి ప్రయత్నిస్తారు. వారు వల వేసినప్పుడు చేపలు ఆ వలల్ని చూసి దూరంగా వెళ్లిపోతాయి. అందుకే బైబిల్ పండితుడైన విలియం బార్క్లే గారు, మత్స్యకారులు రాత్రివేళలలోనే వేటాడుతారు అని తెలియజేశారు. యేసు శిష్యుల్లో ఎక్కువ శాతం మంది మత్స్యకారులు, కాబట్టే వారు సహజంగా చేపల వేటకు వెళ్లారు. వారు చేపలు పట్టడంలో అనుభవజ్ఞులయినప్పటికీ, ఆ రాత్రి వారు ఒక్క చేపను కూడా పట్టలేకపోయారు.

అప్పుడు ఒడ్డున నిలిచి ఉన్న యేసు తన శిష్యులతో, "పిల్లలారా, భోజనమునకు మీ వద్ద ఏమైనా ఉన్నదా" అని అడిగారు. అందుకు వారు ఏమీ లేదనే సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆయన దోనె కుడిప్రక్కన వలలు వేయుడి మీకు చేపలు దొరుకును అని చెప్పారు ఈ వాక్య భాగాన్ని నేను మూడు అంశాల ద్వారా వివరించడానికి ప్రయత్నం చేస్తాను:

**1. పేతురుకు తన పిలుపుని జ్ఞాపకం చేశారు:** ప్రభువు పేతురుకు తాను ఇచ్చిన పిలుపును జ్ఞాపకం చేశారు. లూకా 5వ అధ్యాయంలో చూసినట్లయితే, వారు రాత్రంతా ప్రయాసపడినా వారికి చేపలు ఏమీ దొరకలేదు. అప్పుడు యేసు పేతురు పడవనె ఎక్కి దాన్ని కొంచెం లోపలికి నడిపించి, అక్కడున్న వారికి బోధించారు. బోధనానంతరం యేసు పేతురుతో- "మీ వలలు వేయుడి" అని అన్నారు. అప్పుడు వారికి, వలలు పిగిలిపోయేటంతటి విస్తారమైన చేపలు దొరికాయి. యోహాను 21 లో కూడా యేసు, కుడిప్రక్కన వలలు వేయమన్నప్పుడు వారికి విస్తారమైన చేపలు దొరికాయి. ఈవిధంగా చేసి యేసు పేతురుకు తన పిలుపును జ్ఞాపకం చేశారు.

ప్రియ సహోదరీ సహోదరులారా! దేవుడు మీకు కూడా ఒక పిలుపునిచ్చారు. మీలో కొంతమంది దాన్ని మర్చిపోయి ఉండవచ్చు, మరి కొంతమంది దాన్ని విస్మరిస్తూ ఉండి ఉండవచ్చు. ఈ వర్తమానం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మీకు అప్పగించిన బాధ్యతలను, చేపట్టమన్న పనులను జ్ఞాపకం చేస్తున్నారు. మిమ్మల్ని పిలిచినవాడు మార్పు చెందనివాడు, ఆయన ఉద్దేశాలు, సందేశం, ఆయన శక్తి ఎన్నటికన్నటికీ మారనివి. అయితే, ఆయన ఉపయోగించే విధానాలు కొన్నిసార్లు మారుతూ ఉండవచ్చు ఒకనాడు మనం ఇనుప బాకాల ద్వారా సువార్త ప్రకటించాం, ఇప్పుడు సాంఘిక మాధ్యమాల ద్వారా సువార్త ప్రకటిస్తున్నాం. వస్తు-వనరులు మారవచ్చు కానీ, పిలుపు మాత్రం మారదు.

యోహాను 21 లో యేసు పేతురుకు జ్ఞాపకం చేసినట్లుగా, నేను కూడా ఇప్పుడు మిమ్మల్ని అదే ప్రశ్న అడుగుతున్నాను. పిల్లలారా, మీరు మీ పిలుపుని మర్చిపోయారా? అయితే ఈ రోజు దేవుడు తన వాక్యం ద్వారా మీ పిలుపుని మీకు జ్ఞాపకం చేస్తున్నారు.

**2. పేతురు పడిపోవడానికి గల కారణం:** సంసోను పడిపోయాడని మనకు తెలుసు, అతను ఎందుకు పడిపోయాడో కూడా మనకు తెలుసు. మరి పేతురు సంగతి ఏమిటి? అతడు ఒకసారి కాదు మూడుసార్లు తాను ఇచ్చిన మాట నుండి తప్పిపోయాడు. పేతురు మూడుసార్లు నిరాకరించిన కారణంగానే యేసు- "యోహాను కుమారుడైన సీమోను, వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" అని మూడుసార్లు అడిగారు.

ప్రియ సహోదరీ సహోదరులారా, వ్యక్తులు ఎందుకు పడిపోతారు ? పడిపోయిన వారు చాలాసార్లు అపవాదిని లేక పరిస్థితులపై నెపం మోపుతూ ఉంటారు. అయితే తరచుగా, వారు పడిపోవడానికి తమంతట తామే కారణమైయుంటారు.

పేతురు పడిపోవడానికి మొదటి కారణం ఏమిటంటే, అతను లిఖించబడిన- "గొర్రెల కాపరిని కొట్టుదును, మందలోని గొర్రెలు చెదరిపోవును". మత్తయి 26: 31 లోని వాక్యాన్ని నమ్మలేదు. క్రీస్తు జీవితంలో సంభవించిన ప్రతీ విషయం పాత నిబంధనలోని ప్రవక్తల ద్వారా ప్రవచించబడింది, వ్రాయబడింది కూడా. అయితే పేతురు ఎంతో ధైర్యంగా-"నేను నీతో కూడా చావవలసి వచ్చినను నిన్ను ఎరుగనని చెప్పను" అని అన్నాడు (మత్తయి 26:35). దీని అర్థం, అతను వాక్యాన్ని నమ్మలేదనే. ఈరోజు కూడా మనం వ్రాయబడిన దేవుని వాక్యాన్ని నమ్మని అనేకమందిని చూస్తున్నాం. బైబిల్‌లోని జ్ఞానయుక్త వాక్యాలు కల్తీ చేయబడలేని పాల వంటివి. అందుకనే 1 పేతురు 2: 2-3లో – "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయంలో ఎదుగు నిమిత్తము ఆ పాల ను అపేక్షించుడి" అని వ్రాయబడి ఉంటుంది.

నీవు ఆధ్యాత్మికంగా ఎదగాలని కాంక్షిస్తూ ఉంటే – ప్రభువును మరింతగా ప్రేమిస్తూ, దైవ వాక్యాన్ని ఎంతో శ్రద్ధగా చదవవలసి ఉంటుంది. కొంతమందైతే, అనుదినం క్యాలెండర్ వచనాలను మాత్రమే చదువుతూ ఉంటారు. ఆత్మీయంగా ఎదగాలనుకున్నప్పుడు లేఖనాల్ని అనుదినం తప్పక చదవాలి. నేను అనుదినం అనేక అధ్యాయాలను చదివినప్పుడు ప్రభువు పట్ల నాకున్న ప్రేమ మరింతగా పెరిగిందనీ, తద్వారా నేను బలాన్ని పొందుతూ, దైవ వాక్య జ్ఞానంలో పెరిగాననీ సాక్ష్యమివ్వగలను.

పేతురు పడిపోవడానికి రెండవ కారణం, అతను ప్రభువుకై ఇవ్వబడిన ప్రవచనాలను నమ్మలేదు. మత్తయి 26:34 లో యేసు, ఈ రాత్రి కోడి కూయక మునుపే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని అన్నారు. నేటి దినాల్లో కూడా కొంతమంది ప్రవచన వరాలను నిరాకరిస్తున్నారు, మరి కొంతమందైతే వాటికి దైవ వాక్యం కంటే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఇక్కడ మనం, యేసుక్రీస్తును నమ్మాలి, ఆయన చెప్పినవన్నీ ఏది ఏమైనప్పటికీ తప్పక నెరవేరుతాయని గుర్తుంచుకోవాలి.

మూడవదిగా, పేతురు మిగతా వారిని చిన్నచూపు చూశాడు: మూడు రకాలైన ఆత్మవిశ్వాసాలు ఉంటాయి: అవి- స్వీయ ఆత్మవిశ్వాసం, అతి ఆత్మవిశ్వాసం, క్రీస్తు కేంద్రిత ఆత్మవిశ్వాసం. పేతురు, వీరందరూ అభ్యంతర పడినను నేను ఎప్పుడూ అభ్యంతరపడను, అన్న మాటలలో అతనికి క్రీస్తు పై ఉన్న నమ్మకం కంటే తనపై తనకు ఉన్న అతి ఆత్మవిశ్వాసం కనబడుతుంది.

అలాగే, పేతురు పడిపోవడానికి మరొక కారణం అతను ఇతరుల్ని చిన్నచూపు చూడడం. అతడు తనని ఇతరులతో పోల్చుకుంటూ వారు పడిపోతారు కానీ తాను పడిపోను అని అంటున్నాడు. మనం చాలాసార్లు ఇతరులను తక్కువగా అంచనా వేస్తాం. పౌలు కూడా మార్కు విషయంలో ఇదే పొరపాటు చేశాడు. పౌలు తన మిషనరీ యాత్రలో మార్కు ను తీసుకు వెళ్ళటానికి ఇష్టపడకపోవడానికి కారణం, గతంలో మార్కు పౌలును వదిలిపెట్టాడు (అ.కా. 15:38-39). అయితే పౌలు ఆ తర్వాత మార్కు విలువను గుర్తు చేసుకున్నాడు. కొలస్సీ 4:10 లో మార్కు తరఫున వందనాలు తెలియజేశాడు. 2 తిమోతి 4:11 లో "మార్కును వెంటబెట్టుకుని రమ్ము,అతను ఎంతో ప్రయోజనకరమైనవాడు" అని అన్నాడు.

**3. ఆయన, పేతురును పునర్నిర్ధారించాడు:** లూకా 22:31,32 వచనాల్లో, యేసు తన పిలుపును పేతురుకు ఎలా పునర్నిర్ధారించాడో చూద్దాం. యేసు-"సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని, నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకుంటిని, నీ మనసు తిరిగిన తర్వాత నీ సహోదరులను స్థిరపరచుము" అని అన్నారు.

దీని అర్థం ఏమిటి? పేతురు పడిపోతాడని యేసుకు ముందే తెల ుసన్నమాట. స్నేహితులారా! మన ప్రారంభం, మన అంతం, ఆ మధ్యలో జరిగే విషయాలన్నీ అంటే మన జీవితమంతా సంపూర్ణంగా దేవునికి తెలుసు. ప్రభువు పేతురు పడిపోవడానికి గల కారణాన్ని, అతడి పునరుద్ధరణకైన భరోసానీ ఇక్కడ బయలుపరిచారు.

శోధనలు, విశ్వాసంలో పడిపోవటాలూ తరచుగా సాతాను నుండే వస్తాయి. అయితే, దేవుని అనుమతి లేకుండా సాతాను కూడా మనల్ని ముట్టలేడు. యోబును పరీక్షించడానికి ఏవిధంగానైతే అపవాది దేవుని నుండి అనుమతి పొందాడో, ఆవిధంగానే పేతురు కూడా దేవుని అనుమతితోనే పరీక్షకు గురయ్యాడు. 2 కొరింథీ 12:7 లో పౌలు- "నా శరీరంలో ఒక ముల్లు సాతాను దూతగా ఉంచబడెను" అని ఎంతో విధేయతతో ఒప్పుకుంటున్నాడు. మన జీవితాల్లో మనకు ఎదురయ్యే శ్రమలు, శోధనలు, బాధలు అవి ఏమైనప్పటికీ అవి తన ఉద్దేశాలను నెరవేర్చుకోవడానికి దేవుడు అనుమతించినవే.

అయితే మనకున్న భరోసాలు ఏమిటంటే:

1. యేసు, పేతురు పడిపోవడాన్ని ప్రవచించారు.
2. యేసు, పేతురు పడిపోవడానికి ముందే అతని గురించి ప్రార్థించారు.
3. పేతురు తిరిగి లేచి, సహోదరుల్ని బలపరుస్తాడనే విషయాన్ని యేసే దృఢపరిచారు.

పేతురు పడిపోవడానికి ముందే యేసు అతనికి పునరుద్ధరణనూ అనుగ్రహించారు.

ప్రియ సహోదరీ సహోదరులారా, దేవుడు మనం పడిపోవడానికి ముందే వాక్యం, పెద్దలు, దైవ సేవకులు, తల్లిదండ్రులు, సహోదరులు లేక పరిస్థితుల ద్వారా మనల్ని హెచ్చరిస్తారు. వీటిని పెడచెవిని పెట్టినప్పుడు మనం పతనమైపోతాము. మన లోపల ఉండే పాపస్వభావం, బయట ఉండే శోధనలతో మిళితమైనప్పుడు పాపం పుడుతుంది (యాకోబు 1:14-15).

యేసు పేతురును ఎందుకు పునరుద్ధరించాడు? "నీ మనసు తిరిగిన తర్వాత నీ సహోదరులను స్థిరపరచుము" అని ఎందుకు అన్నారు (లూకా 22:32). మనం పడిపోయినప్పటికీ యేసు మనల్ని పునరుద్ధరిస్తారు, స్వస్థపరుస్తారు, ఇతరులను బలపరచడానికి మనల్ని వినియోగిస్తారు. మార్కు 14:28 లో యేసు- "నేను లేచిన తర్వాత మీ కంటే ముందుగా గలిలయలోనికి వెళ్లెదను" అని ఆయన పేతురును బలపరచడానికై అప్పటికే వాగ్దానం చేసి ఉన్నారు.

ముగింపు

ప్రియ స్నేహితులారా! "వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నావా" అని యేసు ఈ రోజు మిమ్మల్ని కూడా ప్రశ్నిస్తున్నారు. దీన్ని అర్థం చేసుకోవడానికి, మీరు మూడు ముఖ్యమైన సత్యాల్ని తప్పక గ్రహించాలి.

1. దేవుడు తన వాక్యం ద్వారా మన పిలుపును మనకు జ్ఞాపకం చేస్తూ ఉంటారు.
2. దేవుడు తన లేఖనాల ద్వారా మనం పడిపోవడానికి గల కారణాల్ని మనకు బోధిస్తూ ఉంటారు.
3. మనం పునరుద్ధరించబడిన తరువాత ఇతరులను బలపరచగల మనే భరోసాని దేవుడు ఇస్తారు.

ఈ సందేశం మీ హృదయాలలో నిలిచియుండును గాక!

**సువార్తికుడు సుశి ప్రభాకరదాస్**

(2025 తమిళనాడు వార్షిక సదస్సులో అందించిన వర్తమానం)

## స్నేహితుల సువార్తిక ప్రార్థనా బృందం

# తమిళనాడు వార్షిక సదస్సు



### డానిష్ పేట







ఎన్నో సంవత్సరాలుగా ఎఫ్ఎంపిబి వారు డానిష్ పేటలోని బేతేలు నందు నిర్వహించే వార్షిక సదస్సు, వేలాది మంది జీవితాలను మార్పుకు గురి చేసే మైలురాయిగా ఉంటోంది. అసంఖ్యాక యవ్వనస్థులు, కౌమార ప్రాయ బాల బాలికలు, యవ్వన దంపతులు, కుటుంబాలుగా విస్తారంగా కూడి వచ్చి ఎఫ్ఎంపిబి ఉద్యమానికి సహాయ సహకారాలు అందిస్తూ , తమ జీవితాల ను దైవ పరిచర్యకు సమర్పించుకుంటూ ఉన్నారు. ఇక్కడ నిర్వహించే 'సంధ్య' కార్యక్రమంలోని దైవ వర్తమానాలు చారిత్రాత్మకంగానూ వ్యూహాత్మకంగానూ నిలుస్తాయి.

డానిష్ పేటలోని బేతేలు నందు 2025 మే 15-18 వరకు నిర్వహించబడిన ఎఫ్ఎంపిబి వారి "తమిళనాడు మానీల మూహం" అనే ఈ అసాధారణ ప్రార్థనా కూడికను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఈ ప్రార్థనా సదస్సుకు 1675 మంది పెద్దలు, 352 మంది యవ్వనస్థులు, 546 మంది కిశోర ప్రాయులు, 31 మంది చిన్నారులు- వెరసి 2875 మంది పాల్గొనగా, మా మధ్య తిరిగిలాడిన పరిశుద్ధాత్మ దేవుని ద్వారా ఉప్పొంగే ఆశీర్వాదాలకు పాత్రులమయ్యాం. అధ్యక్షుల వారు, ఉపాధ్యక్షులు వారు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి గార్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఆ రాత్రులలో దేవుడు విస్తారమైన వర్షాలను ఇచ్చి అందరినీ ఆశీర్వదించారు.

బేతేలు అనగా హెబ్రీ భాషలో "దేవుని ఇల్లు" అని అర్థం, ఇది నామవాచక ద్విపదం. మన బేతేలు ప్రాంగణం, తూర్పు కనుమల దిగువన ఉన్న ఆహ్లాదకరమైన సెర్వరాయణ కొండల పాదల చెంత స్థిరపడి ఉంటుంది. ఈ సెర్వరాయణ కొండల ప్రాంతం- అందమైన పచ్చిక బయళ్ళు, ఆకాశాన్నంటే వృక్షాలు, దట్టమైన చిక్కటి పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయత నిండిన ప్రదేశమని గొప్పగా చెప్పవచ్చు. ఇంతటి మనోహరమైన ప్రదేశాన్ని ఇచ్చిన దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం. బేతేలులో నేనూ, నా భార్య అక్కడి ప్రకృతి

రమణీయతను, అందమైన నెమళ్లను చూసి ఎంతో మైమరిచిపోయాం. ఆ నెమళ్ళ ఆకర్షణీయమైన, విలక్షణమైన రంగులు, వాటి అత్యద్భుతమైన ఈకలు - అందం, సొగసు, రాచఠీవి కి చిహ్నంగా కనిపించాయి. బేతేలకు వచ్చి, ఇక్కడి ప్రకృతి అందాలను, నెమళ్లను చూస్తూ దేవుని సృష్టిలో మైమరిచిపోతూ ఆయన ఉనికి యందు సంతోషించాలని ఎఫ్ఎంపిబి కుటుంబ సభ్యులందరినీ ప్రోత్సహిస్తున్నాను.





ఈ సదస్సుకు హాజరైన వారిలో 400 మంది తమ జీవితాలను దేవునికి సమర్పించుకున్నారు, ఇది తప్పకుండా దైవక్రియయే. ఇటువంటి క్రియ జరగడాన్ని చూడడం ఎంతో అద్భుతంగా తోస్తుంది. ఈ సదస్సులో ముఖ్యమైన ఆకర్షణ ఏమిటంటే, కిషోరప్రాయుల నుండి ఎంతో గొప్ప ప్రతిస్పందన లభించింది. వారు ఈ సదస్సులో పాల్గొనడం మాత్రమే కాక, తమ జీవితాలను సైతం దేవునికి సమర్పించుకున్నారు. వందలాది యవ్వనస్థులు, కిషోరప్రాయులు మిషనరీలు అవ్వడం కోసం తమ జీవితాలను సమర్పించుకున్నారు, వీరందరికీ తగిన ఫాలో అప్ శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ సదస్సు విజయవంతం అవ్వడానికై కఠోర శ్రమ కోర్చిన కన్వీనర్ శ్రీ దేవరాజు గారికీ మరియు రెవ. డానియల్ థామస్ గారికీ, శ్రీ డానియల్ అరుళ్‌మణి గారికీ శ్రీ ఆండ్రూ, శ్రీ సాల్మన్ జ్ఞానశేఖర్ గార్లకూ మరియు ఇతర బృంద నాయకులకూ వందనాలు తెలియజేస్తున్నాం.

- రానున్న రోజుల్లో యవ్వనస్థుల, కిషోరప్రాయుల, యవ్వన దంపతుల పరిచర్యలపై దృష్టి కేంద్రీకరించాలని నిర్ణయించుకున్నాం, అప్పుడు మాత్రమే ఎఫ్ఎంపిబి మరింత చైతన్యవంతమవ్వగలదు మరియు ఉత్తర భారతదేశ మిషన్ ఫీల్డ్‌లలో ధైర్యంగా పరిచర్య చేయగల అనేకమంది మిషనరీలను లేపగలదు.
- సంక్రాంతి సెలవులలోనో లేక మరే ఇతర అనుకూల సమయంలోనో భారీ యవ్వనస్థుల సదస్సును నిర్వహించదలిచాం. మన పరిచర్యా ఉద్యమానికి ఇది ఎంతో అవసరం. వివిధ పట్టణాల్లో, యవ్వన స్వచ్ఛంద పరిచారకుల అవసరత మరియు తమిళనాడులోని నాలుగు ప్రాదేశిక మిషన్ ఫీల్డ్‌లలో యవ్వన డైరెక్టర్ల అవసరత మనకు ఎంతో ఉంది.
- బేతేలు నందు వసతి ఏర్పాట్లను మెరుగుపరచడం కోసం, కొన్ని భౌతికపరమైన అభివృద్ధి పనులు చేయవలసి ఉంది. రానున్న 12 నెలల్లో ఆ అభివృద్ధి పనులను చేయుటానికి ప్రయత్నిస్తున్నాం.
- ఈ వార్షిక సదస్సులో పాల్గొన్న 2875 మంది యొక్క సమాచారాన్ని, ఆయా జిల్లాలు, కేంద్రాల వారీగా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. ఈ మౌలిక సమాచార విశదీకరణ ద్వారా మన పరిచర్య దిశానిర్దేశాలను సరిచేసుకుంటూ, అనేకమంది నాయకులను కొత్తగా ఏర్పరచగలుగుతాం.
- ఈ సదస్సుకు విచ్చేసిన ప్రతీ వ్యక్తి, ప్రతీ కుటుంబం కొరకు కార్యక్రమానంతర శిబిరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం.
- ఎఫ్ఎంపిబి వారి ఈ సదస్సుకు వేదికగా నిలిచిన ఈ ప్రాంగణాన్ని నిండు మనస్సుతో ఇచ్చిన బేతేలు అగ్రికల్చరల్ ఫెలోషిప్ వారికీ, మరి ముఖ్యంగా ఈ కేంద్ర డైరెక్టర్ గారైన శ్రీ. ఎల్ ఎబినేజర్ గారికి మరియు శ్రీ శామ్యూల్ నిర్మల్ గార్లకు మా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాం. వారి ఈ తోడ్పాటును మరింత ముందుకు తీసుకువెళ్లేందుకై మేము, బేతేలు నాయకత్వ శిక్షణా బృంద సభ్యులతో కలిసి వారి కార్యక్రమాలలో భాగస్వాములమవుతాం.

- ఈ సదస్సులో నాతో పాటు- శ్రీ సుశీ ప్రభాకరన్ గారు, శ్రీ నవనీధర్ గారు, రెవ. విజయ్ పి ఇస్సాకు గారు, రెవ. జాన్ బెర్లిన్ గారు, రెవ ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్ గారు దైవ వర్తమానికులుగా నిలిచారు, వారందరికీ వందనాలు తెలియజేస్తున్నాం. అంతేకాక ఇక్కడి ఏర్పాట్లు, సలహా సంప్రదింపుల విషయాలలో భాగస్వాములుగా నిలిచిన వారందరూ ఎంతో అద్భుతమైన పరిచర్య చేశారు. వీరందరూ ఎఫ్ఎంపిబి ఉద్యమ నాయకత్వానికి దాగి ఉన్న అతిపెద్ద సంపద. వీరిలో ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
- దేవుని చిత్తమైతే, 2026వ సంవత్సరంలో డానిష్ పేట నందు ఎఫ్ఎంపిబి వారి కార్యనిర్వాహక సదస్సును వార్షిక సదస్సుతో కలిపి నిర్వహించాలను కుంటున్నాం. తద్వారా మన పరిచర్యా ఉద్యమం ఎంత వేగంతో, ఏ దిశలో ప్రయాణిస్తుందో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూడా తెలుసుకోగలుగుతారు.
- రానున్న రోజుల్లో ఎఫ్ఎంపిబి- అమెరికా మరియు వివిధ దేశాల్లో ఉన్న భారత సంతతి వారందరినీ కూడా ఈ వార్షిక సదస్సుకు ఆహ్వానించాల నుకుంటున్నాం. మనమందరం కలిసి దేవుని విశ్వసనీయతను వేడుకగా జరుపుకుందాం.

ఇది దేవుని ఉద్యమం, దేవుని మిషన్. డానిష్ పేటలో నిర్వహించబడే వార్షిక సదస్సు మన ఉద్యమానికి అవసరమైన, గుర్తించదగిన ప్రేరణను కలిగిస్తూ ఉంది. ఇందులో ఘనంగా పాల్గొనడాన్ని కొనసాగిద్దామా! దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక!

**జాన్ సామ్యూల్,** అధ్యక్షులు- ఎఫ్ఎంపిబి









# మిషనరీ ప్రతిష్టాపన

దేవుని రాజ్యం శక్తివంతంగా ముందుకు కొనసాగడం కోసం కాంగ్ పోక్పి ఇండిపెండెంట్ చర్చి (కేఐబిసి) వారు, అనేక సంవత్సరాలుగా సువార్తీకరణ పరిచర్యలో స్థిరంగా, విశ్వాససహితంగా ఇతోధిక సహాయ సహకారాలతోనూ భాగస్వాములవుతున్నారు. అటువంటి భాగస్వామ్యంలో భాగంగా వారు 9 మంది మిషనరీలకు దాతృత్వం వహిస్తున్నారు. అలాగే కేఐబిసి వారు 2025 ఏప్రిల్ 6వ తారీఖున 7 గురు మిషనరీలను దైవపరిచర్యకై ప్రతిష్టించారు. ఈ ప్రతిష్టాపనాకార్యక్రమానికి రెవ. తోంగోజంగ్ లోఉమామ్ గారు అధ్యక్షత వహించగా వారితో పాటు అనేకమంది ప్రతిష్టించబడిన పరిచారకులు సంఘపెద్దలు ఈ మిషనరీల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం- ప్రార్థన, నిబద్ధత, సంతోషానందాలతో పాటు దేవుని ఉనికితో పొంగిపొర్లింది. కేఐబిసి నాయకులు, వారి సంఘ సభ్యుల హృదయపూర్వక అతిథి సత్కారాలు, వారి ప్రోత్సాహ దర్శనాలను బట్టి దేవుని బహుగా స్తుతిస్తున్నాం. దేవుని గొప్ప ఆజ్ఞకై నిరంతర శ్రమ- కృషిలను కొనసాగించడానికై ఈ మిషనరీ ప్రతిష్టాపనా కార్యక్రమం మాకు ప్రేరణను ఇస్తోంది.

**– రెవ. పి. త్వాన్ ఖాన్ కాప్,** మొబిలైజేషన్ కార్యదర్శి- అరుణాచల్

# తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు 2025

## వీరి కంటే ఎక్కువగా

**యోహాను 21:15**



నేసిపాయ, నేసిపాయ (నీవు నన్ను ప్రేమిస్తున్నావా, ప్రేమిస్తున్నావా?) అనే సుమధుర గీతం, మే 14 వ తారీఖున దేవునిచే ఎన్నుకోబడిన ప్రజలు ఎంతో ఆత్రతతో విచ్చేస్తున్న సేర్వరాయణ కొండల పాదాల వద్ద స్థిరపడి ఉన్న బేతేలు ప్రాంగణంలో ప్రతిధ్వనించ సాగింది. గత సంవత్సరాల మాదిరిగానే, స్థానిక రెడ్ హిల్స్ గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శి గారైన శ్రీ. ఆర్. రంజిత్ పాండియన్ గారు, ఇతర నాయకులు మరియు స్వచ్ఛంద పరిచారకులు, ఆ కూడికకు విచ్చేస్తున్న వారందరి రిజిస్ట్రేషన్లను పూర్తి చేసి, వారికి తగిన వసతి, ఇతర సదుపాయాలను అందించారు.



వార్షికోత్సవ మొదటి రోజైన మే 15వ తారీఖున, విచ్చేసిన ఆహుతులందరితో హాలు కిక్కిరిసిపోయింది. ఉదయం 9:30 గం॥లకు తిరునల్వేలి నాయకులైన శ్రీ సెల్వరాజు గారు ప్రార్ధనతో కూడికను ప్రారంభించారు. ఆ తర్వాత మిషనరీ శ్రీ ఏ ఇశ్రాయేలు గారు కీర్తనలను ఆలపించాగా వీరికి శ్రీ గ్జేవియర్ గారు, శ్రీ ప్రేమ్ గారు, శ్రీ సింప్సన్ గార్లు జత కలిశారు. శ్రీ శామ్ థామస్ గారు సుమధుర సంగీత వాయిద్యాలతో వీరికి సహకరించారు. మన ఉపాధ్యక్షులైన శ్రీ జె సామ్ పొన్నయ్య గారు ప్రత్యేక అతిధులకు స్వాగత సుమాంజలులు అందించారు.

మన అధ్యక్షులు శ్రీ జి జాన్ శామ్యూల్ గారి ప్రత్యేక స్వాగత పలుకుల పలికిన తర్వాత, రెవ ఎస్ రవికుమార్ గారు ఈ సంవత్సరపు శక్తివంతమైన శీర్షికను ప్రవేశపెట్టారు. బేతేలు మేనేజింగ్ డైరెక్టర్ గారైన శ్రీ ఎబినేజర్ గారు కూడా తమ ప్రత్యేక స్వాగత వచనాలు తెలియజేశారు.

ఈ సంవత్సర వార్షికోత్సవ ప్రత్యేక గీతం ఉన్న పెన్ డ్రైవ్ ను సమాచార విభాగ కార్యదర్శి గారైన శ్రీమతి మెర్సీ సెల్విన్ గారు అందజేయగా, మన అధ్యక్షుల వారు దాన్ని ప్రార్ధనాపూర్వకంగా విడుదల చేశారు. మన సీనియర్ మిషనరీ రెవ పి స్టీఫెన్ గారు రచించిన "మిర్రర్ ఆఫ్ గాడ్" తమిళ- ఇంగ్లీషు ప్రతులను కూడా ప్రార్ధన పూర్వకంగా విడుదల చేయడం జరిగింది. ఇందుకు అదనంగా, సేయాల్ వీరర్ గీతాంగల్ (కార్యాలు చేసే వీరుల గీతాలు) అనే చిన్న పాటల పుస్తకాన్ని, మన కోశాధికారి శ్రీ నెల్సన్ గారు ప్రార్ధనాపూర్వకంగా విడుదల చేశారు.



ఈ కూడికకై వ్రాయబడిన క్రొత్త గీతానికి యవ్వన విభాగ స్వచ్ఛంద పరిచారకులు కొరియోగ్రఫీని అందించారు. దైవ మహిమలో ప్రవేశించిన మిషనరీలకు ఘననివాళులు అర్పించిన తర్వాత, మన ప్రధాన కార్యదర్శి గారైన విజయ్ ప్రసన్న ఐజక్ గారు ఆయా కుటుంబాల వారి

కొరకు ప్రార్థనలు చేశారు. ఆ తరువాత విశ్రాంత మిషనరీలకు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించడం జరిగింది.



ఈ సంవత్సరం- గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హర్యాశ్రీ రాష్ట్రాలకు చెందిన మిషనరీల కుటుంబాల వారు, విశ్వాసులు తమ సాంప్రదాయక దుస్తులు ధరించి, ఆహుతులందరి ముందు చేసిన ప్రదర్శనలో తళుక్కుమన్నారు.

వార్షికోత్సవ కూడిక రోజు మొదటి వర్తమానాన్ని సువార్తికుడైన సుశీ ప్రభాకరదాసు గారు ఇవ్వగా, మధ్యాహ్న భోజనానంతరం యవ్వనస్థులు, కిశోర ప్రాయులు, పిల్లలకు వేర్వేరుగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ సదస్సుకు - 1675 మంది పెద్దలు, 352 మంది యవ్వనస్థులు, 546 మంది కిశోర ప్రాయులు, 301 మంది చిన్నారులు మొత్తంగా 2,874 మంది ఆహూతులు విచ్చేశారు. ఆ రోజు సాయంకాల సంధ్యా సమయంలో, అక్కడి పచ్చిక బయళ్ళలో తలోడా చిల్డ్రన్ హోం విశ్వాసుల పిల్లలు తమ సాంస్కృతిక నృత్యాలు, సాక్ష్యాల ద్వారా దేవుని మహిమపరిచారు. అధ్యక్షుల వారి సంధ్య వర్తమానం, అనేకులు తమ జీవితాల్ని దైవ పరిచర్యకు పునరంకితం చేసుకోవడానికి సహాయం చేసింది. అటువంటి నిర్ణయం తీసుకున్న వారిని బలపరచి, సహాయ సహకారాలు అందించటానికి చెన్నై అన్నా నగర్ గౌరవ మొబైలైజేషన్ కార్యదర్శి గారు, వారి బృందం సలహా- సంప్రదింపుల పరిచర్య చేశారు.

**మే 16 – ఉపవాస ప్రార్థనా దినం:** సదస్సు 2వ రోజున, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతర ఉపవాస ప్రార్థనా దినాన్ని పాటించడం జరిగింది. ఉదయకాల దైవ వర్తమానాన్ని, మన ప్రధాన కార్యదర్శి రెవ విజయ్ పి ఐజక్ గారు అందించారు. పిన్నల నుండి పెద్దల వరకు అందరూ ఉపవాసముండి మన దేశం, పరిచర్యల కోసం హృదయపూర్వకంగా ప్రార్థించారు. వర్లి, కుక్నా, మథ్వత్, ఓడ్ రాజపుత్, బరేలా ప్రజా సమూహాలకు చెందిన విశ్వాసుల సాంస్కృతిక నృత్యాలు, వారు వినిపించిన సాక్ష్యాలు, మిషనరీలు పంచుకున్న అనుభవాలు కూడుకున్న వారందరినీ కదిలించివేశాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర జైలులో 20 రోజులు పాటు ఉన్న మన మిషనరీ రెవ సమరేంద్ర సింగ్ గారి సాక్ష్యం, లోతైన ప్రార్థనకు ప్రేరణగా నిలిచింది. ఆ రోజు సాయంత్రం మన మిషనరీ శ్రీ వై నవనీధర్ గారు శక్తివంతమైన లైట్ అండ్ సౌండ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మే 17– పునరంకిత దినోత్సవం:** సదస్సు 3వ రోజు, ఉదయకాల వర్తమానాన్ని మన మాజీ ప్రధాన కార్యదర్శి రెవ. యస్. జాన్ బెర్లిన్ గారు తీసుకున్నారు. క్రియాశీల వర్తమానాన్ని రెవ.ఎస్ ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్ గారు అందించి, కూడిన వారందరూ దేవుని పిలుపు ప్రకారం తమ జీవితాలను ప్రభువు పరిచర్యకు సమర్పించుకోవాలని హెచ్చరించారు. మన మిషను ఫీల్డ్‌లలో 12,554 ప్రదేశాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శిస్తూ లక్షలాది మందికి సువార్త అందించే పథకానికై రూ. 28,04,250/- లను అందించే వాగ్దానం తీసుకోబడింది. ఈ సదస్సులో రూ. 2,43,020 రూపాయల తో పాటు ఒక బంగారు ఉంగరం కూడా కానుకల రూపంలో అందింది. నాయకులు, సహకారాలు మరియు సభ్యులూ జిల్లాల వారీగా కూడుకుని, పరిచర్యలో తర్వాత దశలో చేయవలసిన ప్రణాళికలను రూపొందించుకున్నారు. కొంతమంది తాము పొందిన ఆశీర్వాదాలను సాక్ష్య రూపకంగా వ్రాసుకున్నారు, మరి కొంతమంది తాము తీసుకున్న నిబంధనలను వ్రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చారు.



ఆ రోజు సాయంత్రం, సువార్తికుడు సుశీ ప్రభాకరదాసు గారు లోతైన దైవ వర్తమానాన్ని అందించి, ఆహుతులందరి ఆధ్యాత్మిక దిద్దుబాటుకు అవకాశం కల్పించారు.

**మే 18 తారీఖు– ముగింపు:** సదస్సు చివరి రోజు– బల్లారాధన ఉదయం 4:30 నిమిషాలకే ప్రారంభమైంది. అనేకులు, తెలియజేసిన సమయం కంటే ముందుగానే కూడి వచ్చి, దైవ సన్నిధిలో మౌనంగా దైవ సన్నిధిని కనిపెడుతూ ఉండిపోయారు. సువార్తికుడు సుశీ ప్రభాకరదాసు గారు, స్పష్టమైన దోష నిర్ధారణా వర్తమానాన్ని అందించారు. ఆరాధనా



కూడికలో రూ.78,801/- కానుకలుగా లభించాయి. ఆహుతిలందరూ ఒకరినొకరు ఎంతో ప్రేమగా పలకరించుకుంటూ, మంచి ఆత్మీయ సహవాసాన్ని కలిగి, సంతోషంగా అల్పాహారాన్ని స్వీకరించారు.

### యవ్వనస్థుల కూడిక ఆశీర్వాదాలు:

- 25 మంది మొదటిసారిగా రక్షణ అనుభవాన్ని పొందారు.
- 58 మంది రక్షణ నిబంధనను నవీనీకరించుకున్నారు.
- 83 మంది క్రొత్త ప్రార్థనా బృందాలు ప్రారంభిస్తామనే నిబంధన తీసుకున్నారు.
- 30 మంది మిషనరీ పరిచర్య కొరకు తమ జీవితాలను సమర్పించుకున్నారు.
- రూ. 1,26,900 ఇవ్వడానికి ప్రతిన బూనారు. దానితోపాటు రూ. 21,615/- మరియు ఒక బంగారు ఉంగరం కానుకగా ఇవ్వబడింది.

### కిశోర ప్రాయుల కూడిక ఆశీర్వాదాలు:

- 31 కొత్త ప్రార్థన బృందాలు ప్రారంభించబడ్డాయి.
- 33 మంది సంపూర్ణకాల పరిచర్యకు వాగ్దానం చేశారు.
- 55 మంది మిషనరీ వైద్య సహాయ నిధి నిర్ణయ కార్డులను పొందారు. రూ. 14,762/- కానుకలు వచ్చాయి.

### చిన్నారుల పరిచర్య ఆశీర్వాదాలు

- 30 మంది చిన్నారులు మిషనరీలు కొరకు ప్రార్థిస్తామని నిబంధన తీసుకున్నారు.
- 48 మంది భవిష్యత్తులో మిషనరీ పరిచర్య చేస్తామని తమను తాము సమర్పించుకున్నారు.
- 71 మంది చిన్న చిన్నారులు హుండీలను తీసుకున్నారు.
- 48 మంది ఉపవసించి ప్రార్థించారు.రూ. 10,056 రూపాయల కానుకలు వచ్చాయి.



ఈ సదస్సుకై ఎంతో ప్రయాసపడిన క్యాంపు కోఆర్డినేటర్ శ్రీ పి దేవరాజు గారు, కో-కోఆర్డినేటర్ శ్రీ జే అబ్రహం గారు, కోశాధికారి శ్రీ ఎం ప్రిన్స్ ముత్తు రాజు గారు, సహ-కోశాధికారి శ్రీ ఆర్ సెల్వరాజ్ మునునీతి గారు, సహాయాధికారి శ్రీ ఎస్ ధన సింగ్ గారు మరియు శ్రీ డబ్ల్యు రవిచంద్రన్ మరియు శ్రీ డి ఎల్ ఎల్లెన్ గారి బృందానికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అలాగే, ఆహార సదుపాయాల పరిచర్య చేసిన, ఈరోడ్ కి చెందిన శ్రీ జే అలెక్స్ శ్యాంరాజ్ మరియు శ్రీ డి దినకరన్ గార్లకు; సేలం నుండి వచ్చి రవాణా సదుపాయాలలో సహకారం అందించిన శ్రీ ఏ బాలాసింగ్, శ్రీ పి రత్నరాజ్ గార్లకు కూడా ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నాం.



ఈ సదస్సు విచ్చేసిన వారందరికీ, ఈ సదస్సు గొప్ప ఆశీర్వాదకరమవడానికై విశేష కృషి చేసిన సంపూర్ణకాల పరిచారులకు, గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శులకు, ప్రార్థనా బృంద నాయకులు-సభ్యులకు, స్కాన్ నాయకులకు, బేతేలు పరిపాలనా విభాగం వారి కీ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాం. దేవునికే మహిమ కలుగును గాక!

**– రెవ.ఎస్. డానియల్ థామస్,**

తమిళనాడు-పాండిచ్చేరి డివిజన్ మొబిలైజేషన్ కార్యదర్శి.

# ఎఫ్ఎంపిబి మిషను 2025- వార్షిక మిషనరీ శిబిరం

## 2025, మే 8-10 అరకు లోయ, విశాఖపట్నం, ఏ.పి





**శీర్షిక వచనం:** "రండి యెహోవాను గూర్చి ... మన రక్షణ దుర్గమును బట్టి సంతోషగానము చేయుదము" (కీర్తన 95:1,2)

2025వ సంవత్సర వార్షిక మిషనరీ శిబిరం, విశాఖపట్నం నుండి 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న, ప్రకృతి రమణీయ ఆంధ్ర ఊటీయైన అరకు లోయలో నిర్వహించబడింది. ఈ ప్రార్థనా శిబిరానికి 54 మంది యవ్వనస్థులు, 47 మంది చిన్నారులు, 148 మంది పెద్దలు - మొత్తంగా 249 మంది ఆహుతులు విచ్చేశారు. పెద్దలు, యవ్వనస్థులు, చిన్నారులు అనే మూడు విభాగాలుగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

**మార్గదర్శకులు:**

- ***యవ్వనస్థులు మరియు పెద్దలకు:*** రెవ జాన్ డేనియల్ గారు (ఎంయుటి), శ్రీ. జయరాజ్ గోళ్ళ గారు (ఎఫ్ఎంపిబి-ఈసి) సహో. రాజు నాయక్, సహోదరి ఝాన్సీ గార్లు (ఎఫ్ఎంపిబి రాజస్థాన్ మిషనరీలు), సహో. షేక్ సుభాని (జమ్మూ కాశ్మీర్)
- **చిన్నారులకు:** శ్రీ జోనథన్, శ్రీమతి మెర్సీ ల బృందం (చిన్నారుల సువార్తీకరణ సహవాసం)
- **యవ్వనస్థుల కార్యక్రమ నాయకులు:** శ్రీ. జాన్ జాకబ్ గారు, శ్రీమతి రిట్టీ గారు, శ్రీ.వన్య ఫ్రాన్సిస్ గారు, శ్రీమతి సువర్ణ గారు, డాక్టర్ క్రిష్టఫర్ మరియు శ్రీమతి దయా శిల్ప గార్లు.


**శిబిర ప్రత్యేక ఆకర్షణలు:**

• 7 గురు యవనస్తులు మిషనరీలయ్యేందుకు వాగ్దానం తీసుకున్నారు. • 69 మంది తమ ఇళ్ల వద్ద చిరు ప్రార్థనా బృందాలు ప్రారంభిస్తామన్నారు. • 127 మంది ఎఫ్ఎంపిబి కోసం అనుదినం ప్రార్థిస్తామని వాగ్దానం చేశారు. • 50 మంది స్థానిక ఎఫ్ఎంపిబి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. • ఇద్దరు మిషనరీలకు దాతృత్వం ఇస్తామన్నారు. • 12 మంది చిన్నారుల విద్యపై దాతృత్వం అందిస్తామన్నారు. • చిన్నారుల్లో: 11 మంది క్రీస్తును అంగీకరించారు. • 9 మంది మిషనరీల కోసం ప్రార్థిస్తామన్నారు. • 9 మంది మిషనరీలకు సహాయం అందిస్తామన్నారు. • 14 మంది మిషనరీలు అవుతామన్నారు. • 21 మంది 10,950 రూపాయలు సమర్పిస్తామన్నారు. • 52 మంది స్కాన్ హుండీలను ఉపయోగించనున్నారు. • 8 మంది చర్చి నిర్మాణం కోసం 63 వేల రూపాయలు ఇస్తామన్నారు. • 59 మంది మిషన్ ఫీల్డ్‌లను సందర్శించడానికి ఆసక్తి చూపారు.

ఈ ప్రార్థన శిబిర ఏర్పాట్లలో స్థానిక ఎఫ్ఎంపిబి నాయకులు ఎంతో కీలక పాత్ర పోషించారు. ఆహుతులందరికీ మిషనరీ దర్శనాన్ని అందించుటకు, వచ్చిన వారందరికీ దేవుడు అందించిన సంరక్షణ, ఆశీస్సులను బట్టి ఆయనకే ఘనత మహిమ కలుగును గాక!

– **శ్రీమతి శాంతి రమ్యరాజు,** ఎఫ్ఎంపిబి, విశాఖపట్టణం

# రాంఘర్ ఫీల్డ్




### రాంఘర్ గురించి

కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లోని సాంబ జిల్లాలో ఉంటుంది రాంఘర్ పట్టణం. ఇది భారత-పాక్ సరిహద్దులకు అతిచేరువుగా ఉంటూ, వ్యూహాత్మక-సాంస్కృతిక ప్రాముఖ్యత గల ప్రాంతం. ఇక్కడ అత్యధిక స్థాయిలో డోగ్రాలు అనబడే ప్రజాసమూహం వారు జీవిస్తారు. ఇక్కడి జనాభాలో వీరు 47% ప్రజలుగా ఉంటూ ఉండగా బ్రాహ్మణులు, రాజపుత్‌లు, తక్కర్లు, జాట్‌లు, ఖత్రీలు, మేఘ్‌లు, చమరులు మిగతా 53% ప్రజలు.

రాంఘర్ గొప్ప సాంస్కృతిక - చారిత్రక సంపద గల దేవాలయాలు కలిగిన ప్రదేశంగా కూడా ప్రఖ్యాతిగాంచింది. ఇక్కడే సుప్రసిద్ధ బాబు చాక్ దేవాలయం కూడా ఉంది. దీన్ని బాబు చాక్ దేవాలయం అని కూడా అంటారు. ఇది అంతర్జాతీయ సరిహద్దైన వాము చాక్ అనే గ్రామంలో ఉంటుంది. పెద్ద పెద్ద గోడలతో నిర్మించబడిన ఈ దేవాలయాన్ని మహారాజా ప్రతాప్ సింగ్ గారి పాలనా సమయంలో బాము షాహ్ అనే ఒక మహాజన్ నిర్మించాడు. ఈ దేవాలయంలో రామాయణ, మహాభారత, పురాణ, ఇతిహాసాలకు సంబంధించిన కుడ్య చిత్రాలు దర్శనమిస్తాయి.



### రాంఘర్ లో ఎఫ్ఎంపిబి పరిచర్య

2020 సెప్టెంబర్ 1వ తారీఖున ఎఫ్ఎంపిబి వారు రాంఘర్ లో నివసించే భగత్ ప్రజాసమూహాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పరిచర్యను ప్రారంభించారు.

సంస్కృత భాషలోని భక్త నుండి తీసుకోబడిన ఈ భగత్ అనే పదానికి భక్తుడు లేక సేవించేవాడు అని అర్థం. జమ్మూ కాశ్మీర్లో పుట్టుకొచ్చిన ఈ భగత్ ప్రజాసమూహం వారు పంజాబీ బ్రాహ్మణ వంశ సంబంధికులుగా పరిగణించబడతారు. వీరు ఆచరించే కట్టుబాట్లు, ఆరాధనా ప్రక్రియల ను బట్టి తరచుగా వీరిని చోటే పండిత్ అని సంబోధించబడతారు. సాంప్రదాయపరంగా బ్రాహ్మణులు నిమ్న జాతీయులు కాదు కాబట్టి, భగత్ లు కూడా తమని తాము బ్రాహ్మణస్థాయి వ్యక్తులుగా పరిగణించుకుంటూ ఉంటారు.

### భగత్ ప్రజాసమూహం

1947లో భారత స్వాతంత్ర్యం తరువాత జమ్మూకాశ్మీర్లో ఉన్న రాజకీయ అనిశ్చితుల కారణంగా ఎంతోమంది భగత్ కుటుంబాల వారు పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయారు. అక్కడ రిజర్వేషన్లు పొందేందుకు వారు తమను షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల వారి పేర్లైన  జులహా లేక కబీర్ పంతి పేర్ల కింద నమోదు చేసుకున్నారు. కబీర్ పంతి అంటే కబీర్ దాసు బోధలను పాటించేవారని అర్థం.

సాంప్రదాయ పరంగా వీరు నిమ్న ప్రజాసమూహాలకు చెందిన వారు కాకపోయినప్పటికీ, వీరు నిమ్న కులాల వారిగానే నమోదు చేయించుకోవడం కారణంగా వీరు ఆ నిమ్న కులాల కోవలోకే వస్తున్నారు. భగత్ ప్రజాసమూహాల వారి జీవనోపాధులు: 1) వ్యవసాయం 2) మత్స్య పరిశ్రమ

3) పశు పోషణ 4) చేనేత- అలంకరణ వస్తువుల తయారీ

5) పర్యాటక రంగం 6) ప్రభుత్వ ఉద్యోగాలు 7) విద్యా- వైద్య సేవలు

వీరిలో అక్షరాస్యతా శాతం 70% ఉన్నప్పటికీ, సువార్తికులు వీరి నుండి గణనీయమైన సవాళ్లని ఎదుర్కొంటున్నారు.

సువార్తీకరణ సవాళ్లు: సమాజ బహిష్కరణ కుటుంబ ఒత్తిడి, తమ పిల్లల వివాహాలకై ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉపాధిని కోల్పోతామని మరియు ఆర్థిక అభద్రతాభావం, వేళ్ళూనుకున్న మూఢనమ్మకాలు, మంత్ర తంత్రాలని నమ్ముతారు, వీరిలో ఎవరైనా చనిపోయినప్పుడు, వీరు నేలపై పిండిని చల్లి, అక్కడ ఏదైనా కోడి, పాము వంటి వాటి గుర్తులకై వెతుకుతారు. తద్వారా ఆ చనిపోయిన వ్యక్తి ఆత్మ ఆ రూపం దాల్చిందని నమ్ముతారు, అనారోగ్యం,

దురదృష్టకర సంఘటనలు చనిపోయిన వారి కుటుంబ సభ్యుల ఆత్మల కారణంగా దాపురించాయని నమ్ముతారు.

వీరు, గ్రామ గ్రామాన చిరు క్రైస్తవ వ్యతిరేక బృందాలను ఏర్పాటు చేస్తూ క్రైస్తవుల కదలికలను సమీక్షిస్తూ, సువార్తను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తరచుగా మిషనరీలను ఆటంకపరుస్తూ, వారిని పారద్రోలుతూ ఉంటారు. అయితే దేవుని కృప వలన ఈ అంతర్జాతీయ సరిహద్దులో ఉండే ఉద్రిక్త పరిస్థితుల మధ్య సైతం మన మిషనరీలు ఇప్పటివరకూ క్షేమంగానే ఉంటూ దైవ పరిచర్య చేస్తున్నారు. ఇక్కడ స్థానిక సువార్తికులు లేకపోయినప్పటికీ, స్వచ్ఛందంగా దైవ పరిచర్య చేసే ముగ్గురు స్వచ్ఛంద కార్యకర్తలు దైవ పరిచర్యలో మనకు సహాయం చేస్తున్నారు. ఇప్పటివరకైతే అతి కొద్ది మంది వ్యక్తులు మాత్రమే క్రీస్తును అంగీకరించారు.

**ప్రార్థనా అంశాలు:**

- సువార్త పరిచర్యకై రాంఫుర్‌లోని ప్రతీ గ్రామ ద్వారం తెరవబడుటకు.
- ఈ ప్రజా సమూహంలో ఉన్న మూఢనమ్మకాలు, ఆధ్యాత్మిక గ్రుడ్డితనాలు తీసివేయబడుటకు.
- ఎదురవుతున్న సవాళ్లన్నీ దైవ పరిచర్యలోని మెట్లుగా మారుటకు.
- భగత్ లందరూ నిజమైన దేవుని భక్తులు అవుటకు.
- విశ్వాసులందరూ మాదిరికర జీవితాలు జీవిస్తూ సమాజంపై గొప్ప ప్రభావం చూపేందుకు.
- సువార్త అవరోధకులందరూ క్రీస్తు కొరకు ధైర్యంగా నిలబడే సాక్షులుగా మారిపోవుటకు.
- క్రైస్తవ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరయ్యే వారందరూ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచగలుగుటకు.
- మన పరిచర్య ద్వారా నిర్వహించబడుతున్న ప్రార్థన, బైబిల్ పఠన-ధ్యాన కార్యక్రమాలలో పెద్దలు, యువ్వనస్థులు, స్త్రీలు ప్రార్థనా బృందం వారందరూ చురుకుగా పాల్గొనుటకు.
- 2025వ సంవత్సరానికి నిర్దేశించబడిన పరిచర్యా లక్ష్యాలను చేరుకోగలుగుటకు.

రాంఫుర్‌లో పరిచర్య చేస్తున్న శ్రీ జాన్ ఎజుంగ్ - శ్రీమతి లిబేని జామీ ల ను దేవుడు బలంగా వాడుకొనుటకు, వారి పిల్లలైనా కాలేబు - ఏంజెల్ లను దేవుడు ఆశీర్వదించుటకు.

**సంకలనం: శ్రీమతి మెర్సీ సెల్విన్**



# రక్త వర్ణ పుష్పం

2025 జాతీయ వైద్యుల దినోత్సవం- వైద్య వ్యవస్థలో డాక్టర్ల పాత్ర వెన్నెముక వంటిది. ఇతరుల్ని కాపాడుటకై వారు తమ జీవితాల్ని అంకితం చేస్తారు. వారి త్యాగాలు, అకుంఠిత దీక్ష, దయ, శిక్షిత వైద్య సేవలను గౌరవిస్తూ ప్రతీ సంవత్సరం జూలై 1వ తేదిన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటూ ఉంటాం, తద్వారా వ్యక్తుల సమాజ ఆరోగ్య సంరక్షణకై వారు చేస్తున్న అవిశ్రాంత కృషిని గుర్తు చేసుకుంటూ ఉంటాం. జీవన్మరణ పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్న వారికి, ఎంతో దయ - ఓర్పుతో వైద్య సేవలందిస్తూ సుదీర్ఘ సమయం పనిచేస్తూ, అత్యధిక ఒత్తిడికి లోనవుతూ ఉంటారు డాక్టర్లు. ఈ సందర్భంలో, ఆయా మిషన్ ఫీల్డ్‌లలో ఉన్న ప్రజానీకానికి, విశ్వాసులకు, మిషనరీలకు భౌతిక వైద్యంతో పాటు ఆధ్యాత్మిక ఆరోగ్య సంరక్షణా సేవలను అందిస్తున్న వైద్యులకు, ఇతర వైద్య సిబ్బందికి ఎఫ్ఎంపిబి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. వారు- ఆస్పత్రులలో, వైద్య శిబిరాల్లోనూ ఎంతో దయ - ప్రేమలతో అసంఖ్యాక జీవితాలకు నిరీక్షణను అందిస్తున్నారు. ద రెడ్ కార్నేషన్, వారు మంచి మనస్సుతో చేస్తున్న ప్రేమ త్యాగాలను ప్రతిబింబంగా నిలుస్తుంది. 2025 శీర్షికయైన, "మాస్కు వెనుక ఉన్న సంరక్షకుల సంరక్షణ కై" (బిహైండ్ ది మాస్క్: కేరింగ్ ఫర్ కేర్ గివెర్స్), చికిత్సకు మించి వారు సమాజానికి అందిస్తున్న నివారణోపాయాలు, ఆరోగ్య సూచనలు, భావోద్వేగాలకై సలహా సంప్రదింపులు.. వారు పోషిస్తున్న పాత్ర పై ప్రత్యేక దృష్టిని నిలుపుతుంది.

**ప్రార్థించండి:**

1. వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు అందులోని మెళకువలతో పాటు సేవా హృదయాన్ని కూడా పెంపొందించుకొనుటకు., 2. డాక్టర్లందరి సంపూర్ణ భద్రత - కాపుదలల కొరకు, 3. వ్యాధి నిర్ధారణ చికిత్సల్లో దేవుని నడిపింపు కొరకు, 4. పేద, అణగారిన వర్గాల పట్ల డాక్టర్లందరూ దయ కలిగి వైద్య సేవ చేయగలుగుటకు, 5. వారి కుటుంబాల్లో శాంతి సంతోషానందాలు వెల్లివిరియుటకు, 6. మరింత మంది డాక్టర్లు మిషన్ పరిచర్యలో భాగస్వాములగుటకు, 7. వారికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులు సోకకుండా ఉండుటకు, 8. వారు అనుభవిస్తున్న ఒత్తిడిని దేవుడు తీసివేయటం, 9. అనేకమంది మెడికల్ మిషనరీలు లేచుటకు, 10. జార్ఖండ్ ఆసుపత్రిలో వైద్య సేవలందించడానికై దేవుడు - పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, ఫార్మసిస్టులను అనుగ్రహించుటకు.

**సంకలనం: మెర్సీ సెల్విన్**( సమాచార విభాగం)

# బస్తీ దినోత్సవం




రెవ హిల్కియా గారి కుటుంబం, ఉత్తర భారతదేశంలో సువార్త అందని వారికి సువార్త అందించేందుకై తమనితాము ప్రత్యేక పరుచుకున్నారు. వారు 1971 జులై 23వ తారీఖున ఉత్తరప్రదేశ్‌లోని బస్తీని సందర్శించారు. అది ఎఫ్ఎంపిబి వారి ఉత్తర భారతదేశ పరిచర్యకు ప్రారంభంగా మారింది, తద్వారా మన సంస్థలో బస్తీ దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుంది. మొదట్లో ఓయం, సిలోన్ ఇండియా జనరల్ మిషన్‌ల వారితో భాగస్వాములై వీరు కరపత్రికలను పంచుతూ, గ్రామ పరిచర్య, సువార్తీకరణ చేస్తూ, జీపు బృందం వారితో కలిసి పరిచర్య చేస్తూ ఉండేవారు. తర్వాత కాలంలో బస్తీ, ఆన్-ద- జాబ్ మిషనరీ శిక్షణా కేంద్రంగా తయారయ్యింది. 1986 నుండి 1993 వరకు రెవ. విక్టర్ పకియా రాజు గారి కుటుంబం బస్తీ మరిముఖ్యంగా బన్సీ తదితర ప్రాంతాలలో సువార్త పరిచర్య, విబిఎస్ పరిచర్యలు చేస్తూ భవిష్యత్ మిషనరీలైన శ్రీ సరిత, డాక్టర్ రాంసూరత్ గార్లకు దిశానిర్దేశం చేస్తూ ఎఫ్ఎంపిబి పరిచర్యను బలోపేతం చేశారు. వారు బన్సీ లో చర్చిని నిర్మించారు మరియు పరిచర్యను విస్తరింపచేశారు. తర్వాతి కాలంలో రెవ. జాన్ స్టీఫెన్ గారు, శ్రీ ఓం ప్రకాష్ గారు, శ్రీ.పమ్ సోన్చిన్ గార్లు బస్తీ ని దాటి పరిచర్యను విస్తరింపజేశారు.

2023 నవంబరు నుండి టిఏయస్టిఈఈ శిక్షణ ద్వారా ఎంపిక చేయబడిన పెద్దలు, యవనస్థులపై దృష్టి సారించి రెండో తరం నాయకత్వ అభివృద్ధికై దృష్టి సారించడం జరిగింది. తద్వారా యవ్వనస్తుల ద్వారా ఆరాధనల నిర్వహణ, విబిఎస్ బృందాల ఏర్పాట్లు జరిగాయి మరియు బైబిల్ క్విజ్ పోటీలను నిర్వహించి ఆధ్యాత్మిక ఎదుగుదలకు కృషి చేయడం జరిగింది. అలాగే జాతీయ అంశాలు, వివిధ దురలవాట్ల బానిసత్వాలలో ఉన్న వారి కోసం ప్రత్యేక ప్రార్థనలను కూడా నిర్వహించడం జరుగుతోంది.

విశ్వాసులు ఎంతో చురుకుగా సువార్తీకరణ చేస్తూ అనేక కుటుంబాలను క్రీస్తు చెంతకు తీసుకొస్తున్నారు. విశ్రాంత సువార్తికులైన శ్రీ బుల్లైరాం గారు, వారి కుటుంబం మరియు పీటర్ హరిరాం గార్లు ఇక్కడి పరిచర్యకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారు.

సంఘస్థులు పరస్పర ప్రేమ, సహాయ సహకారాలను కలిగి జీవిస్తూ, చర్చి పపునర్నిర్మాణాలకై ఇతోధిక సహాయ సహకారాలు చేస్తూ ఉంటారు. ఎడతెగని నిరంతర ప్రార్థనలు, వాట్సాప్ ప్రార్థనలు కూడా కలిగి ఉండటమే ఇక్కడ పరిచర్యకు వెన్నెముకయై ఉంది.

**స్తుతించండి.**

- 2023 మార్చి నుండి ఉత్తరప్రదేశ్‌లో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులను బట్టి తగిన ప్రార్థనా స్థలాలు అందుబాటులో లేకపోవడంతో, మిషనరీలు ఆరాధన, ప్రార్థనలు నిర్వహించుకోలేకపోతున్నారు. అయితే కొద్ది నెల క్రితం పురుష మిషనరీలు, సువార్తికులు 2 రోజుల ఉపవాస ప్రార్థనకై ఒక ప్రదేశంలో కూడిక నిర్వహించుకోగలిగారు.
- మన దేశంలో శాంతి నెలకొనాలనే ఉద్దేశ్యంతో కురియార్, బడేబాన్ సంఘాల చర్చిలలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.
- పడియాపార్ కు చెందిన అంగిత, దైశ్యాద్ కు చెందిన రేఖలకు దురాత్మ కబంధ హస్తాల నుండి విడుదల లభించింది.

- ✦ కురియర్ గ్రామ అర్జున్‌కు షుగర్ స్థాయిలు 650 కు చేరుకోగా సరైన సమయంలో చేసిన ప్రార్థన, అందించిన వైద్యం వలన అతని ఆరోగ్యం కుదుటపడింది.

**ప్రార్థనాంశాలు**

- ✦ బస్తీ మిషన్ ఫీల్డ్ స్వయం ప్రతిపత్తిని సాధించి మాదిరికర మిషన్ ఫీల్డ్‌గా మారుటకు
- ✦ ఉత్తర భారత దేశంలో బస్తీ - నిరంతర ఆత్మీయ ఎదుగుదల, నాయకత్వాభివృద్ధి, పరిచర్యలతో తన ప్రభావం చూపుటకు.
- ✦ బెల్ భరియా గ్రామ ప్రజలకు టిబి నుండి స్వస్థత కలుగుటకు
- ✦ సరిత భర్త శంభూనాథ్ మద్యపాన బానిసత్వం నుండి విడుదలకై
- ✦ టిఏఎఫ్‌టిఈఈ శిక్షణ చక్కగా కొనసాగుటకు.

– రెవ. మొంగ్వాయ్ ఫోం

# బస్తీ దినోత

# సమావేశం

## ఎఫ్ఎంపిబి అధ్యక్షులు, ఈసీఐ బిషప్ శ్రీమతి కత్తిరోలి మాణిక్యం మరియు మాల్టో తెగల నాయకులతో



జార్ఖండ్ రాష్ట్ర పరిచర్యలో, మరి ముఖ్యంగా మాల్టోల పరిచర్యలో ఈసీఐఎఫ్-ఎఫ్ఎంపిబి పరిచర్యల భాగస్వామ్యం ఎంతో కాలంగా కొనసాగుతూ ఉంది. 2005వ సంవత్సరంలో, ఎఫ్ఎంపిబి వారు మాల్టో ప్రజా సమూహానికి చెందిన 468 చర్చిలను ఈసీఐ వారికి అప్పగించడం జరిగింది. అప్పటి నుండి మాల్టో ప్రజాసమూహం మధ్య జరిగే పరిచర్యలో ఘననీయమైన వృద్ధి జరుగుతోంది, అందునుబట్టి దేవునికి స్తోత్రములు. ఈ మధ్యనే, మాల్టోల మధ్య మరిన్ని చర్చిలు మరొక 5 పాఠశాలలు తెరవడం జరిగింది. అలాగే మాల్టో ప్రజానీకానికి చెందిన బిషప్. ఘన. రెవ పాత్రోస్ మాల్టో గారు రాజ్‌మహల్ డయోసెస్ బిషప్ పదవిని చేపట్టడం కూడా మాల్టోల మధ్య జరిగుతున్న పరిచర్యలో ఎంతో ఘనమైన అంశంగా నిలిచింది.

ఈ మధ్యనే చెన్నై మహానగరంలో, ఈసీఐ వారి విభాగమైన ఇండియన్ మిషన్ మూమెంట్ వారి స్వర్ణోత్సవ వార్షికోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా శ్రీ జాన్ సామ్యూల్ గారికి ఈసీఐ బిషప్ గారి నుండి ఆహ్వానమందింది. ఈ కార్యక్రమంలో, ఎఫ్ఎంపిబి వారు మాల్టో ప్రజానీకానికి చేసిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మాల్టో బృంద సభ్యులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

మాల్టో ప్రజలలో మార్పు, వారి సమాజ అభ్యున్నతియే హృదయ స్పందనయై ఉంది.




# జూలై
మంగళవారం

### పుట్టిన రోజు

అలియాకిం జెన, హరమోహన్ ప్రభుదాస్, జుబరాజ్ బర్ధన్, కె. హెన్రీ, శ్రీమతి దీపికా అలియాకిం, సంజయ్ కుమార్ జీరో, శ్రీమతి ప్రిన్సెస్ రోసిట్ట లక్ష్మణన్, శ్రీమతి జోతి నిర్మల పుష్పరాజ్, మనోజ్‌కుమార్ పాని, దినేష్ కుమార్, అరుణ్ ఘంట, శ్రీమతి ఊర్వసి దిగల్, శ్రీమతి జగదీశ్వరి బాలాజి

## జమ్ము

### నౌషేరా

#### షేక్ సుభానీ & ఎమి బాక్సా

ఇండియా-పాకిస్తాన్ మధ్య వారం రోజుల పాటు జరిగిన ఘర్షణలో మన విశ్వాసుల పై దైవిక రక్షణను బట్టి. రాత్రి పెట్రోలింగ్‌కు నియమించబడిన బింకీ దేవి భర్త పాకిస్తాన్ స్నైపర్ల నుండి కాల్పుల నుండి అద్భుతంగా తప్పించబడ్డాడు. తీవ్రమైన హింసాత్మకమైన పరిస్థితులు ఉన్న కన్యా గ్రామంలో కొత్త పరిచయం లభించినందుకు.

జరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా గ్రామాల్లో సువార్తను పంచుకోవడానికి ఉన్న అడ్డంకులను కొరకు. ఇటీవల ఒక దూడకు జన్మనిచ్చిన తన ఆవును కోల్పోయిన పింకీ దేవి కోసం. కాలారాం, ప్రదీప్ మరియు కుషి తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములను కనుగొనగలుగునట్లు. పల్యానా గ్రామానికి చెందిన ముఖేష్ కుమార్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. మద్యం మత్తులో భార్యను వేధించే సోను ఈ వ్యసనం నుండి విడుదల కొరకు. నౌషేరా గ్రామంలో ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలు మరియు గురు పూజలను శాశ్వతంగా నిషేధించబడునట్లు.

### రియాసి

#### డేవిడ్ అయ్యనార్ & మన్‌ప్రీత్ కౌర్

సరిహద్దు గ్రామాల వద్ద అల్లకల్లోల సైనిక ఘర్షణ సమయంలో మన విశ్వాసులకు మరియు మిషన్ కార్మికులకు ప్రభువు అద్భుత రక్షణ కోసం. పూని, అర్నాస్, కేరళ మరియు తిరింధ గ్రామాలలో సువార్త ప్రకటించబడటానికి. మలద్ మరియు తల వర గ్రామాలలోని గుజ్జర్ సమాజ ప్రజా సమూహం సువార్తకు మంచిగా స్పందిస్తున్నందుకు.

మా మిషనరీ తల్లి ఎస్తేర్ రొమ్ము క్యాన్సర్ నుండి మరియు భార్య మన్‌ప్రీత్ మైగ్రేన్, థైరాయిడ్ మరియు వెన్నుముక సమస్యల నుండి స్వస్థత కోసం. రియాసి ఫీల్డ్ సువార్త కోసం ద్వారాలు తెరువబడునట్లు. సువార్తను వినడానికి చాలా ఆసక్తి చూపే శక్తి దేవి కుటుంబం యొక్క ఆర్థిక అవసరాలను తీర్చబడడం కోసం. యుద్ధం కారణంగా తమ ఇళ్లను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ఓదార్పు మరియు వనరుల కోసం మరియు ప్రభుత్వం నిర్ణయించిన పరిహారం వారికి అందునట్లు.

## 2 జూలై

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

శ్రీమతి ప్రభ కమలి గాడ్విన్,
శ్రీమతి ఝురని పరిచ్ఛా బిపిన్
శ్రీమతి వసావ హన్సాథామస్‌భాయ్,

## ఉధంపూర్

### అరుణ్ ఘంటా & రేణు

బహిరంగ పరిచర్య, సత్సంగ్‌లు మరియు వ్యక్తిగత సువార్త ప్రచారం ద్వారా సువార్త విన్న వ్యక్తులను బట్టి. దనోరి గ్రామానికి చెందిన బల్బిల్ కుమార్ దురాత్మ బారి నుండి విముక్తి పొందాడు మరియు ఇప్పుడు అతని కుటుంబం మొత్తం చర్చికి హాజరవుతోంది. కొత్తగా పరిచయమైన రాజ్‌పుత్ సమాజానికి చెందిన జోగిందర్ సింగ్ కుటుంబం మరియు భగత్ ప్రజా సమూహంలోని విదుత్ కుమార్ కుటుంబాన్ని బట్టి. సోమేరాజ్ కుమార్ ఆరు నెలల కుమార్తె తీవ్రమైన అనారోగ్యం నుండి స్వస్థత పొందింది. ఇండో-పాక్ ఘర్షణ సమయంలో ఈ ప్రాంతంలోని విశ్వాసుల కుటుంబాలను ప్రభువు రక్షించాడు.

దురాత్మ ప్రభావానికి గురైన సెర్బాద్ గ్రామానికి చెందిన సంజయ్ సింగ్ మరియు దనోరి గ్రామానికి చెందిన బన్ను దేవి విముక్తి కొరకు. చేరుకోని 4 గ్రామాలలో విబిఎస్‌కు హాజరైన విద్యార్థులు తమ జీవితాల్లో యేసుక్రీస్తు జ్ఞానంలో ఎదగడానికి. ఉదయపూర్ ప్రాంతంలోని ప్రజలను బంధించే సాతాను శక్తుల నుండి విడుదల కొరకు. సువార్త వినేవారి రక్షణ కొరకు.

# హిమాచల్ ప్రదేశ్

## థానేధర్

### జెబర్సన్ & గాయత్రి

నాగరన్ చర్చిలో ఆరాధన సేవలను నిర్వహించడానికి బాధ్యతలు స్వీకరించిన దావన్‌ను బట్టి. దాదాపు 2 సంవత్సరాలుగా వెనుకబడిన మా విశ్వాసి లోకేష్ ప్రభువు వద్దకు తిరిగి వచ్చాడు. బైబిల్‌ను ఆసక్తిగా చదివి ఆరాధన సేవలలో పాల్గొనే కృష్ణుడు మరియు రాధను బట్టి.

విశ్వాసులైన యువ్వనస్తులు సమాజంలో ఆదర్శప్రాయమైన జీవితాలను గడపడానికి దేవుని సహాయం కోసం. కింగల్ మరియు నక్రాన్ గ్రామాల విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. ఇతర పాస్టర్లు మన విశ్వాసులను మభ్యపెడుతున్న స్వతంత్ర పాస్టర్ల కొరకు. ఈ ఫీల్డ్‌కు ప్రభువు నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులను లేవనెత్తడానికి.

## రెకాంగ్పియో

### శంకర్ & దుర్గా దేవి

దేవుని దయతో బుహేవ్ ప్రాంతంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభించబడింది. మా మిషనరీ యొక్క 6 సం॥రాల కుమారుడు పాఠశాల నుండి తిరిగి వస్తుండగా జారిపడి లోతైన లోయలో పడినప్పుడు ప్రభువు తన దయతో అతని ప్రాణాలను కాపాడాడు. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన 3 వ్యక్తులను బట్టి.

చర్చి ఆరాధనకు కొత్తగా వచ్చేవారు క్రీస్తును రక్షకుని అంగీకరించడానికి.. పిత్తాశయంలో వాపు నుండి మన విశ్వాసి సింఘూ స్వస్థత కోసం. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన ప్రేమ్ మరియు పాల్ బహదూర్ పశ్చాత్తాపం కోసం, 40 లక్షల అప్పుల్లో ఉన్న అర్జున్ మరియు అతని తల్లికి ప్రభువు ఒక మార్గాన్ని చూపించాలని.




## జూలై

గురువారం

### పుట్టిన రోజు

కె. కరుణాకరన్, శ్రీమతి ప్రిన్సెస్ నగోమి విక్టర్

## రాంపూర్

### డౌజౌపా గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

సువార్త దాదాపు 731 మందికి ప్రకటించబడింది. 4గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. తన ఇంటికి వెళ్ళేటప్పుడు పాము కాటు నుండి తప్పించబడిన శ్రుష్టి. చాలా మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న రుంజా దేవి తన అనారోగ్యానికి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లలేని స్థితిలో ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. గత నెలలో పరిచర్య ద్వారా మాకు 6 కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. బేబీ సార్య కొన్ని భయాల కారణంగా రాత్రంతా అరుస్తూ ఉండేవాడు మరియు ప్రార్థన సమావేశంలో ప్రార్థించగా అతని భయాల నుండి విముక్తి పొందాడు. డౌజౌపా మరియు అతని కుమారుడు శామ్యూల్ స్కూటర్ ప్రమాదానికి గురైనప్పుడు చిన్న గాయాలతో తప్పించుకున్నాడు.

కొత్తగా రక్షణ పొందినవారు తమ విశ్వాసంలో ఎదగాలని. గత 2 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న సంజయ్ స్వస్థత పొందాలని. షేర్సింగ్ మరియు అజయ్ డయాబెటిస్ నుండి స్వస్థత పొందాలని. శశి ఉదర క్యాన్సర్ నుండి స్వస్థత పొందాలని. శ్యామ్ సుందర్ తగిన విశ్వాస జీవిత భాగస్వామిని పొందాలని. బహిరంగ విశ్వాస ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న వర్ష, శాంత రీటా, లక్ష్మీ, ప్రకాష్, మీనా ఠక్కూర్, దివ్య, ప్రేమలత మరియు ఆమె భర్త దోబురామ్ కోసం. ఫెతు దేవి, బృష్టి దేవి, తున్ని దేవి, భల్వంత్ మరియు అతని కుటుంబం తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని.

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ & సంగీత జెసింత

430 మంది సువార్త విన్నారు. పరిచర్య కోసం ఎఫ్ఎంపిబి అందించిన బైక్‌ను బట్టి. హింసల మధ్య నెర్వా ఫీల్డ్‌లో పరిచర్యలో దేవుని నడిపింపు మరియు సహాయం కొరకు.

నెర్వా ఫీల్డ్‌లోని విశ్వాసులు హింస, భయాన్ని అధిగమించి ఆరాధన సేవకు హాజరు కావాలని. అటల్ గ్రామానికి చెందిన అనిల్ మరియు భూత్ గ్రామానికి చెందిన మోహన్‌లాల్ కుటుంబం తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి సిద్ధపడునట్లు. భరణి, భంగల్ మరియు అతుల్ చర్చిలలోని సంఘాల పునరుజ్జీవం కోసం. సువార్త ప్రకటన కోసం తమ గ్రామాలను రాకుండా కొన్ని గ్రామాలలో నిరోధిస్తున్నందు ప్రభువు తెరిచిన ద్వారాలను తెరచునట్లు మరియు ఈ పరి స్థితుల్లో జ్ఞానయుక్తంగా పరిచర్యలో ముందుకు కొనసాగునట్లు.




# జూలై

శుక్రవారం

### పుట్టిన రోజు

శ్రీమతి లౌడ్సి డైలస్ అరుల్‌మోని, సత్యప్రకాష్,
శ్రీమతి అమోజిత బినిత్ ప్రసాద్

# పంజాబ్

## బుధ్లాడ

### ప్రతాప్ రహాంగ్ & రష్మి ప్రవా

దేవుని దయతో సత్సంగ్ సమావేశాలు దష్లియా, దండోలి, దల్వాడి, మంథిపెడ మరియు బాలోట్ బస్తీ ప్రాంతాలలో జరిగాయి. పిరోక్ కలాన్ మరియు హరిగర్ బస్తీ ప్రాంతాలలో జీసస్ ఫిల్మ్ ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రదర్శించబడింది. క్రైల్, హరిగర్ మరియు దష్లియా గ్రామాల ప్రజలు సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నారు. మన్‌ప్రీత్ కౌర్ దుష్టశక్తుల ఆక్రమణ నుండి విముక్తి పొందింది. మా స్వచ్ఛంద సేవకురాలు సుదేష్ రాణి తన సొంత భూమిని కొనుగోలు చేయగలిగింది.

మా స్వచ్ఛంద సేవకుడు జస్పాల్ సింగ్ తల్లి గుండె జబ్బు నుండి స్వస్థత కోసం. పిత్తాశయంలో వాపుతో బాధపడుతున్న ఆరాధనకు స్వస్థత కోసం. మా స్థానిక సువార్తికుడు రాంసింగ్ భార్య కరంజీత్ కాళ్ళలో తీవ్రమైన నొప్పి కారణంగా నడవలేకపోతున్నందున ప్రభువు ఆమెను స్వస్థపరచునట్లు. మైగ్రేన్ తలనొప్పితో బాధపడుతున్న మా మిషనరీ భార్య రేష్మి పూర్తి స్వస్థత కోసం.

## అమృత్‌సర్

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

2 కొత్త గ్రామాలలోని 150 మందికి సువార్త ప్రకటించబడింది. నిమ్మా కౌర్ దురాత్మ బారి నుండి విడుదల పొందింది. మా చర్చి ఎల్డర్ బోహర్ సింగ్ మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందారు. భారతదేశం-పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ సమయంలో సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్న మా విశ్వాసులకు దేవుని కృప ద్వారా రక్షణ లభించింది. పాఠశాలకు వెళుతున్నప్పుడు పిడుగుపాటుకు గురైన మా విశ్వాసి కుమార్తె స్పృహ కోల్పోయి దైవిక రక్షణ ద్వారా తన జీవితాన్ని తిరిగి పొందింది. సువార్తకు సానుకూలంగా స్పందిస్తున్న అరోమా, నీతు, నిషు, పూజ మరియు డానిష్ కోసం.

మానసిక సమస్యలతో బాధపడుతున్న మన కొత్త విశ్వాసి రాజిందర్ సింగ్ కొరకు. తీవ్రమైన అప్పుల్లో చిక్కుకున్న అరోమా మరియు ఆమె కుటుంబం కొరకు. విశ్వాసంలో వెనుకకు వెళ్ళిన లక్కీ, ఆసిష్, బిందు, థోమా మరియు రాణి కుటుంబాల కొరకు. ఆరాధన సేవను నిర్వహించడానికి ఖాసా గ్రామంలో తగిన ఇల్లు దొరకడం కోసం. మన విశ్వాసులు భోలా సింగ్ మరియు రోషన్ సింగ్ వారి మద్యపాన వ్యసనాన్ని విడిచిపెట్టునట్లు. ఖాసా, భాల్, కలాన్, గాంధీనగర్ మరియు చిన్నా గ్రామాలలో నిర్వహించబడే సత్సంగ్ కార్యక్రమాలు కొరకు.

## 5 జూలై
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి పుష్పాంజలి ధృబరాజ్, శ్రీమతి నీల హన్స్‌డా ముర్ము, శ్రీమతి మేదంకి శ్రీనివాస రావు, శ్రీమతి దేవిరాణి జయబీర్ సింగ్, శ్రీమతి సుబిల వినుు, శివశంకర్, శ్రీమతి కిరణ్ దేవి అఖిలేష్, శ్రీమతి దిగుమర్తి ప్రశాంతి అనిల్, శ్రీమతి ప్రమీల సింగ్ లిమ్మా, హన్నాసింగ్

## మలౌట్

### స్టీఫెన్ & శివగామి

అనేకులకు సువార్త ప్రకటించబడింది. ఫరీద్‌కోట్‌లోని లీడర్‌షిప్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ప్రాంతీయ సమావేశంలో 10 మంది యువకులు పాల్గొన్నారు. పిల్లల శిబిరం, యువత సమావేశం మరియు రెండు మహిళా శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. రాజస్థాన్‌కు కాలానుగుణంగా పని కోసం వెళ్ళిన విశ్వాసులలో కొందరు ఆర్థికంగా ఆశీర్వదించబడ్డారు మరియు వారు చర్చి కోసం మైక్రోఫోన్‌లను కొనుగోలు చేశారు. బాండీ గ్రామంలో కొత్త పరిచయాన్ని బట్టి.

గ్రామాల్లో సువార్త విన్నవారి రక్షణ కొరకు. మహిమా పూర్జ్, సేకా కలన్, బారు మరియు సాహిబ్‌చంద్ గ్రామాలలో సువార్త ప్రకటను ద్వారాలు తెరువబడునట్లు. దురాత్మదాడి నుండి సందీప్ మరియు జస్ప్రీత్ విముక్తి కోసం. 5 ప్రదేశాల్లో నిర్వహించిన విబిఎస్‌కు హాజరైన పిల్లల జీవితాల్లో మార్పు కొరకు. కోత్‌బాయి గ్రామంలో మంత్రవిద్యలో పాల్గొన్న 33 మంది వ్యక్తులు యేసుక్రీస్తు శక్తి ద్వారా విముక్తి పొందాలని. కోత్‌బాయి గ్రామంలో మన విశ్వాసుల రక్షణ కోసం మరియు బాండీ గ్రామంలో ఒక చిన్న ప్రార్థన గుంపు ప్రారంభించునట్లు.

## బర్నాలా

### బిధాన్ హన్స్‌డ & పన్సురి మోహ్లిన్

2 జీసస్ ఫిల్మ్ ప్రదర్శనలను బట్టి. మహిళలు మరియు పిల్లల సమావేశం మరియు ఔట్రీచ్ సత్సంగ్ విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందిన 20 ఏళ్ల యువకుడు బస్తీ తప్తి మండిని బట్టి. ఫ్రాక్చర్ మరియు తీవ్రమైన గాయంతో బాధపడుతున్న మోనా రవి ప్రార్థనలకు ప్రతిస్పందనగా బాగా కోలుకున్నాడు. ధనులాకు చెందిన బబ్లూ సింగ్ తన తల్లిదండ్రుల ప్రార్థనలకు ప్రతిస్పందనగా ఉద్యోగం పొందాడు,

మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న సునీతా రాణికి శస్త్రచికిత్స ద్వారా స్వస్థత చేకూరాలని. మోనా అత్తగారు తీవ్రమైన మధుమేహం కారణంగా మరణించగా కుటుంబ ఓదార్పు కొరకు. యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న రేణు కుటుంబంలోని 4 గురు సభ్యుల కోసం మరియు తరచుగా అనారోగ్యానికి గురయ్యే రేణు కుమార్తె రచన స్వస్థత కొరకు. తర్సీం, రీతు, సుమన్, బేబీ, అభిషేక్, కరణ్ మరియు సన్నీ తగిన విశ్వాస జీవిత భాగస్వాముల ను పొందుకునేటట్లు. తరచుగా అనారోగ్యానికి గురైె మన మిషనరీ బిధాన్ 4 నెలల కుమారుడు శరీరంలో వ్యాధి నిరోధకత పెరుగునట్లు.

## 6 జూలై

ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి మెబెల్ ఫ్లారెన్స్ శామ్యూల్, శ్రీమతి టెక్కం సంగీత సునీల్ కుమార్, శ్రీమతి సలోమి హన్స్డా లుబిన్

## మాన్సా

### డెబ్రతో బిశ్వాస్ & మన్నా సింగ్

2 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 6 కొత్త కుటుంబాలు విశ్వాసుల గుంపులోకి చేర్చబడ్డాయి. వివిధ పరిచర్యల ద్వారా 770 మంది సువార్తను విన్నారు. సువార్త ప్రకటించబడిన 2 కొత్త గ్రామాలైన చానే వాలే మరియు దిన్‌గఢ్‌ను బట్టి మరియు సువార్త వినడానికి ఆసక్తి చూపిన 2 కొత్త కుటుంబాలను బట్టి. బహిరంగంగా తమ విశ్వాసాన్ని అంగీకరించిన 7 గురు వ్యక్తులను. దురాత్మప్రభావంతో బాధపడుతున్న పాలకి గ్రామానికి చెందిన ఉకిల్ సింగ్ మరియు అతని కుటుంబం ప్రార్థనల ఫలితంగా విముక్తి పొందారు. ఇప్పుడు వారు క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతున్నారు. వీపులో కణితితో బాధపడుతున్న బల్జిత్ కౌర్ శస్త్రచికిత్స ద్వారా స్వస్థతను పొందుకుంది. 55 ఏళ్ల శిల్పా కౌర్‌ను ప్రభువు అద్భుతంగా రక్షించాడు మరియు ఆమె కుటుంబం నుండి దూరంగా ఉన్నప్పుడు ఆమె పని ప్రదేశంలో గుండెపోటుకు గురైంది.

ఈ విద్యా సంవత్సరంలో 1200 మందికి సువార్తను పంచుకునే దర్శనం కోసం. విబిఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమం కోసం. ఈ పరిచర్య ద్వారా చాలా మంది పిల్లలు ప్రయోజనం పొందారు. రింకు సింగ్ మద్యపాన వ్యసనాన్ని విడిచిపెట్టి కుటుంబం క్రీస్తులో ఎదగడానికి. పాలక్కి గ్రామానికి చెందిన ఉకిల్ సింగ్ సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందటానికి. జూన్ నెలలో వరి సాగు విజయవంతం కావడానికి. వలస పని కారణంగా చర్చికి దూరంగా ఉన్న కాలంలో విశ్వాసులు దేవుని దృష్టిలో తమను తాము పవిత్రంగా ఉంచుకోవడానికి. మన స్థానిక సువార్తికుడు సత్పాల్ మాసిహ్ కుమారుడు పంజాబ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలలో బాగా రాణించునట్లు.

## ఉత్తరాఖండ్

## కిచ్చా

### బిభాబా పానీ & బిథికా నాయక్

సమీపంలోని గురుద్వారా నుండి వస్తున్న వ్యతిరేకతల మధ్య కూడా విశ్వాసులు ఆత్మీయంగా ఎదుగుతున్నారు. శరీరంలో ఎక్కువగా షుగర్ లెవల్స్‌ను స్వస్థత పొందిన దీపక్ కుమార్తె. టిబి ఇన్ఫెక్షన్ నుండి కోలుకుంటున్న జస్వందర్. సంజన గ్రామానికి చెందిన సంజు పక్షవాతం నుండి స్వస్థత పొందారు. సమాజ భయం మధ్య కూడా ప్రార్థన సమావేశం నిర్వహించడానికి తమ ఇంటి తలుపులు తెరిచిన అమన్ కుటుంబంను బట్టి. మిషనరీ కుమారుడు జేమ్స్ టైటస్ తన ఇంటర్న్‌షిప్ తర్వాత ఒక చిన్న కంపెనీలో ఉద్యోగం పొందాడు.

డోరెడామ్‌లో ఆరాధనకు తగిన స్థలం కోసం. విశ్వాసులు తాము నివసించే సమాజం నుండి హింసకు భయపడి ఆరాధనకు కూడుకోడానికి తమ ఇళ్లను తెరవడానికి భయపడుతున్నారు. కెర్బల్ సింగ్ మరియు అతని కుటుంబం క్రీస్తును రక్షకుడిగా అంగీకరించునట్లు. నాదెలి గ్రామ ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకొనునట్లు. లక్విందర్ కౌర్ కుటుంబానికి దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు. పేదరికం మరియు అజ్ఞానం నుండి బయటపడటానికి మరియు వారి పిల్లల మంచి భవిష్యత్తును పొందటానికి ప్రభువు మన విశ్వాసులను ఆశీర్వదించునట్లు

## 7 జూలై
సోమవారం

### *పుట్టిన రోజు*

శ్రీమతి జనె అమృత ఇర్రెపిచ్చై, చిత్తరంజన్ టాండీ, దీపార్తన, శ్రీమతి దీపికా రాణి పాని

## మల్దన్‌చౌర్

### శిశు పాల్ & అనిత

3 గ్రామాలలో సువార్త ప్రకటించబడగా అనేకులు సువార్తను విన్నారు. వారిలో కొందరు ప్రభువైన యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. సందీప్ మరియు సుమర్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. జీవన్ మరియు యోగేష్ట్ ఉద్యోగం పొందగలిగారు. అంచు మరియు అంచీల్ ఆర్థరైటిస్ నుండి స్వస్థత పొందారు.

పిరుమదర గ్రామంలో శుక్రవారం సత్సంగ్ సమావేశం తిరిగి ప్రారంభించబడింది. ప్రతాప్‌పూర్ మరియు ధనోరి గ్రామాలలో కొత్త పరిచయాలను బట్టి. దీపో, సుమిత్రో మరియు సుమన్‌కు సాతాను దాడుల నుండి విముక్తి కోసం. అజయ్, గెత, ప్రతాప్ సింగ్, సూరజ్, రాజ్‌కూర్, శారదా మరియు ఇంద్రపాల్ రక్షణ కోసం.

## హర్యాన

## తోషం

### అజయ్ బర్డే & షైతుల్

జరిగిన మహిళల ప్రార్థన సమావేశం, పిల్లల బైబిల్ క్లాస్, సత్సంగ్ సమావేశాలను బట్టి. విశ్వాసుల కుటుంబం సమావేశాలలో అనేకులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. దేవాస్ నగర్‌కు చెందిన విశ్వాసి ముగేష్ మంచి ఉద్యోగం సంపాదించగలిగాడు.

ముఖేష్ కుమారుడు 18 ఏళ్ల రోహిత్ పశ్చాత్తాపపడి తల్లిదండ్రులకు విధేయతతో మరియు ప్రభువు పట్ల భయంతో జీవించడం కోసం. విశ్వాసుల సాక్ష్య జీవితాల ద్వారా చాలామంది ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకోవడం కోసం. గత రెండు నెలలుగా భర్తతో విడిపోయి జీవిస్తున్న సున్నీ భార్యలో మార్పు కొరకు.

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపికా రేఖ

సువార్తపై ఎక్కువ ఆసక్తి చూపే గుమ్వార్, రాజ్‌పుత్, నాయక్, రైసిక్కియార్ మరియు దానక్ ప్రజా సమూహాలను బట్టి. దేవుని దయతో వాల్మిగి కమ్యూనిటీకి చెందిన మంగాత్రం జ్ఞాపకార్త కూడికలో సువార్త విన్న హర్యానా, రాజస్థాన్ మరియు పంజాబ్ ప్రాంతాలకు చెందిన బంధువులను బట్టి స్తుతిస్తూ వారి రక్షణ కొరకు.

విశ్వాసులు, మహిళలు మరియు చర్చి పెద్దల శిక్షణ సమావేశాలు మరియు దబావలి ప్రాంతంలో నిర్వహించబడే సోల్ విన్నర్స్ శిబిరం ఫలవంతంగా ఉండేందుకు. తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నవారికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి. కడుపులో కణితి మరియు తరచుగా వచ్చే అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరుతున్న సుఖ్‌దేవ్ పూర్తి స్వస్థత కోసం. మా మిషనరీ భార్య మరియు కొడుకు వారి అనారోగ్య సమస్యల నుండి నుండి స్వస్థత కోసం.

**8 జూలై**
మంగళవారం

*పుట్టిన రోజు*

సి. బ్రైట్ జయకుమార్, బిదూష్ కుమార్ నాయక్, శ్రీమతి ప్రభాసిని పవన్ కుమార్

# రాజస్థాన్

## తపుకర

### డేనియల్ మార్వెల్‌రాజ్ & జెబసీలి

సునీత అనే రహస్య విశ్వాసి తన సోదరి కవితకు ప్రభుత్వ ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రార్థిస్తూ ఉండేది. ప్రభువు ఆమె ప్రార్థన విని, కవితకు ఎటువంటి డొనేషన్స్ ఇవ్వకుండానే ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆశీర్వదించాడు. కొత్తగా పరిచయమైన మంగళ్ కుమార్తె రీటా వివిధ చికిత్సల వలన ఎటువంటి నివారణ లేకుండా హెమటేమిసిస్‌తో బాధపడుతోంది, చివరకు విశ్వాసుల ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందింది. విశ్వాసి సోను యొక్క ఒక సంవత్సరం పాప వేడి పానీయం చిందటంతో తన వేళ్లను కాల్చుకుంది మరియు తీవ్రంగా గాయపడగా ప్రార్థనలకు ప్రతిస్పందనగా పూర్తి స్వస్థతను పొందింది. రేఖ మరియు అనిత కుటుంబాలను ప్రభువు పిల్లలతో ఆశీర్వదించాడు. ఆకస్మిక తుఫాను మరియు ఉరుము కారణంగా పొలాలు మరియు ఇళ్లకు నష్టం వాటిల్లినప్పటికీ, ప్రభువు మన విశ్వాసులను అన్ని ప్రమాదాల నుండి రక్షించాడు.

వ్యతిరేకతల వలన విశ్వాసులు తమ విశ్వాసం నుండి వెనుకకు జారకుండా మరింతగా ఆత్మీయంగా బలపడునట్లు. పశ్చాత్తాపపడి రక్షింపబడటానికి వ్యతిరేకించే వారి కోసం. గొంతు ఇన్ఫెక్షన్‌తో ప్రతి నెలా బాధపడుతున్న మన విశ్వాసి గుడియా యొక్క 7 సం॥రాల కుమార్తె యొక్క పూర్తి స్వస్థత కోసం. కాలేయం మరియు పిత్తాశయం వాపు మరియు మూత్రపిండాల వ్యాధి నుండి హన్స్‌రాజ్ స్వస్థత కోసం.

## హనుమాన్‌ఘర్

### ముధవతు రాజు & భూక్యా ఝాన్సీ

కంపెనీలో రాత్రి షిఫ్ట్‌లో పనిచేస్తున్న విశ్వాసులు ఆకస్మికంగా పేలుడు సంభవించినప్పుడు ప్రభువు వారి ప్రాణాలను అద్భుతంగా కాపాడారు. మా విశ్వాసి సోదరుడి కుమారుడు చివరి క్షణంలో వివాహం చేసుకోవడానికి నిరాకరించడంతో అతని తండ్రి మద్యం సేవించాడు. ఆదివారం ఆరాధన అనంతరం కౌన్సెలింగ్ తర్వాత, అతను వివాహం చేసుకోవడానికి అంగీకరించాడు మరియు అవిశ్వాసుల మధ్యలో దేవుని నామం మహిమపరచబడింది. మా ఫీల్డ్‌లోని 8 మంది యువకులు ఒక సంవత్సరం బైబిల్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు.

మెదడు క్యాన్సర్‌తో బాధపడుతున్న కొత్తగా పరిచయమైన పూజకు వైద్యం మరియు స్వస్థత కొరకు. తన కుటుంబ సమస్య కారణంగా తన విశ్వాసంలో వెనక్కి తగ్గిన కిషన్ సింగ్ ప్రభువు వైపు తిరిగి వచ్చునట్లు. చాలా సంవత్సరాలు ప్రయత్నించిన తర్వాత కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందలేకపోయినందున మదన్ సింగ్ నిరాశకు గురవుతున్నాడు. జార్జ్, అజయ్ మరియు నిర్మల్ వారి జీవనోపాధి కోసం ఉద్యోగం పొందడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు ఫలించునట్లు. వివిధ ప్రజా సమూహాల కోసం – జాట్ సిఖ్, రాయ్ సిఖ్, మజ్బీ సిఖ్, రాందిసా, బవాలీ సిఖ్, అరోరక్, నాయక్, సోని, డాన్ ప్రజా సమూహాలకు సువార్తను పంచుకోవడానికి ద్వారాలను తెరవబడునట్లు.

**9 జూలై**

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## గంగానగర్

### బినోత్ & సోంప్రమరీ, అమృత్ బోదర్ & మార్తా

దురాత్మబారి నుండి విముక్తి పొందిన సందీప్ కుమార్. మీరా బాయికి మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. భజిందర్ కుటుంబం ఒకరితో ఒకరు రాజీపడి శాంతియుతంగా జీవిస్తున్నారు. గుడ్డీ బాయికి కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభువు సహాయం చేశాడు. సువార్తను స్వేచ్ఛగా ప్రకటించడానికి ప్రభువు మనకు ద్వారాలు తెరిచి ఉంచునట్లు. అనారోగ్యంతో బాధపడుతున్న శాంతి బాయి స్వస్థత కొరకు. బలిజిందర్ కౌర్ కుటుంబాన్ని దేవుడు బిడ్డతో ఆశీర్వదించునట్లు. సురేందర్ మరియు హనుమాన్ కుటుంబాలు ఆరాధనకు క్రమంగా తప్పకుండా హాజరు కావాలని. అధిక మధుమేహంతో బాధపడుతున్న మరియు బ్రెయిన్ స్ట్రోక్ నుండి కోలుకుంటున్న మా మిషనరీ బినోత్ ప్రభువులో బలాన్ని పొందాలని.

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

5 గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మా చర్చి పెద్ద రంజిత్ కుమారుడు మరియు కుమార్తె వివాహాలు ఎటువంటి వ్యతిరేకత లేకుండా క్రైస్తవ పద్ధతిలో జరిగాయి. మా సువార్తికుడు మోహన్ కోడలు ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది. మా విశ్వాసుల 24 మంది పిల్లలు రాజస్థాన్‌లో 10 వ మరియు 12 వ బోర్డు పరీక్షలలో మంచి మార్కులు సాధించారు. పక్షవాతంతో బాధపడుతున్న బాఘురాం పూర్తిగా స్వస్థత పొందాడు.

జూన్‌లో 5 ప్రదేశాలలో నిర్వహించిన విబిఎస్‌కు హాజరైన పిల్లలు యేసుక్రీస్తు విశ్వాసం మరియు జ్ఞానంలో ఎదగడానికి. హింస కారణంగా త్లావియావాడ మరియు ప్రయుగియాపడ సంఘాలలోని వెనుకబడిన ప్రజలు పశ్చాత్తాపపడి విశ్వాసంతో ప్రభువు వైపు తిరిగి రావడానికి. గర్భస్రావాలయ్యెన లీలా మరియు సోనియా కొరకు. ఫల్సియా, ఓగ్నా మరియు గోగుండ తాలూకాలలో పరిచర్యకు తలుపులు తెరవబడుటకు. రాజస్థాన్‌లోని భిల్ ప్రజా సమూహంలో స్థిరమైన విశ్వాసం మరియు పునరుజ్జీవనం కోసం.

## అజిత్‌ఘర్

### జైబీర్ సింగ్ & దేవి రాణి

మా పరిచర్యలో భాగంగా మేము సందర్శించిన కొత్త గ్రామంలో దేవుడు అందించిన ఒక కొత్త పరిచయం బట్టి. కోసం. లలిత యొక్క 9 సం॥రాల కుమారుడు హిమాన్షు అతని దుష్ప్రవర్తనను మందలించగా అతడు మధ్యాహ్నం కోపంతో ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. కుటుంబం అతని కోసం ప్రార్థిస్తూ తీవ్రంగా వెతకగా సమీపంలోని రైల్వే స్టేషన్‌లో రాత్రి ఆలస్యంగా అతన్ని సురక్షితంగా కనుగొనడానికి ప్రభువు సహాయం చేశాడు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న హంస ప్రార్థనల వలన స్వస్థత పొందింది.

చాలా అప్పులతో బాధపడుతున్న మరియు తన అప్పులు తీర్చడానికి తగినంత మంచి ఉద్యోగం దొరకని విశ్వాసి చెత్రం కోసం. ఆమెను అప్పుడప్పుడు హింసించే దురాత్మ ప్రభావంతో బాధపడుతున్న ప్రేమ్ విముక్తి కోసం. గత నెలల్లో విబిఎస్‌కి హాజరైన పిల్లలు వారి విశ్వాసంలో ఆధ్యాత్మికంగా ఎదగడానికి.

10 జూలై
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి దేవిక కిరుబా కుల్లు, శ్రీమతి బినిత టొప్పొ పౌలస్, మల్ల విద్యాసాగర్, జగ్మోహ్ సింగ్

# ఉత్తరప్రదేశ్

## రానియా

### అనిల్ కుమార్ కవిత

వరాజోర్ చర్చిలో నిర్వహించిన మహిళా శిక్షణా కార్యక్రమానికి దాదాపు 45 మంది మహిళలు పాల్గొన్నారు. నరంజన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌లో 35 మంది పిల్లలు హాజరయ్యారు. తరచుగా మూర్ఛపోయే మరియు కాళ్ళు, చేతుల్లో తిమ్మిరితో బాధపడే యువకుడైన సోను ప్రార్థనల కారణంగా పూర్తి స్వస్థతను పొందాడు.

దురాత్మబారి నుండి సంగీత విడుదల కొరకు. సుర మరియు కాత్రా గ్రామాల కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. మన విశ్వాసులు మభ్యపెడుతున్న వారి నుండి కాపుదల కొరకు. చర్మ వ్యాధితో బాధపడుతున్న మన మిషనరీ కుమార్తె జెస్లీ ప్రభువు నుండి స్వస్థత పొందాలని.

## పోఖ్రాయన్

### శాంత కుమార్ & జిన్సీ

కిరియాన్‌పూర్ గ్రామంలో దేవుని కృపతో కొత్తగా ఒక డే కేర్ సెంటర్ స్థాపించబడింది. నట్ కమ్యూనిటీకి చెందిన చాలామంది యువకులు నిర్వహించిన ఆధ్యాత్మిక సమావేశంలో పాల్గొని దేవుని వాక్యాన్ని విన్నారు. నిర్వహించిన విబిఎస్‌లో 115 మంది పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారు. ఇటుక బట్టీ కర్మాగారాల్లో పనిచేసే బిహారీ ప్రజలు సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నారు. నట్ కమ్యూనిటీకి చెందిన అంకజ్ మరియు శివం తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి తమిళనాడులోని నజరేత్ పాలిటెక్నిక్‌లో సీటు పొందగలిగారు.

డే కేర్ సెంటర్‌లోని ఉపాధ్యాయులు అమన్ మరియు కాజిల్‌కు దైవిక జ్ఞానం కోసం. వంటవారు సరస్వతి మరియు గీత ప్రభువుచే ఆశీర్వదించబడాలని. ప్రభువు కోసం గొప్ప నిబద్ధతతో పనిచేసే చర్చి ఎల్డర్ రాజ్‌కుమార్‌పై ఆశీర్వాదం కోసం. మాట్లాడని మరియు వినలేని గాయత్రి స్వస్థత కోసం. పోఖ్రాయాన్ చర్చి ప్రాంగణంలో కమ్యూనిటీ శిక్షణా కేంద్రం నిర్మాణం పునఃప్రారంభించబడాలని. అన్ని డాక్యుమెంటేషన్ పూర్తి కావడానికి మరియు పోఖ్రాయాన్ చర్చి భూమి రిజిస్ట్రేషన్ పత్రాలను లక్నో డియోసెస్ నుండి పొందునట్లు.




**జూలై**
శుక్రవారం

*పుట్టిన రోజు*
టి. పాల్ సంపత్

## భర్తనా

### రాజన్ & జెబమలర్

తుఫాను వలన ఇంటి పైకప్పు కూలిపోయినప్పుడు మా స్థానిక సువార్తికుడు మరియు అతని తల్లి రక్షించబడ్డారు. విశ్వాసుల కుటుంబ శిబిరం ఆశీర్వాదకరంగా జరిగింది. సింబల్ మూర్ఛవ్యాధి నుండి మరియు బాబురాం 15 సంవత్సరాలుగా అనుభవిస్తున్న నొప్పి నుండి పొందిన స్వస్థతను బట్టి. యోగేంద్ర మరియు సర్వేష్ మద్యవ్యసనం నుండి మరియు సనమ్, హీరాపాదిక్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి కోసం. సునీప్ కుటుంబం ఒక వివాహ వేడుకలో అనుకోకుండా వంట నూనెకు బదులుగా డీజిల్ పోసినప్పుడు సంభవించిన అగ్ని ప్రమాదం నుండి ప్రభువు అందరిని కాపాడారు.

మూత్రపిండాల వ్యాధికి రెండు శస్త్రచికిత్సల తర్వాత క్యాన్సర్‌తో బాధపడుతున్న కుంధి స్వస్థత కోసం. కుష్బు, ప్రియ, సంజు, సంగీత మరియు అర్జీ సుఖప్రసవం కొరకు. చాలా కాలంగా వివాహం కోసం ఎదురుచూస్తున్న మన క్రైస్తవ యువకులు దేవుని చిత్తంలో వివాహం జరుగునట్లు. మెడ ప్రాంతంలో సిరల్లో బ్లాక్ ఉన్న నీలు మరియు కాలేయ క్యాన్సర్ నుండి అవనీష్ స్వస్థత కోసం. గత 5 సం॥రాలుగా తన ఆహార వాహికలో కణితితో బాధపడుతున్న హర్షబాబు స్వస్థత కొరకు.

## అస్సాం

## గోహ్‌పూర్

### నాథన్ కుమార్ నిరుపోమా ఖోస్లా

కుతుం గ్రామంలో రాత్రి సమావేశం నిర్వహించబడింది. నది ఒడ్డున ఉన్న బోర్తములి వద్ద బిలీవర్స్ క్యాంప్ గొప్ప ఆశీర్వాదకరంగా జరిగింది. నిర్వహించిన పిల్లల సమావేశంలో 40 మంది పిల్లలు పాల్గొన్నారు. చకల చర్చిలో చర్చి పెద్దల శిక్షణ మరియు రాజబోరిలో 24 మంది మహిళలు హాజరైన మహిళా సమావేశం ఆశీర్వాదకరంగా జరిగాయి. కొనసాగుతున్న జముగిరి చర్చి నిర్మాణ పనులను బట్టి. ఒక క్రొత్త గ్రామంలో సువార్త ప్రకటన జరిగింది.

రాబోయే జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్‌లు, రాత్రి సమావేశాలు, విశ్వాసుల శిబిరాలు అనేకులను రక్షణ మార్గంలో నడిపించునట్లు. తన 10వ తరగతి బోర్డు పరీక్షలో వైఫల్యాన్ని ఎదుర్కొన్న మహా లక్ష్మి నిరుత్సాహాన్ని అధిగమించి ప్రార్థనాపూర్వక విశ్వాసంతో మళ్ళీ ప్రయత్నించడానికి. సర్జోతి డోలీ తన అనారోగ్యం నుండి కోలుకోవడానికి. మిషనరీ కుమారుడు చెన్నైలో ఎంపిటి క్రీడలను అభ్యసించడానికి అడ్మిషన్ పొందటానికి.

**12 జూలై**

శనివారం

### పుట్టిన రోజు

జెస్సియా హారిస్, పి. కుప్పుస్వామి,

బిద్యుత్ కుమార్ సింగ్

# జార్ఖండ్

## అమరపాద

### వ్యాసు బాబు & సౌదర్య

బాబుదోహాలో చర్చి నిర్మాణానికి ఆర్థిక అవసరతలు ప్రభువు తన కృపలో తీరుస్తున్నారు. చర్చి పెద్దల కుటుంబ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. కామెర్లు నుండి స్టీఫెన్ ముర్ము, టిబి నుండి నిర్మల్, చికెన్ పాక్స్ నుండి సిమో ముర్ము మరియు బిశ్వాస్ బెస్రా, మూర్ఛ నుండి గణేష్ టుడు మరియు టైఫాయిడ్ నుండి పుర్మిల ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. జీసస్ ఫిల్మ్ అనేక కొత్త గ్రామాలలో ప్రదర్శించబడింది మరియు చాలామంది గ్రామాల్లో నిర్వహించిన రాత్రి సమావేశాలలో సువార్తను విన్నారు.

ఈ ప్రాంతంలో మలేరియా వ్యాప్తి నుండి బాస్కో గ్రామంలోని ప్రజల రక్షణ కోసం. సంతాల్ సమాజం నుండి డైన్ అనే ఆత్మపై ఉన్న మూఢనమ్మకాన్ని నిర్మూలించడం కోసం. దురాత్మ ప్రభావం మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చర్చి పెద్ద పావులోస్ హన్స్‌డా స్వస్థత కోసం. మూర్ఛ నుండి రుషిలా స్వస్థత కోసం, గర్భాశయంలోని కణితి నుండి నిర్మల మరాండి, కాలాజర్ ఇన్ఫెక్షన్ నుండి జోసెఫ్ మరాండి, క్యాన్సర్ నుండి మజన్ హెంబ్రోమ్ మరియు టిబి నుండి బాబూరాం సోరెన్ స్వస్థత కోసం.

## అమలాగచి

### గజన్ చంపారరి & రోషిలా మోచాహరి

గత 12 సంవత్సరాలుగా పిల్లలు లేకుండా ఉన్న మా చర్చి పెద్ద సామ్యూల్ కుటుంబాన్ని ప్రభువు కనికరించారు. సామ్యుల్ భార్య ఇప్పుడు 6 నెలల గర్భిణి. ప్రభువు మాకు మంచి వర్షాలను అనుగ్రహించాడు. ఉపవాస ప్రార్థనలు మరియు ఆధ్యాత్మిక ప్రార్థన సమావేశాలు అనేక గ్రామాలలో క్రమపద్ధతిలో నిర్వహించబడుతున్నాయి. గత నెలలో ప్రభువు విశ్వాసులను మరియు స్థానిక సువార్తికులను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేదా అనారోగ్యానికి గురి కాకుండా రక్షించాడు.

శిక్షణా కార్యక్రమానికి హాజరైన 98 మంది వ్యక్తులు విబిఎస్ పరిచర్యలో ఆశీర్వాదకరమైన సమయాన్ని గడపాలని మరియు అనేక మంది పిల్లలను క్రీస్తు యేసుపై విశ్వాసంలోకి నడిపించాలని. జిర్లి గ్రామంలోని కొంతమందికి క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని స్వీకరించడానికి ఆసక్తిగా ఉన్నప్పటికీ, వారి గ్రామాలలో వారి సమాజ ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు చదవడానికి మరియు తద్వారా దేవుని వాక్యాన్ని చదవడానికి గ్రామాల్లో అక్షరాస్యత కార్యక్రమాలను ప్రారంభించగలుగునట్లు. ప్రజలు తమ రోజువారీ నీటి అవసరాల కోసం ఇబ్బంది పడుతున్నందున సమస్య పరిష్కారం కొరకు. మననోడి చర్చి పెద్ద దిలీప్ పహారియా తన అనారోగ్యం నుండి స్వస్థత పొందాలని. మన పరిచర్యను వ్యతిరేకించే గ్రామాల వివిధ గురువులు యేసు ప్రేమను రుచి చూడాలని.

## 13 జూలై
ఆదివారం

**పుట్టిన రోజు**
బెనిల్డా దయసింగ్

## దుమ్కా హాస్టల్

### ప్రదీప్ ముషాహరి & ప్రొపిలా బోసుమటరీ

10వ తరగతి బోర్డు పరీక్షలు రాసిన 7 గురు పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. పిల్లల ఆత్మీయ ఎదుగుదల కొరకు క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగుతున్నాయి. మాకు హన్స్‌డాక్ అనారోగ్యం నుండి కోలుకున్నందుకు. టీనేజ్ పిల్లలకు కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి. 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సమావేశం ఫలప్రదంగా జరిగింది.

10వ తరగతి పాసైన విద్యార్థులు జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు. 12వ తరగతి పరీక్షలు రాసిన వారి విద్యా భవిష్యత్తు బాగా ఉండాలని. వేసవి సెలవుల్లో విద్యార్థులు కంఠస్థం చేసిన వాక్యాలు వారి విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోవాలని మరియు వారి దైనందిన జీవితంలో వారికి మార్గనిర్దేశం చేయాలని. మన విద్యార్థులకు మంచి ఆరోగ్యం మరియు రక్షణ కోసం.

## రాంఘర్

### లెత్‌ఖోలున్ బైటే & హత్నేకిం

బహిరంగ విశ్వాస ఒప్పుకోలులో క్రీస్తును అంగీకరించిన 11 మందిని బట్టి. సువార్త సుమారు 45 గ్రామాలలో ప్రకటించబడగా 7000 మందికి పైగా సువార్త విన్నారు. ఔట్రీచ్ డ్రామా పరిచర్య 12 గ్రామాలలో జరిగింది. ప్రియాంక ముర్ము తనకు జరిగిన ప్రమాదం నుండి కోలుకుంది. కర్మెలా హెంబ్రోమ్ మానసిక సమస్య నుండి విముక్తి పొందింది. దేవుడు దేవియల్ మరాండిని పాము కాటు నుండి రక్షించాడు.

జరారి గ్రామానికి చెందిన మన విశ్వాసి లుఖి టుడు సురక్షితమైన ప్రసవం కొరకు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న సురేష్, రాహుల్ మరియు రుబిలాల్ స్వస్థత పొందాలని. రోన్‌బోహర్ గ్రామానికి చెందిన శ్రీరాం హెంబ్రోమ్ కుటుంబం క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి మరియు ఆత్మీయంగా బలపడునట్లు. మిర్జాటోలాకు చెందిన జిత్రాల్ టుడు మంత్రవిద్య బానిసత్వం నుండి విముక్తి పొందాలని. పరిచర్యలో భాగంగా అందించబడిన సువార్త కరపత్రాలను చదివే వారు దేవుని వాక్య సత్యంతో వెలిగింపబడునట్లు.

## మొదటి ఫలం

జార్ఖండ్‌లోని బటోలా ఫీల్డ్‌కు చెందిన స్థానిక సువార్తికుడు శామ్యూల్ మరాండి కుమారుడు సునీల్ మరాండి తన ఎం.ఎస్సీ., బి.ఇడి. పూర్తి చేసి రాజ్‌మహల్ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం సంపాదించాడు. కృతజ్ఞతాపూర్వకంగా, బటోలాలో జరిగిన విశ్వాసుల సమావేశంలో ఆయన తన మొదటి నెల జీతం రూ. 70,000 అందించారు. అదనంగా సువార్తికుడు శామ్యూల్ మరాండి కుమార్తె సునీతా మరాండి శిక్షణ పూర్తి చేసిన తర్వాత పూర్తి సమయం మిషనరీగా మా సంస్థలో చేరారు. ఆమె ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో తన కుటుంబంతో కలిసి సేవ చేస్తోంది. ప్రభువు నామం మహిమపరచబడుగాక!

**14 జూలై**
సోమవారం

*పుట్టిన రోజు*

వై. బెన్హర్, శ్రీమతి జికి ఎడ్వర్డ్

## రాజ్‌మహల్ కమ్యూనిటీ కళాశాల

### జాన్సన్ రాజదురై & వినోదిని

బరంబి, దమ్రుబిట్ట, పట్టువాడే, చోటా జారా, పుసేరా దపాని, గుట్టిబెడో, సుందర్ పహాడి, దుల్లె, పోకారియా, చత్ర, అమ్రెజ్హా మరియు బిజిరియా గ్రామాలలో కొనసాగుతున్న గ్రామ అక్షరాస్యత కార్యక్రమమును బట్టి, జీవనోపాధికి మార్గంగా 16 మంది యువకులు టైలరింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. స్వల్పకాలిక కంప్యూటర్ అక్షరాస్యత కోర్సుకు 24 మంది యువకులు హాజరయ్యారు. కమ్యూనిటీ కళాశాలలో మాల్టో భాషలో మీడియా మరియు అక్షరాస్యత పని కోసం. మాల్టో యువత జీవనోపాధి కోసం వ్యవసాయం, పశుసంవర్ధకం, చెట్ల పెంపకం మరియు ఉద్యానవన రంగంలో కొత్త చొరవను బట్టి.

మలికుట్టి, జానిబిట్ట, బాగా, లీబా మరియు బంగాడియా గ్రామాలలో చేపట్టిన గ్రామ బాలల అక్షరాస్యత ప్రాజెక్టు సర్వే ఫలాలను ఇవ్వడం కోసం. సమాజానికి ఆధ్యాత్మిక దీవెనగా 'ది లైట్ ఆఫ్ లైఫ్' అని అర్థం వచ్చే ద్వైమాసిక మాల్టో భాషా పత్రిక 'ఉజ్-అవేలి'ని విడుదల చేసినందుకు. 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విశ్వాసులందరూ బైబిల్ చదవగలిగేలా చేయడం అనే వయోజన అక్షరాస్యత కార్యక్రమం కోసం. బంజరు భూములను ఉత్పాదక క్షేత్రాలుగా మార్చడానికి 'మై గార్డెన్' అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభం కొరకు. సహజ వనరుల అభివృద్ధిలో మన విశ్వాసులకు ప్రభుత్వ మద్దతు కోసం. పశువైద్యుని నియామకం మరియు ఈ ప్రాజెక్టుకు నిధులు. సిడిసిలో చేరిన 150 మంది పిల్లలు మరియు మా దేవగొడ్డ హాస్టల్‌లోని 100 మంది పిల్లలు ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసంలో ఎదగడానికి. వెదురు తయారీ, స్నాక్స్ తయారీ, చిన్న వ్యాపారాలు వంటి జీవనోపాధి కోసం అందించబడే నైపుణ్యాల శిక్షణ ఒక ఆశీర్వాదంగా ఉండటానికి.

## వైకల్యం నయమైంది

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ మిషన్‌లోని నయానగర్ గ్రామానికి చెందిన జగదీష్ అనే విశ్వాసి తన కుమార్తె కిరణ్ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై రెండు కాళ్లూ పక్షవాతానికి గురైనప్పుడు ఒక గొప్ప పరీక్షను ఎదుర్కొన్నాడు. అనేక వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ, ఎటువంటి ఫలితం కనిపించలేదు. బంధువులు మరియు పొరుగువారు తన కుమార్తెను మంత్ర వైద్యుడి వద్దకు తీసుకెళ్ళమని అతనిపై ఒత్తిడి తెచ్చారు, కానీ జగదీష్ "నా దేవుడు నా కుమార్తెను స్వస్థపరచగలడు. నేను మంత్ర వైద్యుడి వద్దకు వెళ్ళను" అని దృఢంగా ప్రకటించాడు. అతను మిషనరీని మరియు స్థానిక విశ్వాసులను ఉపవాస ప్రార్థన కోసం తన ఇంటికి ఆహ్వానించాడు. ప్రభువు వారి ప్రార్థనలకు సమాధానంగా కిరణ్‌ను పూర్తిగా స్వస్థపరిచాడు, ఆమె మళ్ళీ నడవడానికి వీలు కల్పించాడు. హల్లెలూయా!

## 15 జూలై
మంగళవారం

***పుట్టిన రోజు***

శ్రీమతి కరోలిన్ రాని విలియం, జితేంద్ర దిగల్, పడ్వి సామాలియ మన్సుభాయ్, శ్రీమతి సుగున అరుల్ అసిర్, వల్వి నేతాజి దాదు, కె.ఎం. కాజల్, శ్రీమతి రౌత్ ఆషా కొంకణి సంపత్

## పతరామ్ఘ

### కృష్ణ కుమార్ & శాంతి లాల్

కల్దుమారియా గ్రామానికి చెందిన అనితా దేవి శ్వాస సమస్యల నుండి, చిల్కర గ్రామానికి చెందిన దప్రూత్ రవి ముఖ పక్షవాతం నుండి, మదర్‌గంజ్‌కు చెందిన సోమా దేవి కాలేయం మరియు ఊపిరితిత్తుల వ్యాధి నుండి పొందిన స్వస్థను బట్టి. సోమా దేవి 20 కొత్త నిబంధనలను ఇతరులకు అందించింది. రింకీ దేవి దురాత్మబారి నుండి విముక్తి పొందింది. 10వ బోర్డు పరీక్షలలో మంచి మార్కులతో రాణి ఉత్తీర్ణత సాధించింది.

గుండె జబ్బుతో బాధపడుతున్న 12 ఏళ్ల రీనాకు స్వస్థత కొరకు. కాలులో పగులుతో బాధపడుతున్న రంజీత్ మెహ్తా స్వస్థత కొరకు. మెడలో క్యాన్సర్‌తో బాధపడుతున్న చౌరా గ్రామానికి చెందిన బబ్లూ యాదవ్ దైవిక స్వస్థత పొందాలని. జిత్ని దేవి సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందాలని. విశ్వాసులు భక్తిహీనుల సమాజంలో దైవిక జీవితాలను గడపాలని. చిల్కర, తారటిక్నర్, జామ్ని, పాండహా, ఘూసిచక్, మదర్‌గంజ్ మరియు బల్బడ్డా సంఘాల కోసం. ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడుతున్న కుసుగట్టి గ్రామానికి చెందిన ప్రియాంక స్వస్థత కొరకు. తమ విశ్వాసం కారణంగా హింసను ఎదుర్కొంటున్న ఉదయ్ రవి దాస్ కుటుంబం ప్రభువులో స్థిరంగా ఉండునట్లు.

## సిందురియా

### బెంజమిన్ జ్యోతి& పుష్పితా రాణి

సువార్త ప్రకటించబడిన వ్యక్తులను బట్టి. 7 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య జరిగింది. 2 కొత్త కుటుంబాలు ఆదివారం ఆరాధనకు హాజరు కావడం ప్రారంభించాయి. క్రైస్తవ పద్ధతిలో ఖోర్ఠా మాట్లాడే సమాజం కోసం వివాహాన్ని జరుపుకోవడానికి మాకు వీలు కల్పించినందుకు. మన విశ్వాసుల మంచి ఆధ్యాత్మిక మరియు శారీరక పురోగతి కోసం. ఆదివారం పరిచర్య ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడుతున్నాయి.

చునేష్ భూమిజ సమస్య పరిష్కారం కావాలని. ఆదివారం ఆరాధనకు హాజరయ్యే కొత్త కుటుంబాలు క్రీస్తు యేసులో రక్షణను అనుభవించాలని. సింధురియా ఫీల్డ్‌లో పరిచర్యలో సంతోషంగా మాకు సహాయం చేస్తున్న స్వచ్ఛంద సేవకుడు రతీలాల్ కొరకు. ఒక సంవత్సరానికి పైగా ఆదివారం ఆరాధనకు హాజరవుతున్న వారికి ఆధ్యాత్మిక జీవితంలో ఎదుగుదల మరియు తమ విశ్వాసాన్ని బహిరంగంగా అంగీకరించడానికి. స్వచ్ఛంద సేవకులు పరిచర్యలో మాకు సహాయం చేయడానికి

## 16 జూలై

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి వినోదిని జాన్సన్, ఎ. బర్నబాస్, శ్రీమతి సునంద బెల్లి యేసు ప్రకాష్, శ్రీమతి కల్పన చౌదరి

## రాణేశ్వర్

### సీహ్‌ఖోథాంగ్ జూ

సువార్త విన్న వ్యక్తులకు మరియు ఔట్రీచ్ పరిచర్య ద్వారా చేరిన కొత్త గ్రామాలను బట్టి. కొంతమంది వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. విబిఎస్ పరిచర్య బాగా జరిగింది. మా హాస్టల్ పిల్లలు వేసవి సెలవుల తర్వాత సురక్షితంగా తిరిగి వచ్చారు. మనీషా మరియు శిలామన్నీ ముర్ము 10వ తరగతి పరీక్షలలో ఫస్ట్ క్లాస్‌తో ఉత్తీర్ణులయ్యారు.

ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన వారు విచారకరంగా తమ పాత జీవితానికి తిరిగి వెళుతున్నారు. దురాత్మ ప్రభావంతో బాధపడుతున్న సాల్టోలా గ్రామానికి చెందిన భరత్ సంబ్రోమ్ కొరకు. తాను పనిచేస్తున్న యంత్రాలలో జరిగిన ప్రమాదంలో 3 వేళ్లు తెగిపోయిన కృష్ణ ముర్ము పూర్తిగా కోలుకోవాలని. క్యాన్సర్‌తో పోరాడుతున్న లుఖి ముర్ము వైద్యం పొందాలని. సుసినిలియా చర్చిని నడిపించడానికి సమర్థుడైన, అక్షరాస్యుడైన, దేవునికి భయపడే నాయకుడి కోసం. సువార్తను వ్యతిరేకించే వివిధ గ్రామాల నాయకులు మాసు ముర్ము, ధినా సోరెన్, రాజేష్ ముర్ము మరియు జనతాపురా కోసం. మన చర్చి పెద్దలు ఆరాధనను నిర్వహించడం మరియు సేవలను నిర్వహించడంతో సంతృప్తి చెందడమే కాకుండా, పరిచర్య పనిలో కూడా పాల్గొనాలని.

## గంగుపడ బాలికల హాస్టల్

### ఎవెలిన్ పాకియా & సావిత్రి

హాస్టల్‌లో చేరిన 327 మంది పిల్లలను బట్టి. హాస్టల్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించబడింది. 10వ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులందరు మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న 10వ తరగతి చదువుతున్న ప్రేమి స్వస్థతను బట్టి. ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు మరియు 9, 10వ తరగతిలో విద్యార్థులు పిక్నిక్‌లో ఆనందంగా గడిపారు. సకాలంలో వర్షాలు కురిసినందుకు. 7వ తరగతి వరకు పిల్లలకు గణితం బోధించడానికి హాస్టల్‌కు వచ్చిన కేరళకు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సత్యదాస్‌ను బట్టి. అనారోగ్యం నుండి స్వస్థత పొందిన సలోమి తండ్రి.

కొనసాగుతున్న వసతి గృహ పని కోసం, పెయింటింగ్, టైలింగ్ పూర్తి కావాలని. 12వ తరగతి పూర్తి చేసిన సిబి, కమలి భవిష్యత్తు చదువుల కోసం. హాస్టల్ ఆరాధనలలో దేవుని మాట వినే పిల్లలు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండునట్లు మరియు వారు తమ కుటుంబాలతో కలిసి ఉండటానికి వెళ్ళినప్పుడు సాక్షులుగా ఉండునట్లు. ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న చాలామంది అమ్మాయిలు స్వస్థత పొందునట్లు. సీనియర్ అమ్మాయిలు జీవితంలోని అన్ని అంశాలలో వారి పవిత్రతను కాపాడుకొనునట్లు. మా హాస్టల్‌లో 3-ఫేజ్ కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి. కొత్త డార్మిటరీకి కొత్త స్టాఫ్ క్వార్టర్స్ మరియు టాయిలెట్లను నిర్మించడానికి అవసరమైన అనుమతి కోసం.

**17 జూలై**
గురువారం

# పశ్చిమ బెంగాల్

## సంసి

### దీపరత్న & మిథ్లేష్

3 ప్రాంతాలలో నిర్వహించిన డ్రామా పరిచర్య ద్వారా చాలామంది సువార్తను విన్నారు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా శ్యామ్ మిజర్ కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత పొందాడు. రెండు రోజుల చర్చి పెద్దలు మరియు ప్రార్థన నాయకుల శిక్షణలో పాల్గొని ఆశీర్వదించబడిన అనేకులు. అనారోగ్యం నుండి స్థానిక సువార్తికురాలు శాంతి జంస్డా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది.

మహిళల ప్రార్థన సమావేశం కోసం, యూత్ బైబిల్ అధ్యయన సమూహాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడాలని. రెండు గ్రామాలలో నిర్వహించబడుతున్న సోల్ విన్నర్స్ క్యాంప్ యొక్క ఆధ్యాత్మిక ఆశీర్వాదాల కోసం. కాసింపూర్, లోపాంగ్ మరియు డోలా ప్రాంతాలలో ఆరాధన సేవలను ప్రభువు ఆశీర్వదించడానికి. జితాల్పూర్ మరియు వారి గ్రామంలో ఆరాధన నిర్వహించడానికి తగిన స్థలం కోసం. రాబోయే ఔట్రీచ్ పరిచర్య మరియు జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్ పరిచర్య ఫలించాలని.

## బాలూర్ఘాట్

### కింగ్స్లే లివింగ్స్టన్ & డెల్ఫిన్ కింగ్స్లీ, రంజన్ ఖస్లా & అజిత్ పాండియన్

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. చర్మ ఇన్ఫెక్షన్ మరియు కీళ్ల నొప్పులతో బాధపడుతున్న డాంగి గ్రామానికి చెందిన జోహన్ ముర్ము ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. బోన్‌హాట్, హరిపూర్, డెగ్గెటోలా, జాడే గ్రామాలలో విబిఎస్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగలిగాము. కొంతమంది గ్రామస్తుల వ్యతిరేకత ఉన్నప్పటికీ, చాలా మంది పిల్లలు ఈ విబిఎస్‌లలో పాల్గొని ఆశీర్వదించబడ్డారు. ఆత్మహత్యకు పాల్పడిన నిరంజన్ హెంబ్రోమ్‌ను ప్రభువు తన కృపలో కాపాడారు. బప్పు కిస్కు బైక్ ప్రమాదం అద్భుతంగా రక్షించబడ్డాడు.

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి ఆసక్తి చూపిన సురుజ్ హస్దా, జామిన్ కిస్కు, సెమోలి ముర్ము, జుమ్రి ముర్ము, అమోల్ సోరెన్ మరియు చోరన్ కిస్కు కుటుంబాల కోసం. అనేకమంది తమ జీవితాల్లో యేసుక్రీస్తు ప్రేమను అనుభవించేలా ఎంపిక చేసిన గ్రామాలలో డ్రామా మరియు సత్సంగ్ కార్యక్రమం ప్లాన్ చేయబడింది. మన విశ్వాసి పుల్మని హస్డక్ వ్యభిచారం అనే పాపం నుండి విముక్తి పొందాలని, రింక్తా హెంబ్రోమ్ మరియు సోకోల్ హెంబ్రోమ్ మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలని, శుశాంత మార్డి మరియు స్వప్న ముర్ము మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొందాలని. అనేకమంది పిల్లలు మరియు యువత ఆదివారం ఆరాధన మరియు బైబిల్ అధ్యయన సమూహాలకు హాజరై వారి విశ్వాసంలో ఎదగాలని.

## 18 జూలై
శుక్రవారం

*పుట్టిన రోజు*

ఎం. బెన్హర్, అమిర్‌కాంత దిగల్,
డి. అరుల్‌రాజ్ ఎబినేజర్, ఎ. శాంపాల్

## మాల్డా

### ఉదీప్త బాగ్ & సుర్జ్యకాంతి

సమయానుకూలంగా కురిసిన వర్షాలను బట్టి. అభిజిత్ మరియు ప్రోషాంజిత్ వారి అనారోగ్యం నుండి పొందిన స్వస్థతను బట్టి. మా పంచ్‌గ్రాం విశ్వాసి యొక్క కోడలు కవలలతో ఆశీర్వదించబడింది. 12 మంది వ్యక్తులు క్రీస్తులో తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. మాల్డా ప్రాంతంలో పరిచర్యలో సహాయం చేస్తున్న ఇద్దరు స్థానిక సిబ్బందిని బట్టి.

మాల్డా ఫీల్డ్‌లో విశ్వాసుల ఆధ్యాత్మిక వృద్ధికి మరియు కొత్తగా ప్రభువుంగీకరించిన వారి కొరకు. సీతల్‌పూర్ మరియు సుధాని ప్రాంతాలలో సంభవించే వరదల నుండి విశ్వాసుల రక్షణ కోసం. బుత్కెలా మరియు జతకుండి ప్రాంతాలలోని ప్రజా సమూహాలు క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించునట్లు.

## పకువాహాట్

### రామకృష్ణ & అంజలి

సువార్త 27 గ్రామాలలో ప్రకటించగా సుమారు 1200 మంది సువార్త విన్నారు. రాజన్ సోరెన్ తన వివాహానికి ఒకరోజు ముందు దురాత్మ ప్రభావానికి గురైనప్పుడు విశ్వాసుల హృదయపూర్వక ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు అతనికి విడుదలను ఇచ్చాడు. చర్చి పెద్దయైన చుంకు టుడు మేకను దొంగిలించాడని తప్పుడు ఆరోపణపై విచారణ జరగగా ప్రభువు అతన్ని కాపాడారు. సుశీల బెప్రో క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్న ఆమె సోదరుడు ఇంటి నుండి వెళ్లగొట్టగా ఆమె 3 రోజులు బయట ఉండవలసి వచ్చింది. ప్రభువు ఆమె సోదరుడి హృదయాన్ని తాకాడు మరియు అతను ఆమెను ఇంట్లోకి అనుమతించాడు. చర్చి నిర్మాణం కోసం భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సల్బోనా, నీమ్‌డంగా మరియు సిల్తాని గ్రామంలోని ప్రజల కోసం. 2 ప్రదేశాలలో నిర్వహించిన విబిఎస్ కు 60 మంది పిల్లలు హాజరయ్యారు.

గుజరాత్‌లో జరిగిన ప్రమాదంలో విషాదకరంగా ప్రాణాలు కోల్పోయిన సునీల్ ముర్ము భార్య మరియు నలుగురు కుమార్తెల ఓదార్పు మరియు భవిష్యత్తు కోసం ప్రార్థించండి. అనేక ప్రదేశాలలో సామూహిక ఆరాధనకు మరిన్ని కుటుంబాలు హాజరు కావాలని. ఔట్రీచ్ పరిచర్య నిర్వహిస్తున్న గ్రామాలలోని ప్రజల మారుమనస్సు కోసం. కరుహస్దా కుటుంబం వారి కుటుంబ సమస్యలకు పరిష్కారం కనుగొనాలని. గొంతు మరియు స్పీచ్ థెరపీలో శస్త్రచికిత్స అవసరమయ్యే రిమిల్ ముర్ము అనే చిన్నారి కొరకు. రఘు హన్స్‌డా కుటుంబం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని.

19 జూలై
శనివారం

# ఛత్తీస్‌ఘర్

## చంపా

### వినోద్ కుమార్ సింగ్ & ప్రవతి

ఛత్తీస్‌ఘర్‌లో క్రైస్తవ విశ్వాసానికి ప్రతికూల రాజకీయ పరిస్థితి ఉన్నప్పటికీ సువార్తను సుమారు 500 మందికి ప్రకటించగలిగాము వారిలో 6 మంది క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించారు. సర్పంచ్ ఎన్నికలకు పోటీ చేసిన విశ్వాసులు గెలిచారు. మేము స్థానిక ఎమ్మెల్యే మరియు పంచాయతీ నాయకులతో ఆరోగ్యకరమైన సంబంధాన్ని ఏర్పరచుకోగల ుగుతున్నాము. గత 10 సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న కాన్షీరాం దైవిక స్వస్థతను పొందాడు మరియు ఇప్పుడు సమాజంలో కలిసిపోతున్నాడు. ఆదివారాల్లో అకల్ తారా సామూహిక ఆరాధనలో కొత్త వ్యక్తులు చేరుతున్నారు. ప్రభువు అనేకమంది విశ్వాసులకు పక్కా గృహాలను అందించాడు మరియు వారి పిల్లల జీవితాలను ఆశీర్వదించాడు.

గృహకూడికలకు వ్యతిరేకత పెరుగుతున్నందున చర్చి నిర్మాణానికి భూమిని కొనుగోలు చేయవలసిన అవసరత కొరకు. అగ్ని, ఈషా మరియు రానో వారి మానసిక అనారోగ్యం నుండి విముక్తి పొందాలని. బెంగళూరులో నిర్మాణ ప్రమాదంలో విషాదకరంగా ప్రాణాలు కోల్పోయిన మన విశ్వాసి బద్రికా కుమారుడి ఓదార్పు కోసం. క్యాన్సర్‌తో బాధపడుతున్న ప్రకాష్ లెహెరే, ఫిర్ భాయ్ కొరకు. క్షయవ్యాధి బాధపడుతున్న రాధిక స్వస్థత కోసం. తమ బంధువులతో సువార్తను పంచుకునే మన స్థానిక విశ్వాసులు కొరకు.

## బలోదాబజార్

### రామేశ్వర్ దయాళ్ నిర్మల్ & మధుకల

బొహార్డిహ్ మరియు అచన్‌పూర్ గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. సర్ఖోర్ మరియు ఖమ్హారియా గ్రామాలలో విబిఎస్ నిర్వహించబడింది. ఘుల్ఘు, అచన్‌పూర్ మరియు ఖమ్హారియా గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించగా 50 మంది పిల్లలు వీక్షించారు. బలోదబజార్ ఫీల్డ్‌కు కొత్త హార్మోనియం బహుమతిగా అందింది. 10 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్యను బట్టి. మోటార్ బైక్ ప్రమాదం నుండి ప్రభువు మిషనరీ కుటుంబాన్ని రక్షించారు.

50 మంది పిల్లలు యేసుక్రీస్తుపై విశ్వాసంలో ఎదగడానికి. సేవక్ కుటుంబం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. బెత్లాపూర్, గదేశ్‌పూర్ మరియు బిస్రాంపూర్ గ్రామాలలో అధిక హింసను ఎదుర్కొంటున్న విశ్వాసులు, వారి విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే రోచు, ముల్చంద్ర మరియు దుఖ్రోమ్, వారి జీవితాల్లో యేసు ప్రేమను రుచి చూడటానికి. ఖమ్హరియా గ్రామంలో చర్చికి స్థలం అవసరత కొరకు. సర్ఖోర్ గ్రామంలో సువార్తకు వ్యతిరేకత తగ్గునట్లు. బాల్య వివాహం, వరకట్న వ్యవస్థ మరియు మద్యపానం వంటి సామాజిక దురాచారాలు అరికట్టబడాలి. గౌరీ బంజోర్, సరితా అంజన్, ధన్‌బాల్ ఝుంగాడే, దివ్య మరియు మంజులతలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు.

## 20 జూలై
ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి రజిని థామస్, తాత్చుయో షిమ్రాహ్, అలెక్స్ ప్రభు, కె. రమేష్ బాబు, బాబుజీ ముర్ము

# గుజరాత్

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

జామ్‌నగర్‌లో గది నిర్మాణానికి సంతోషంగా సహకరించిన వారిని బట్టి. అనితాబెన్ మరియు రూపాబెన్ మధ్య సయోధ్య కోసం మరియు క్రీస్తుపై వారి విశ్వాసమును బట్టి. మదర్స్ డే సందర్భంగా కూడిక నిర్వహించబడింది. లఖెన్‌భాయ్ కుమారుడు మోనిష్ మరియు గులాబెన్ కుమారుడు సిల్లు వివాహం మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సాలో దేవుని మహిమకరంగా జరిగాయి. మా నిర్మాణ పనిలో పాల్గొన్న అలిక్ నీరు పోస్తుండగా కిందపడిపోయినప్పుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కవితా బెన్ తన అలెర్జీ మరియు కురుపుల నుండి స్వస్థతను పొందుకుంది.

అన్వేషకుల శిబిరం నిర్వహణ మరియు బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం కోసం. విశ్వాసంలో వెనుకబడిన సుబాష్, ఉషా, రాజేష్, మమత, గీత మరియు పుష్ప పశ్చాత్తాపం చెందడం కోసం. మంచి విశ్వాసియైన సిలేంద్ర అకస్మాత్తుగా పనికి వెళ్లడం మరియు చర్చి సేవలకు వెళ్లడం మానేశాడు. అతని జీవితం రూపాంతరం చెందాలని ప్రార్థించండి. అరుణ్ మరియు సంజయ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. షోబో కడుపులోని కణితి నుండి స్వస్థత పొందాలని. మన స్థానిక సువార్తికుడు ప్రేమ్ మరియు ఊర్మిళ బెన్ కుటుంబం కోసం. మన మిషనరీ కుటుంబం - మాధవరాయ్ థైరాయిడ్ మరియు డయాబెటిస్ నుండి స్వస్థత మరియు మడమలలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న జెబతంగం దేవుని స్వస్థత స్పర్శను అనుభవించాలని.

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత, ఆల్బర్ట్ సంతోషరాజ్ & ఏంజెల్

విజయవంతంగా పూర్తయిన యువజన సమావేశం. విబిఎస్‌కి హాజరైన పిల్లలు యేసుపై విశ్వాసంలో ఎదగడానికి. మన సువార్తికుడి కుమారుడు మరియు రాజు భాయ్ వివాహ వేడుకలు బాగా జరిగినందుకు. యేసుక్రీస్తుపై విశ్వాసంలోకి వచ్చిన అంభాల్ భాయ్ కుటుంబంను బట్టి. కాళ్ళ నొప్పి నుండి నానకర్న్ నెమ్మదిగా కోలుకోవడాన్ని బట్టి. అనిల్ భాయ్ ఆర్ఇటి పరీక్షలో మొదటి తరగతిలో ఉత్తీర్ణుడయ్యాడు.

10 నెలల ఆషిష్ అనారోగ్యం నుండి స్వస్థత పొందాలని. అంభాల్ భాయ్ తన విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. శస్త్రచికిత్స తర్వాత చైత్ర బెన్ కోలుకోవాలని. చిమన్ భాయ్ తన కళాశాల ఫీజు చెల్లించడానికి అతని ఆర్థిక అవసరం తీర్చబడాలని. సురేఖా బెన్ సురక్షితమైన ప్రసవం కోసం. లలిత బెన్ మరియు పాయల్ బెన్ పిల్లలతో దీవించబడాలని. పక్షవాతంతో బాధపడుతున్న పూజా భాయ్ బలం మరియు స్వస్థత పొందాలని. లఖన్‌పూర్ గ్రామంలో చర్చి నిర్మాణం కోసం. సికిల్ సెల్ వ్యాధి నుండి నిరుబెన్ కోలుకోవడానికి.




# జూలై

సోమవారం

### పుట్టిన రోజు

పొన్మలర్ జ్ఞానశాంతి, ఆర్. పాల్‌రాజ్

## కవంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

మా విబిఎస్ పిల్లలను పిక్నిక్ కొరకు వడోదరలోని వాటర్ పార్కుకు తీసుకెళ్ళునట్లు ప్రభువు మాకు సహాయం చేశారు. జమానియా చర్చిలో 2 రోజుల చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమంలో 20 మంది పాల్గొన్నారు. 2 ప్రదేశాలలో అవిశ్వాసుల నుండి హింస ఉన్నప్పటికీ మా సువార్తికుడు 4 క్రైస్తవ వివాహాలను నిర్వహించాడు. పొలుష్కువా గ్రామానికి చెందిన శంకర్ 20 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు, మేము ప్రార్థనలు చేసినప్పుడు స్వస్థత పొందాడు.

జమానియా మరియు మహుదాబరి గ్రామాలలో నిర్వహించిన విబిఎస్‌కు దానికి హాజరైన పిల్లల జీవితాల్లో ఫలాలను ఇవ్వాలని. జార్వి గ్రామంలోని మద్యానికి బానిసైన యువకులు ఆ చెడు అల వాటును విడిచిపెట్టునట్లు. పాఠశాల సౌకర్యాలు లేకపోవడం మరియు బాల్య వివాహం కారణంగా ఏ బిడ్డ కూడా 12వ తరగతి వరకు పూర్తి చేయని మాథ్వాడ్ గ్రామంలో పిల్లలకు సిడిసి ప్రాజెక్ట్ కోసం. ఈ పిల్లలకు హాస్టల్ నిర్మించునట్లు. సాతాను శక్తుల దురాత్మ ప్రభావంతో బాధపడుతున్న లాలాభాయి స్వస్థత కొరకు.

# మహారాష్ట్ర

## మషావాద్

### భరణిధరన్ & సెల్వరాణి

అంబాబాని గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌ను బట్టి. జరిగిన మహిళా సమావేశంలో 35 మంది పాల్గొని రెండు రోజులు దేవుని వాక్యాన్ని విన్నారు. 2 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది మరియు దేవుని కృపతో 10 ప్రార్థన కూడికలు కొత్తగా ప్రారంభించబడ్డాయి. ప్రమాదం నుండి కోలుకున్న నిమ్లాబాయి కొడుకుపై దైవిక రక్షణను బట్టి. చర్చి విశ్వాసులు కలిసి ప్రార్థించినప్పుడు ఆస్తమాతో బాధపడుతున్న కిరణ్ దాదా తల్లి పొందిన స్వస్థతను బట్టి.

సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న నడవలేని స్థితిలో ఉన్న బింధా బాయి ప్రభువు నుండి స్వస్థత పొందడానికి. చాలా కాలంగా తుంటి నొప్పితో బాధపడుతున్న సావంతి బాయి స్వస్థత కోసం. చర్చికి వెళ్లకుండా నిరోధిస్తున్న వీణాబాయి భర్త పశ్చాత్తాపం కోసం. గత మూడు నెలల ుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న కిలాబాయి పూర్తిగా స్వస్థత కోసం. ఈ ఫీల్డ్‌లో స్థానిక సువార్తికుడు ఉత్సాహంతో మరియు పూర్తి నిబద్ధతతో పనిచేయడం కోసం.

## 22 జూలై
మంగళవారం

***పుట్టిన రోజు***

ఆర్. ఆర్. ధర్మరాజ్, ఎ. ఎబినేజర్ శామ్యుల్

# నెర్

## మూర్తి భారతి

4 కొత్త గ్రామాలలో ప్రకటించిన సువార్తను విన్న కొద్దిమంది వ్యక్తులను బట్టి. కొంతమంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి, థామస్‌వాడిలో తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. కుసుంబ, సతారా మరియు నాంపూర్ ప్రాంతాలలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్యను బట్టి. దేవుని కృపతో బొమ్మల పుస్తక శిక్షణ మరియు ఆడియో బైబిల్ లిజనింగ్ ప్రాజెక్ట్ బాగా జరిగింది.

మన విశ్వాసులు సహవాస సమావేశాలకు హాజరై ప్రభువులో ఆధ్యాత్మికంగా ఎదగాలని. సువార్తపై ఆసక్తి చూపే కొత్త పరిచయస్తులు యేసుపై రక్షణాత్మక విశ్వాసం వైపు నడిపించబడాలని. వివిధ శిక్షణా కార్యక్రమాలు ఫలవంతంగా ఉండునట్లు. ఉద్యోగాల కోసం కాలానుగుణ వలసకు వెళ్ళే విశ్వాసులు వారి విశ్వాసంలో మరియు సాక్ష్య జీవితంలో స్థిరంగా ఉండటానికి.

# జవహర్

## విజయ్ బాబు & దేవ కిరుబాయి

3 కొత్త గ్రామాలలో చాలా మంది సువార్తను విన్నారు. లోహెర్మల్ మరియు కోకర్‌పాడ గ్రామాల్లో మహిళల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. 3 గ్రామాలలో నిర్వహించిన విబిఎస్‌లో పాల్గొన్న పిల్లలను బట్టి. మన విశ్వాసులైన రమాబాయి, చెవంతిబెన్ రోడ్డు ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించబడ్డారు. ఆడుకుంటున్నప్పుడు అనుకోకుండా మంటల్లో పడిపోయిన 3 ఏళ్ల రియాను ప్రభువు రక్షించాడు. విశ్వాసంలో వెనుకబడిన రెండు కుటుంబాలు మళ్ళీ చర్చికి వచ్చాయి. గిర్జిబెన్ 10 రోజుల తర్వాత నడవగలగుతుంది. లోహెర్మల్, కోకర్‌పాడ మరియు మధువిహిర ప్రాంతాలలో కృతజ్ఞతా ప్రార్థన నిర్వహించబడింది.

కాస్తేరి, ముర్ధోల్‌పాడ, చోటాపాడ, వడుపాడ, నవపాడ, భోప్‌దారి, కిల్మేర, కర్బోండ్ మరియు మధువిహిర సంఘాలలో విశ్వాసంలో వెనుకబడిన వారు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. శంకర్, ధిలిప్, ప్రభు మరియు జయేష్‌భాయ్ కుటుంబాలు బిడ్డతో ఆశీర్వదించబడునట్లు. విశ్వాసుల శిబిరం యొక్క ఆశీర్వాదం మరియు రాబోయే నెలలో నిర్వహించబడే విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం కోసం.

# 23 జూలై

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## గడ్‌చందూర్

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెస్సిలెట్

పత్తిగూడ, సిడోముగూడ, కుల్సాంకేగూడ మరియు కోలంగూడ గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. 8 గ్రామాలలో నిర్వహించిన విబిఎస్‌లలో 80 మంది పిల్లలు పాల్గొన్నారు. 7 గ్రామాలలో శిక్షణ సమావేశాలు నిర్వహించబడ్డాయి మరియు 4 గ్రామాలలో స్వస్థత శిబిరం నిర్వహించబడింది. దేవరం, కిస్సోర్, కైలాష్, శ్రీరాం సువార్తపై ఆసక్తి చూపుతున్నారు.

సువార్త ప్రకటించబడ్డ గ్రామాలలో ప్రజలు క్రీస్తు యేసులో రక్షణను అనుభవించాలని. దేవరోవా, కిస్సోర్, శ్రీరాం, కైలాష్ వందన మరియు రాధ ప్రార్థన సమావేశాలకు వచ్చి క్రీస్తు యేసును తమ జీవితాల్లోకి అంగీకరించాలని. గుండె జబ్బుతో బాధపడుతున్న అబ్రహం మరియు మాల స్వస్థత పొందాలని. సోని, పాయల్, పల్లవి, ప్రీతి, ధనప్రహనకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. వికలాంగుడైన ఆదర్శ్ తన ప్రభువును అంగీకరించి తన కుటుంబానికి సహకారిగా యుండునట్లు.

## బోరాడి

### ఓం ప్రకాష్ & సప్న

7 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్యను బట్టి, ఇక్కడ 238 మందిని సువార్తతో చేరుకున్నందుకు. జండియాంజన్, ఉమర్దా మరియు సమరియా గ్రామాలలో నిర్వహించిన విశ్వాసుల రాత్రి సమావేశంలో 35 మంది పాల్గొన్నారు. 4 గ్రామాలలో నిర్వహించిన పిల్లల రిట్రీట్‌లో 83 మంది పిల్లలు పాల్గొన్నారు. ఉమర్దా చర్చ్‌లో 3 రోజుల విబిఎస్‌లో 100 మంది పిల్లలు పాల్గొన్నారు. 4గురు వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు..

సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న దపసియాపడ గ్రామానికి చెందిన ఆది మరియు ఉమర్దా గ్రామానికి చెందిన తుషార్ స్వస్థత కొరకు. గురుదుపాని గ్రామానికి చెందిన రింగుకు దేవుడు మగబిడ్డను అనుగ్రహించునట్లు. ఉమర్దా గ్రామానికి చెందిన ప్రామ్ కుక్క కాటు నుండి స్వస్థత పొందాలని. దపసియా గ్రామానికి చెందిన కరుబాయి మరియు బొరాడి గ్రామానికి చెందిన యశోద దృష్టి లోపం నుండి సంపూర్ణ స్వస్థత కొరకు.

## మీతో ఎవరు పోల్చగలరు?

ఉత్తరాఖండ్‌లోని బాజ్‌పూర్ ఫీల్డ్‌లోని సుల్తాన్‌పూర్‌పట్టి గ్రామానికి చెందిన 30 ఏళ్ల అనిత తన ఇంట్లో పూజలు చేసేది. ఆమెకు పది గర్భస్రావాలు జరిగాయి మరియు ఆమె గర్భాశయం తీవ్రంగా బలహీనపడటం వల్ల ఆమె మళ్ళీ గర్భం దాల్చదని వైద్యులు ప్రకటించారు. మా మిషనరీ కుటుంబం అనితను కలిసి నిరాశతో ఉన్న ఆమెకు సువార్తను పంచుకుని, ఆమె కోసం ప్రార్థించారు. దేవుని కృపతో అనిత సాతాను కబంధ హస్తాల నుండి విడుదల పొందింది. గత రెండు సంవత్సరాలుగా ఆమె నమ్మకంగా ఆరాధనకు హాజరవుతుంది. ఇప్పుడు ఆమెకు అందమైన ఆడపిల్ల పుట్టింది. ప్రభువు నామం మహిమపరచబడుగాక!

## 24 జూలై
గురువారం

*పుట్టిన రోజు*
ఆల్బర్ట్ శామ్యుల్, టి. సతీష్

## ఇగత్‌పురి

### నాగరాజన్ & తిలగవతి

రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొంతమంది వ్యక్తులు. నాసిక్ రైల్వే స్టేషన్‌లో అనుకోకుండా తప్పిపోయిన తన భార్యను 2 వారాల తర్వాత ప్రార్థనల ద్వారా జల్గావ్‌కు చెందిన విశాల్‌వాగ్ కనుగొన్నాడు. ముకనేవాడి గ్రామంలో సోల్ విన్నర్స్ క్యాంప్ నిర్వహించబడింది. 4 గ్రామాల్లో పిల్లల పరిచర్య నిర్వహించబడింది మరియు 8 గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. కరోలి గ్రామానికి చెందిన విష్ణువు బైక్ ప్రమాదంలో అద్భుత రక్షణ పొందాడు. ఉదలతి గ్రామం మరియు వాకేర్‌పాడ గ్రామానికి చెందిన మా దీర్ఘకాల విశ్వాసులందరు మా ఆరాధన బృందానికి నమ్మకంగా హాజరవుతున్నారు.

మూడు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదం కారణంగా తీవ్రమైన కాలు నొప్పి నుండి రోహిత్ స్వస్థత పొందాలని, దురాత్మ ప్రభావంతో ఉన్న కోకిల్లా మరియు జెయరాణి విముక్తి పొందాలని. మద్యానికి బానిసైన వాకేర్‌పాడ గ్రామానికి చెందిన మోహినార్ శారీరకంగా వికలాంగురాలైన భార్య కుసుబు బెన్‌ను హింసిస్తున్నందున అతనిలో మార్పు కొరకు. ఆధ్యాత్మిక మేళా రెండవసారి అక్టోబర్‌కు వాయిదా పడింది. ఇది అడ్డంకులు లేకుండా జరగాలని. వర్షాలు ముందుగానే ప్రారంభమైనందున భూమి సమృద్ధిగా పంటతో ఆశీర్వదించబడాలని.

## ఎటపల్లి

### బాబుజీ ముర్ము & వైలెట్

ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న శంకర్ గౌడ్ స్వస్థత పొందాడు. ఎటపల్లి మరియు బోలేపల్లి గ్రామంలో నిర్వహించిన పిల్లల శిబిరంలో 35 మంది పిల్లలు పాల్గొన్నారు. దోడూర్ గ్రామానికి చెందిన తానియా మట్టమి అంబులెన్స్ రాకముందే ప్రసవ వేదనకు గురై సురక్షితంగా ఒక బిడ్డను ప్రసవించింది. వివిధ వ్యాధులతో బాధపడుతున్న ధర్మ పొంగట్టి, రాంజీ మహా, రాజు ఆలం, ఎర్వెబావో కల్మట్టి కుటుంబ సభ్యుల స్వస్థత కొరకు చర్చికి వచ్చారు.

కాలులోని పుండు నుండి ధర్మ పొంగట్టి స్వస్థత కోసం. శరీరంలో దీర్ఘకాలిక బలహీనత నుండి ఎర్వెబోయ్ కల్మట్టి స్వస్థత కొరకు. దురాత్మ వేధింపులకు గురవుతున్న పాంథెవాహి గ్రామానికి చెందిన కైలాష్ గావ్డే మరియు అద్దే గ్రామానికి చెందిన రాకేష్ విడుదల కొరకు. విశ్వాసులు ఆత్మీయంగా ఎదుగుతూ పరిచర్యకు మద్దతు ఇవ్వడానికి. గత 4 సంవత్సరాలుగా దురాత్మ బానిసత్వంలో ఉన్న గద్దెవాడ గ్రామానికి చెందిన రాంజీ మహహా విముక్తి పొందేందుకు.




## జూలై
శుక్రవారం

### పుట్టిన రోజు
శ్రీమతి మరగతమని రూబెన్, డి. మణిమారన్,
ఎం. అనంతన్

## మోల్గి
### రూబెన్ టుడు & రుక్మణి హెంబ్రోమ్

కొంజ పడేల్పెడ గ్రామానికి చెందిన కవితా బాయి 2 వారాల పాటు నడవలేని స్థితిలో ఉండగా స్థానిక సువార్తికుడు ప్రార్థించిన పిదప దైవీక స్వస్థతను పొందింది. కాళ్ళ నొప్పి మరియు పక్షవాతంతో బాధపడుతున్న నర్మదా ప్రాంతానికి చెందిన అసిలాబాయి మరియు హర్ష దాదా స్వస్థత పొందారు. రవి దాదా దేవుని దయతో తన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు.

వెూగ్రాకు చెందిన జాస్మిబాయి మరియు కొంజ వాడ్పల్లీ గ్రామానికి చెందిన మణిబాయి గర్భాశయంలో సమస్యతో బాధపడుతున్నారు. క్షయవ్యాధితో బాధపడుతున్న స్వచ్ఛంద సేవకుడు నర్సింగ్ దాదా స్వస్థత పొందేందుకు. సువార్త విన్న కొద్దిమంది వ్యక్తులు రక్షణ కొరకు.

## చాలిస్గావ్
### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

దాదాపు 14 సం॥రాలుగా మంత్రవిద్య మరియు దుష్టాత్మలచే బాధించబడుతున్న పటోండా గ్రామానికి చెందిన లత ప్రార్థనల ద్వారా విముక్తి పొందింది. ఆస్తమా సమస్య నుండి స్వస్థత పొందిన ఉఖా. పతారద్ గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌కు చాలామంది అవిశ్వాసుల పిల్లలు హాజరయ్యారు. దురాత్మ ప్రభావం నుండి భగవత్ విడుదల పొందాడు.

హెమటెమిసిస్‌తో బాధపడుతున్న పటోండా గ్రామానికి చెందిన అజార్ వైద్యం పొందడానికి. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న మనోజ్ లోఖండే, క్యాన్సర్‌తో బాధపడుతున్న కమలాబాయి మరియు మెట్ల మీద నుండి పడి వీపుకు గాయమైన రేఖ స్వస్థత కోసం. దురాత్మ ప్రభావంతో ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచిస్తున్న నీతా కోటరే తన ఆలోచనల నుండి విముక్తి పొందాలని. విశ్వాసుల పిల్లలను ప్రభువు నందు భయభక్తులతో పెంచునట్లు. చర్చి నిర్మాణం కోసం.

## అక్కల్కువా
### జగ్మోహన్ సింగ్ & స్వాతి శర్మ

8 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య నిర్వహించబడింది మరియు కొంతమంది కొత్త వ్యక్తులు సువార్తను విన్నారు. 6 గ్రామాలలో రాత్రంతా ప్రార్థనలు మరియు ఉపవాస ప్రార్థనలు జరిగాయి. సువార్తను పంచుకోవడానికి విశ్వాసులకు ఇచ్చిన చిత్ర పుస్తక శిక్షణను బట్టి. ఒక విశ్వాసి యొక్క వివాహాన్ని ప్రభువు నామమహిమార్థమై జరిపించినందుకు. కడుపులో కణితితో బాధపడుతున్న షెజల్ స్వస్థత పొందింది.

కాళ్ళ తిమ్మిరితో బాధపడుతున్న ఉషా బెన్ స్వస్థత పొందాలని. కడుపులో వాపుతో బాధపడుతున్న సోనాల్ బెన్ స్వస్థత పొందాలని. అకుల్కువా ఫీల్డ్ పరిచర్య ద్వారా అనేకుల రక్షణ కొరకు. మన స్వచ్ఛంద సేవకులు ఉషా బెన్ మరియు సునీల్ కుటుంబం కోసం మరియు వారు చేస్తున్న పరిచర్య ఫలించాలని.

## 26 జూలై
శనివారం

*పుట్టిన రోజు*

జి. కింగ్లే, శ్రీమతి సుహి మలర్ విను

# కర్ణాటక

## షిగ్గావ్

### నరేంద్ర కుమార్

దురాత్మచే బాధింపబడుతున్న మునిసిపాలిటీ అధ్యక్షుడైన మహారుదప్ప, ఎల్లమ్మ మరియు రామ్ ప్రసాద్ చర్చికి వచ్చినప్పుడు విశ్వాసుల ప్రార్థన ద్వారా విడుదల పొందారు. తనపై చేసిన మంత్రవిద్య కారణంగా నిద్రపోలేని పార్వతి ప్రార్థనలలో విముక్తి పొందింది. 580 మందికి సువార్త ప్రకటించబడింది. జూన్ 17న జరిగిన మన మిషనరీ నరేంద్ర కుమార్ వివాహాన్ని బట్టి.

క్రైస్తవులకు సమాధి స్థలం లేకపోవడం, సువార్త పట్ల ఆసక్తి చూపేవారికి, బహిరంగంగా విశ్వాసం ప్రకటించడానికి భయపడేవారికి అడ్డంకిగా మారుతుంది. సమాధి స్థలం కోసం భూమిని మంజూరు చేసే తహశీల్దార్ రవి కోర్వార్ కోసం. క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి సిద్ధంగా ఉన్న అక్కమ్మ, సుశీలక్క, బసన్న, ప్రియ, రేణుక, హేమ, పల్లవి, కల్పన, చన్నప్ప, చన్నమ్మ, అమృత, వాణి మరియు ఇస్సాక్ కోసం. చర్చికి వచ్చి సువార్త వినడానికి ఆసక్తి చూపిస్తున్న ముహమ్మద్ నజీర్‌ను అతని సమాజం వారు నిరోధిస్తున్నందున్న ప్రభువు కార్యం కొరకు.

## మలూరు

### కిషాంత లిమ్మ & ప్రమీలా సింగ్

మా చర్చిలో మిషన్ ఆదివారం నిర్వహించడానికి మరియు చాలా మంది విశ్వాసులకు ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి తెలియజేయునట్లు ప్రభువు సహాయం చేశారు. 10వ మరియు 12వ తరగతి పరీక్షల ఫలితాల్లో విశ్వాసి పిల్లలు బాగా రాణించారు. మా 2 చర్చిలలో పిల్లల కోసం విబిఎస్ తరగతుల నిర్వహణ విజయవంతంగా పూర్తయింది. కీర్తన కోసం నిరంతరం ప్రార్థించిన తర్వాత ఆమె వివాహం ఘనంగా జరిగింది. ముగ్గురు వ్యక్తులు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు.

మన విశ్వాసి పిల్లలు ఉన్నత చదువులకు మంచి అడ్మిషన్లు పొందునట్లు. మద్యానికి బానిసలైన మన విశ్వాసి యువకులు వారి వ్యసనం నుండి విముక్తి పొందాలని. భార్గవి, త్రివేణి మరియు సింధుజలకు సంతానం కొరకు. చదువులో బలహీనంగా ఉన్న నయన్ మరియు సామ్యూల్ కొరకు. విజయ్ మరియు గౌతమి తమ తల్లిదండ్రులకు విధేయులుగా ఉండునట్లు.

## 27 జూలై
ఆదివారం

### నిడగుండి

#### మంజ్యా నాయక్ & రత్న

వేళ్లలో గ్యాంగ్రీన్‌తో బాధపడుతున్న పార్వతికు స్వస్థత లభించింది. వసంత్ కు విశ్వాసియైన జీవిత భాగస్వామి లభించాడు. నానప్ప కాలంలో పుండుకు విజయవంతమైన శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆర్తి శారీరక అనారోగ్యం నుండి స్వస్థత పొందాడు. నిర్వహించిన విబిఎస్‌కు 80 మంది పిల్లలు హాజరయ్యారు. ఒకరు యేసుక్రీస్తు రక్షకునిగా అంగీకరించాడు.

చర్చి ఆరాధన సేవకు కొత్తగా వచ్చిన బసవరాజ్ కోసం. అతని హోటల్ వ్యాపారం బాగా పుంజుకోవాలని. ప్రభువుకు సేవ చేయడంలో ఆసక్తి ఉన్న గీత కోసం. ఉషను సురక్షితంగా ప్రసవం కోసం. తన జీవితంలో దేవుడిని రుచి చూడటానికి చర్చికి హాజరవుతున్న తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్న సాగర్ కోసం. ఎడమ కాలులో వాపు ఉన్న మీనాక్షి స్వస్థత కొరకు.

### షిరహట్టి

#### ఆశాప్రాప్త దీన కుమారి

2 చోట్ల నిర్వహించిన విబిఎస్‌లో పాల్గొన్న పిల్లలందరు ఎంతో ఆశీర్వదించబడ్డారు. తన తోటివారి బృందం ఎదుర్కొన్న ఎగతాళి మరియు ఇబ్బంది కారణంగా అన్నపూర్ణ అనే వికలాంగురాలు కళాశాలకు వెళ్లడం మానేసింది. కౌన్సెలింగ్ తర్వాత, ఆమె మళ్ళీ కళాశాలకు హాజరు కాగలిగింది. కొంతమంది వ్యక్తులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ప్రభువు దయతో 5 సం॥రాల వివాహ జీవితం తర్వాత నీలమ్మ గర్భం దాల్చింది. మంజుల వివాహం ఎటువంటి అడ్డంకులు లేకుండా ఘనంగా జరిగింది. ఎల్లమ్మ తన కుమార్తె విద్య గురించి ఆందోళన చెందుతూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆమె కుమార్తె 100% స్పాన్సర్‌షిప్‌పై మంచి హాస్టల్‌లో ప్రవేశం పొందేందుకు ప్రభువు సహాయం చేశారు.

తీవ్రమైన మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న విశ్వాసి మోంజుకు మనుగడ కోసం కాలేయ మార్పిడి అవసరం. ఈ క్లిష్ట పరిస్థితిలో దేవుని జోక్యం కోసం ప్రార్థించండి. మైగ్రేన్ తలనొప్పితో బాధపడుతున్న మరియు వైద్య చికిత్సలో ఎటువంటి నివారణ దొరకకపోవడంతో సాబెత్రి పూర్తిగా స్వస్థత కోసం ప్రార్థనల వైపు మళ్లింది, ప్రభువు ఆమెను స్వస్థపరచునట్లు.. మద్యపాన బానిసత్వంలో ఉన్న సురేష్ పశ్చాత్తాపపడి చెడు అలవాటును వదులుకొనునట్లు. యేసును విశ్వసించడం ప్రారంభించిన కొత్త పరిచయస్తుడైన వెంకటేష్ తన వ్యాపారంలో నష్టాలను అధిగమించునట్లు. కుటుంబ నియంత్రణ చికిత్స పొందిన లక్ష్మి గర్భంలో వాపు పెరిగి వైద్యం పొందుతోంది. చర్చికి హాజరైనందుకు హింసను ఎదుర్కొంటున్న శోభ తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి.

# 28 జూలై
సోమవారం

**పుట్టిన రోజు**

జాకబ్ ప్రదీప్ కుమార్, పాల్ ఆల్బర్ట్, డి. అబ్రహాం, శ్రీమతి గోమ గోవిందరాజ్

## ఖానాపూర్

### వినయరాజ్ & శాంత

సి-సెక్షన్ డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరిన యశోదకు వైద్యులు ఆశ్చర్యం కలిగించే విధంగా సురక్షితమైన మరియు సాధారణ ప్రసవం జరిగింది. ఇటాగికి చెందిన లక్ష్మికి ఆశీర్వాదకరమైన వివాహ వేడుక జరిగింది మరియు ప్రభువు ఆమె అవసరాలన్నింటినీ తీర్చాడు. 80 మంది పిల్లలు విబిఎస్‌లో పాల్గొని ఆశీర్వదించబడ్డారు. గుండెలో సమస్య ఉన్నట్లు నిర్ధారణయైన శిశువుకు జన్మనిచ్చిన కుశాల్ కొరకు ప్రార్థించిన తదుపరి తనిఖీ తర్వాత, వైద్యులు శిశువుకు ఆరోగ్యకరమైన నివేదిక ఇచ్చారు. మా మిషనరీ కుటుంబం తంగ్లాల్ మరియు నేమ్సావా ఒక ఆడపిల్ల (విక్టోరియా) తో ఆశీర్వదించబడ్డారు. నక్సలైట్ ప్రభావిత ప్రాంతంలో పని కోసం పంపబడ్డ మిషనరీ తమ్ముడు లియామింజులం భద్రత కోసం.

క్యాన్సర్‌గా మారిన మూలవ్యాధితో బాధపడుతున్న రుద్రప్ప శస్త్రచికిత్స నుండి త్వరగా కోలుకుని వైద్యం పొందడానికి. తన అత్తమామలు మరియు భర్త చేతుల్లో వేధింపులకు గురైన సౌందర్య ప్రార్థన మరియు కౌన్సెలింగ్ ద్వారా ప్రభువు ఆమెను బలపరచి, ఆమె పరిస్థితిని మార్చాలని ప్రార్థించండి. తీవ్రమైన మధుమేహంతో బాధపడుతున్న బసప్పకు స్వస్థత చేకూర్చాలని. స్థానిక పంచాయితీ నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం పొందిన నాంగాడ్ భూమిలో చర్చి నిర్మాణం కోసం. సువార్త కోసం ఆసక్తిగా చూస్తున్నవారి రక్షణ కొరకు.

# ఆంధ్రప్రదేశ్

## కలక్కడ

### రౌత్ సుభాష్ భాయ్ & రసిలాబెన్

విబిఎస్ పరిచర్య 3 గ్రామాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడగా 83 మంది పిల్లలు మొదటిసారి హాజరై యేసు గురించి విన్నారు. కొత్తపల్లిలో జరుగుతున్న చర్చి నిర్మాణ పనులను బట్టి. దురాత్మ బారి నుండి వెంకటలక్ష్మి విడుదల పొందింది. సోరి చేతికి మరియు బాబు కంటికి విజయవంతంగా నిర్వహించిన శస్త్రచికిత్సను బట్టి. మిషనరీల ఆరోగ్యం మరియు కాపుదలను బట్టి.

కొత్తపల్లి చర్చి యొక్క నిర్మాణ పనులు పూర్తి కావడానికి. మూత్రపిండాల్లో రాళ్ల నుండి ధనరాజ్, లక్ష్మణ్ స్వస్థత కోసం, అమాజీ శరీర నొప్పి నుండి, లక్ష్మణ్ మూర్ఛ నుండి స్వస్థత కోసం. షర్మిల, ప్రవీణ్, రాజేష్‌లకు తగిన జీవిత భాగస్వాముల కోసం. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎల్లమ్మ స్వస్థత పొందడానికి. ఆమె కుటుంబం మొత్తం యేసుక్రీస్తుపై రక్షకునిగా అంగీకరించడానికి.

## 29 జూలై
మంగళవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి సుశీల మారక్ శివకుమార్

## రొడ్డం

### దేబదత్త లిమా & సోనియా రాణి

తిమాపురం, ఆర్ మరువపల్లి గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్యలో భాగంగా సువార్త ప్రకటించబడింది. తాడంగివల్లి, గోవరాజ్‌వల్లి గ్రామాలలో నిర్వహించిన రాత్రి సమావేశాల ద్వారా మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. 4 ప్రదేశాలలో నిర్వహించిన విబిఎస్‌లో 147 మంది పిల్లలు పాల్గొన్నారు. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన ఇద్దరిని బట్టి. టైఫాయిడ్ నుండి సుబరాయిడు కుటుంబం మరియు చర్మ వ్యాధి నుండి మలామా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. చర్చి నిర్మాణం కోసం తన భూమిని ఉచితంగా ఇచ్చిన గోవిందప్పను బట్టి.

గర్భవతియైన దీపిక చాలా బలహీనంగా ఉన్న ప్రభువు ఆమెను తాకి స్వస్థపరిచి బలపరచునట్లు. థైరాయిడ్ నుండి హారిక, అధిక రక్తపోటు మరియు ఇతర వ్యాధుల నుండి మేరీ గ్రేసీ, కాళ్ళలో పగులు నుండి డేవిడ్ పూర్తిగా స్వస్థత కోసం. విబిఎస్‌కు హాజరైన పిల్లల రక్షణ కోసం. మన విశ్వాసుల పొలాలలో ప్రభువు సమృద్ధిగా పంటను అందించాలని. కలహాలతో నిండిన నరసిమప్ప, సంజీవమ్మ మరియు ఎలిసబెతమ్మ కుటుంబాలలో శాంతి నెలకొనడం కోసం. ఈ ఫీల్డ్‌లో సేవ చేయడానికి ప్రభువు నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికుడిని లేవనెత్తడం కోసం.

## సదుం

### అనిల్ మహోలి & ప్రశాంతి

అనేక గ్రామాలలో గణనీయమైన స్థాయిలో ఫాలో అప్ పరిచర్య చేయడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు. చర్చి ఎల్డర్స్ ట్రైనింగ్ మీట్ మరియు రాత్రంతా ఉపవాస ప్రార్థన విజయవంతంగా నిర్వహించగా అనేకులు పాల్గొన్నారు. జోగివారిపల్లి గ్రామంలో విశ్వాసులకు దర్శనం మరియు మిషన్ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడ్డాయి. దామలచెరువు గ్రామంలో నిర్వహించిన ఔట్రీచ్ కార్యక్రమంను బట్టి. విశ్వాసులతో ప్రతిరోజూ ఒక గంట పాటు ఫోన్ కాల్ ద్వారా కాన్ఫరెన్స్ ప్రార్థన నిర్వహిస్తున్నాము. మా విశ్వాసి ప్రసాద్ పదవ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు.

పది సంవత్సరాల వివాహ జీవితం తర్వాత కూడా గర్భం దాల్చని స్వరూప రాణి మరియు లక్ష్మి కొరకు. విశ్వాసంలో వెనుకబడినవారు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. హేమంతరాజ్ మంచి ఉద్యోగం సంపాదించాలని. నర్సిమా క్రీస్తు యేసులో తన విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించునట్లు. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి చాలా ఆసక్తిగా ఉండి సామాజిక ఇబ్బందుల వలన భయపడుతున్న 18 మంది వ్యక్తుల కోసం. శ్రీకాంత్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. రమణ తీవ్రమైన డయాబెటిస్ సమస్య నుండి కోలుకోవాలని. హారిక మరియు అశోక్ దంపతులకు సంతానం కలగాలని ప్రార్థించండి.

## 30 జూలై
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు
శ్రీమతి చారూబెన్ క్రిస్టియన్, శ్రీమతి భారతి మూర్తి, వి. విక్టర్ పాల్‌రాజ్

## కొత్తచెరువు
### దేశాయ్ దిలీప్‌భాయ్ & రంధే లక్ష్మీబెన్
కొడవగానివల్లి, పోతులగుంట మరియు నల్లగుట్టపల్లితో సహా 5 గ్రామాలలో జరిగిన బహిరంగ సువార్త ప్రకటనలో 300 మంది సువార్త విన్నారు. సాయినగర్‌లో నిర్వహించిన విబి ఎస్ లో 15 మంది పిల్లలు పాల్గొన్నారు. చర్చి పెద్దల శిక్షణా సమావేశం మరియు మంగళవారం రాత్రి సమావేశాలు క్రమపద్ధతిలో నిర్వహించబడ్డాయి. కన్నుముక్కల, ఓబులదేవరపల్లి మరియు అప్పలోల్ల గ్రామాలలో ఫాలోఅప్ నిర్వహించబడింది. రక్త స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ పల్లవిని ప్రభువు సురక్షితంగా కాపాడుతున్నారు. రాజుకు విజయవంతంగా కడుపులో శస్త్రచికిత్స జరిగింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన తన భూమిని కెసమ్మ తిరిగి పొందగలిగేలా మరియు యేసుక్రీస్తులో రక్షణను అనుభవించేలా. తీవ్రమైన కాళ్ళ నొప్పులతో నయోమి కష్టపడి పనిచేస్తున్నప్పటికీ తన జీవనోపాధి కొరకు తగినంత డబ్బు సంపాదించలేకపోతోంది. విశ్వాసియైన లక్ష్మి అనేకులను ప్రభువు రక్షణలోకి నడిపించునట్లు. అనేక గ్రామాలలో ప్రబలంగా ఉన్న వ్యతిరేకత తొలగిపోవునట్లు మరియు ప్రభువును రక్షకునిగా అంగీకరించునట్లు.

# తమిళనాడు
## డెంకనికొట్టై
### జెబరాజ్ (రిటైర్డ్) & ఎస్తేర్ తంగం
అంతేవనపల్లిలో తన పరిచర్య తర్వాత ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు ఏనుగుల దాడి నుండి మా మిషనరీని ప్రభువు రక్షించినందుకు. తదుపరి పరిచర్య 3 గ్రామాలలో జరిగింది. ప్రభువు సహాయంతో మరకట్ట గ్రామంలో బైబిల్ అధ్యయన సమూహాలు ప్రారంభించబడింది. రెండు ప్రదేశాలలో నిర్వహించిన విబిఎస్‌లో 80 మంది పిల్లలు పాల్గొని ఆధ్యాత్మికంగా ఆశీర్వదించబడ్డారు.

మా విశ్వాసి వేలు జాన్ తన తండ్రికి అటవీ శాఖలో ఉద్యోగం పొందుకొనునట్లు. సంతోష్, మూర్తి తగిన జీవిత భాగస్వాములను పొందుకొనేటట్లు. బహిరంగంగా విశ్వాసం ప్రకటించడానికి సిద్ధంగా ఉన్న 5 గురి కోసం. ప్రకాష్‌కు తగిన ఉద్యోగం కోసం. బాస్కర్ నదియా, మెర్విన్ మరియు అనిత కుటుంబాలను ప్రభువు ఆశీర్వదించడం కోసం.

## 31 జూలై
గురువారం

*పుట్టిన రోజు*
ఆర్. డానియేల్ డేవిడ్

## వెట్టవలం

### బ్రైట్ జయకుమార్ & బ్యూలా శాంతిని

చర్చి ప్రతిష్టయైన 18 సం॥రాల తర్వాత పెరియ ఓలైపాడి గ్రామంలో మొదటిసారిగా విబిఎస్ నిర్వహించబడగా 55 మంది పిల్లలు హాజరయ్యారు. విశ్వాసులు లేని కలయే సోరతుర్ గ్రామంలో విబిఎస్ నిర్వహించగా దాదాపు 40 మంది పిల్లలు హాజరయ్యారు. 200 సువార్త కరపత్రాలను అందుకున్న వారి మారుమనస్సు కొరకు. అన్నుకుమలై, పన్నయ్యూర్, చిన్న ఓలైపాడి గ్రామాలలో బహిరంగ పరిచర్య నిర్వహించబడుతుండగా కొత్త పరిచయాలను ఏర్పరచుకోగలుగుతున్నాము.

మద్యానికి బానిసైన మోటార్ సైకిల్ మెకానిక్ తంగా పాండియన్ రక్షణ కొరకు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కలైయే సోరతుర్ గ్రామానికి చెందిన నలుగురు సోదరీమణుల కుటుంబంలో నాల్గవ వ్యక్తియైన మనో తన ఉన్నత విద్యను పొందగలిగేలా మరియు వైద్య కోర్సును అభ్యసించాలనే తన కలలను నెరవేర్చుకోవడానికి. తన పిల్లలతో కలిసి విబిఎస్ కు హాజరైన చరానియా విశ్వాసంలో ఎదగడానికి మరియు ఆమె భర్త కూడా క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పదవీ విరమణ చేసిన సైనికుడు సాగర్రై త్వరగా కోలుకోవాలని. మిషనరీ పెద్ద కుమార్తె మెర్సీ సురక్షితమైన ప్రసం కొరకు.

## చెంగం

### జాషువా

స్థానిక సువార్తికుడు విన్సెంట్ సంపత్‌కుమార్ జ్ఞాపకార్థ కూడిక సజావుగా జరిగింది. ఈ సమావేశంలో అతని బంధువులు మొదటిసారి సువార్తను విన్నారు. కుప్పనాథం, కరియమంగళం, పి.ఎస్.తాండా, సాతనూర్ గ్రామాలలో జరిగిన సువార్త ప్రకటనను బట్టి.

గోమతి, మనియా, గణేష్ మరియు వెంకటేశన్‌లకు తగిన ఉద్యోగాలు దొరుకునట్లు. శీను, దేవరాయన్, దమయంతి, జయలక్ష్మికు తగిన జీవిత భాగస్వాముల కోసం. 5 కుటుంబాలు క్రీస్తు యేసుపై రక్షణాత్మక విశ్వాసం వైపు నడిపించబడాలని. సెల్వం, మురుగన్ కుటుంబాలు వారి పేదరికం నుండి బయటపడటానికి ప్రభువు సహాయం కొరకు. అంజల తన భూమి పత్రాలను ప్రభుత్వం నుండి పొందటానికి. వెనిల్లాకు ప్రమాదంలో కలిగిన గాయాల నుండి ప్రభువు స్వస్థపరచునట్లు.

407
మిషనరీ
ఆల్బం



# సహో. పవన్ కుమార్ & ప్రభాసినీ దేవి కుటుంబం

సహో. పవన్ కుమార్ గారు 1988 ఏప్రిల్ 7వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కాన్పూర్ నగర్ జిల్లా, ఘాతంపూర్‌లో నివసించే శ్రీ గేండాలాల్ - శ్రీమతి శివ ప్యారి దంపతులకు జన్మించారు. 5గురు సహోదరులు, ముగ్గురు సహోదరీలు గల ఈ పెద్ద కుటుంబంలో వీరే ఆఖరి వారు. పవన్ కుమార్ చిన్నప్పటి నుండే ఝూన్సీలోని ఎఫ్ఎంపిబి వారి అబ్రహం బాలభవన్‌లో ఉంటూ విద్యాభ్యాసం చేసేవారు. అక్కడి హాస్టల్‌లో ఉన్న బలమైన ఆధ్యాత్మిక వాతావరణం, అనుదిన ఉదయ - సాయంకాల ప్రార్థనలు అతనిలో క్రీస్తు పట్ల నిరంతర ప్రేమను, రక్షణ జ్ఞానాన్ని పెంచి పోషించాయి. అనుదిన వాక్య ధ్యానాల ద్వారా అతను యేసుక్రీస్తు రక్షణను గురించి తెలుసుకుని, క్రీస్తు విశ్వాసంలో పెరిగి పెద్దవాడయ్యాడు. తాను ఏ క్షణాన, ఎలా రక్షించబడ్డాడో అతనికి తెలియకపోయినప్పటికీ, అతను చిన్న వయస్సులోనే తన విశ్వాస యాత్రను ప్రారంభించాడు. ఒకనాటి సాయంకాల ప్రార్థనా సమయంలో వర్తమానికుడు యెషయా 6:8 లోని - నా కోసం ఎవరు వెళ్తారు? నేను ఎవరిని పంపుదును? అనే అంశాన్ని బోధిస్తూ ఉన్నారు. నశించిపోతున్న ఆత్మల పట్ల విశ్వాసులకు ఉండవలసిన బాధ్యతను ఈ అంశం నొక్కి వక్కాణించింది. ఆ రోజు సాయంత్రం పవన్ తన హృదయంలో లోతైన నిబద్ధతను పొంది, దేవుని పరిచర్యకు తన జీవితాన్ని సమర్పించుకున్నాడు.

బిఎస్ఈ పట్టాను పొందిన తర్వాత పవన్, చెన్నై బైబిల్ కళాశాల యందు సిటిహెచ్ వేదాంత విద్యను అభ్యసించాడు. ఆ తరువాత 2012 వ సంవత్సరంలో, మిషనరీ పరిచర్యకై తనను తాను సన్నద్ధం చేసుకోవడానికై, ఝూన్సీలోని ఎన్ఐఎం నందు ఒక సంవత్సర మిషనరీ శిక్షణను పూర్తి చేసుకున్నాడు. శిక్షణానంతరం అతను ఎంతో గొప్ప నిబద్ధతతో బీహార్‌లో దైవ పరిచర్యను ప్రారంభించాడు.

ప్రభాసినీ దేవి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఉన్నవ్ జిల్లాలోని అసెంబ్లీ ఆఫ్ గాడ్ (ఏజీ) సంఘ సభ్యురాలు. ఈమె, శ్రీ శివప్రతాప్ - శ్రీమతి సరళా దేవి దంపతులకు 1990 జూలై 8 వ తారీఖున జన్మించారు. ఈమెకు ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లెలు కూడా ఉన్నారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న తర్వాత ప్రభాసినీ దేవికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దానితో ఆమె తన స్వస్థత కొరకు దేవునిపై పూర్తిగా ఆధారపడుతూ అనుదిన దైవ వాక్య ధ్యానాలు చేస్తూ ఉండేది. అటువంటి సమయంలో ఆమెకు నొప్పితో జీవించడం కంటే చనిపోవడమే నయమని తోచేది. ఈ సమయంలోనే ఆమె యేసుక్రీస్తు గురించి మరింత ఎక్కువ తెలుసుకోవడం జరిగింది. స్వస్థత నిమిత్తం హృదయపూర్వక ప్రార్థనలు చేస్తూ, స్వస్థత కలిగితే తాను దైవ పరిచర్యకు వస్తాననే వాగ్దానాన్ని చేసి, తన విశ్వాసాన్ని ఆయనపైనే ఉంచింది. ఆ తర్వాత ఆమె నెమ్మదిగా పూర్తిగా స్వస్థత పొందింది. ఈ స్వస్థతా ప్రయాణంలో, ఆమె దీన కన్నీటి ప్రార్థనలలో లోతైన నిబద్ధతతో దేవుని పరిచర్యకైన వాగ్దానం తీసుకుంది. ఆ తర్వాత ఆమె బి.ఏ విద్యను కూడా పూర్తి చేసుకుంది.

దేవుని కృపలో ఆమె స్వస్థత పొందటమే మాత్రమే కాక, దైవ పరిచర్యకైన స్పష్టమైన పిలుపును కూడా పొందుకుంది. 2014 మే 15 తారీఖున ఆమె పవన్ కుమార్ గారిని వివాహ మాడారు. మిషనరీ దంపతులుగా వీరు 2014-15 సంవత్సరంలో ఝూన్సీలోని ఎన్ఐఎం నందు మిషనరీ శిక్షణ తీసుకున్నారు. ఆ తర్వాత వీరు ఎంతో విశ్వాసంతో హిమాచల్ ప్రదేశ్ లో దైవ పరిచర్య చేయడం ప్రారంభించారు.

దేవుడు ఈ దంపతులను 2016 ఫిబ్రవరి 11వ తారీఖున ఏంజెల్ గ్లోరీ అనే కుమార్తెతో ఆశీర్వదించారు. ఏంజెల్ ఇప్పుడు డెహ్రాడూన్ లోని గ్రేస్ అకాడమీ నందు 5వ తరగతి చదువుతోంది. కుటుంబంగా వీరు హృదయపూర్వక దైవ పరిచర్యను కొనసాగిస్తున్నారు.

# Tender Notifications - Calendar 2026

**FRIENDS MISSIONARY PRAYER BAND** invites sealed tender for printing of two lakhs calendars approximately (Subject to revision) in various languages for the year 2026.

## Calendar Specifications

| | | |
|---|---|---|
| **A.** | Size of calendar | 15” X 20” |
| **B.** | Paper Quality | 130 gsm real foreign art paper |
| **C.** | Colour | Four Colours with white background |
| **D.** | No of pages | 7 sheets Front and back |
| **E.** | Tin Mounting | 5 mm |

### Conditions:

1. The printer should have minimum 10 years’ experience in calendar colour printing of not less than 2 lakhs per year and possesing CPC MACHINE.
2. Time Frame: Printer should ensure the completion of work within 30 days from the date of awarding of the work order.
3. Packing should be made in 10 numbers of calendar in each bundle.
4. Earnest Money Deposit: Rs.1,00,000/-

### Tender Programme

Supply of Tender document upto 29.07.2025 upto 5pm
Date of submission upto 04.08.2025, upto 5pm
Date of opening on 05.08.2025, 11am

Tender documents (free of cost) can be obtained in person or by post from the Secretary Communication, FMPB, 29, High School Road, Ambattur, Chennai - 53. After submitting documents proof for having 10 years of experience in calendar (colour) printing.

# Quotation for Diary

We invite quotation for supplying 3000 diaries (Revision in the number of copies, if any) for the year 2026.

| | |
|---|---|
| Size of the diary | 9 x 7 inches |
| Pages of the diary | 440 pages |

Please send your samples along with quotations in sealed envelope on or before 04.08.2025 to the Calendar Committee, FMPB, 29, High School Road, Ambattur, Chennai - 600053. Phone: 044-26570404

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***